RNI Reg-No. 69176/96

# నేటి మనదేశమ్

తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Medchal Malkajgiri
CIRCULATED THROUGHOUT TELANGANA STATE


సంపుటి :31 సంచిక : 242 హైదరాబాద్ సంపాదకులు: కె.ఎస్.రంగశాయి: సోమవారం 06-04-2026 పేజీలు : 12 వెల: 1-00

## బీఆర్ఎస్‌కి వెళ్లే ప్రసక్తే లేదు.. పిచ్చి ప్రచారాలు మానుకోండి

మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్, ఏప్రిల్ 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కీలక మిగతా 2లో..



# తెలంగాణలో హైకోర్టు కొత్త సముదాయ నిర్మాణం అద్భుతం

- హైకోర్టు జోన్-2 భవన నిర్మాణ పనులకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ శంకుస్థాపన
- కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, సీఎం రేవంత్ రెడ్డి, పలువురు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు

**హైదరాబాద్, ఏప్రిల్ 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో హైకోర్టు జోన్-2 భవన నిర్మాణ పనులకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, సీఎం రేవంత్ రెడ్డి, పలువురు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు, అధికారులు పాల్గొన్నారు. అత్యాధునిక వసతులతో బుద్వేలులో నిర్మిస్తున్న హైకోర్టు నూతన భవనం పనులు కొనసాగుతుండగా... రెండోదశలో భాగంగా న్యాయమూర్తుల క్వార్టర్ల నిర్మాణానికి సీజేఐ సూర్యకాంత్ మిగతా 2లో..

# మమతా బెనర్జీకి కౌంట్‌డౌన్ మొదలైంది

మెగా ర్యాలీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



**కూచ్‌బిహార్, ఏప్రిల్ 5:** పశ్చిమబెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం మరింత వెడెక్కింది. కూచ్‌బిహార్‌లో ఆదివారంనాడు జరిగిన మెగా ర్యాలీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. పశ్చిమబెంగాల్‌లోని మాల్దా, సందేశ్‌కాళి ఘటనలపై ప్రధాని విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో 'మహా ఆటవిక రాజ్యం' నడుస్తోందని, ఈ ఘటనలను టీఎంసీ బాధ్యత వహించాలని అన్నారు. బెంగాల్‌లో మమతా బెనర్జీకి కౌంట్‌డౌన్ ప్రారంభమైందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు జోక్యం చేసుకున్నప్పటికీ పశ్చిమబెంగాల్‌లో పరిస్థితి చాలా దారుణంగా తయారైందని ప్రధాని విమర్శించారు. బెంగాల్ ప్రజలను టీఎంసీ లూటీ చేసిందని, మే 4న ఫలితాలు వచ్చిన తర్వాత టీఎంసీ ఇందుకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని అన్నారు.కేంద్రలోని బీజేపీ ఇంతవరకూ 3 లక్షల మంది సోదరీమణులను కరోడ్‌పతి దీదీలను చేసిందని, దేశం కోసం మిగతా 2లో..

# ఆ గ్రామాలను తెలంగాణలో కలపండి

కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు మంత్రి తుమ్మల లేఖ



**హైదరాబాద్, ఏప్రిల్ 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. భద్రాచలం పక్కనున్న 5 గ్రామాలను తెలంగాణలో కలపాలని అందులో కోరారు. పాలనా సౌలభ్యం కోసం వీటిని భద్రాచలంలో కలపాలన్నారు. ఐదు గ్రామాలను కలిపితేనే గిరిజనుల సమస్యలు తొలగుతాయని పేర్కొన్నారు. ఈ పార్లమెంటు సమావేశాల్లోనే విలీనం బిల్లు పెట్టేలా చూడాలని కోరారు.

# క్షమాపణలు చెప్పినా.. ఆయన్ను వదిలిపెట్టం

అస్సాంలోని బిశ్వనాథ్ చరియాలీలో నిర్వహించిన ప్రచార సభలో రాహుల్




**బిశ్వనాథ్ చరియాలీ, ఏప్రిల్ 5:** అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ క్షమాపణలు కోరినా.. ఆయన్ను వదిలిపెట్టబోమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఆయనపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అస్సాంలోని బిశ్వనాథ్ చరియాలీలో నిర్వహించిన ప్రచార సభలో రాహుల్ పాల్గొని ప్రసంగించారు. హిమంతను దేశంలోనే అత్యంత అవినీతిపరుడైన ముఖ్యమంత్రిగా అభివర్ణించారు. "అస్సాంకు చెందిన దివంగత గాయకుడు జుబిన్ గర్గ్.. రాష్ట్ర ప్రజలను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు తన జీవితాంతం కృషి చేశారు. ఆయన ఎవరితోనూ దురుసుగా ప్రవర్తించలేదు. మా పార్టీ భావజాలం కూడా అలాంటిదే. ద్వేషానికి వ్యతిరేకంగా ప్రేమను పంచడమే మా సిద్ధాంతం.

మేం అధికారంలోకి వస్తే.. జుబిన్ మృతి కేసులో నిందితులను 100 రోజుల్లోగా శిక్షిస్తాం" అని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని ఆరు సామాజిక వర్గాలకు ఎస్టీ హోదా ఇస్తామని, తేయాకు కూలీలకు రోజుకు రూ.450 చెల్లించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. హిమంత నేతృత్వంలోని భాజపా సర్కారు ప్రజల్లో విద్వేషాన్ని వ్యాప్తి చేస్తోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. హిమంత అవినీతి చిట్టా ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా వద్ద ఉందన్నారు. ఇక్కడి ప్రభుత్వాన్ని దిల్లీ నుంచి నియంత్రిస్తున్నారని, రాష్ట్రాన్ని భాజపా ఏటీఎంలా మార్చేశారని విమర్శించారు. మరికొన్ని రోజుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటవుతుందని, అప్పుడు హిమంత క్షమాపణలు కోరినా.. ఆయనపై చర్యలు తప్పవని చెప్పారు.

# మహానగరంలో మరో డ్రగ్స్ పార్టీ కలకలం

మత్తు పదార్థాలు సేవిస్తూ అడ్డంగా బుక్కయ్యారుగా..



**హైదరాబాద్, ఏప్రిల్ 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మహానగరంలో మరో డ్రగ్స్ పార్టీ కలకలం రేపింది. పార్టీపై రైడ్ చేసి మాదక ద్రవ్యాలు సేవిస్తున్న ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. నిందుతుల్లో డీజే ప్లేయర్, వ్యాపారులతోపాటు ఓ మోడల్ కూడా ఉన్నారు. ఈ మేరకు హైదరాబాద్ ఈగల్ టీమ్ ఓ ప్రకటన విడుదల చేసింది. గోల్కొండలోని తారామతి బరదారిలో శనివారం అర్ధరాత్రి ఇంటర్నేషనల్ డీజే 'వీశీతీవ ఎష్టుఅ ఖీతీఆవఅసం' పేరుతో పార్టీ జరిగిందని ఈగల్ టీమ్ తెలిపింది. ఆ డ్రగ్స్ పార్టీపై రైడ్ చేసినట్లు పేర్కొంది. గోల్కొండ పోలీసులు, ఈగల్ ఫోర్స్, నార్కోటిక్స్ టీమ్స్ సంయుక్తంగా దాడులు చేసినట్లు వెల్లడించింది. పార్టీలో మాదక ద్రవ్యాలు వాడుతున్నట్లు తమకు పక్కా సమాచారం వచ్చిందని పేర్కొంది. ఈ మేరకు పార్టీపై రైడ్ చేసి 35 మందికి డ్రగ్ డిటెక్షన్ కిట్లతో పరీక్షలు చేసినట్లు మిగతా 2లో..

# సినిమా ఇంకా ఉంది మిత్రమా

ఆమ్‌ఆద్మీకి రాఘవ్ చడ్డా కౌంటర్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:** రాజ్యసభలో ఆమ్‌ఆద్మీ పార్టీ ఉపనేతగా ఉన్న రాఘవ్ చడ్డా ను ఆ పార్టీ తొలగించడం తీవ్ర వివాదాస్పదమైంది. పంజాబ్ సమస్యలను పార్లమెంట్‌లో లేవనెత్తకుండా మౌనం వహిస్తున్నారని పార్టీ ఆరోపిస్తోంది. అయితే, ఆప్ విమర్శలను రాఘవ్ మరోసారి తోసిపుచ్చారు. పంజాబ్ కేవలం తనకు రాజకీయ అంశం కాదన్నారు. ఓ వీడియోను ఎక్స్ వేదికగా విడుదల చేసి 'సినిమా ఇంకా మిగిలే ఉంది మిత్రమా!' అంటూ గట్టి కౌంటర్ ఇచ్చారు. పంజాబ్‌తో బలమైన సంబంధం ఉందని ఉద్ఘాటించారు. రైతుల కోసం ఎంఎస్‌పీకి చట్టబద్ధత, నన్‌కనా సాహిబ్ కారిడార్, రాష్ట్ర భూగర్భ జలాల తగ్గుదల, భగత్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలనే డిమాండ్లపై పార్లమెంటులో గళం విప్పానని గుర్తుచేశారు. ఆప్ తనను టార్గెట్ చేసిందని ఆరోపించారు. "పంజాబ్ సమస్యలను లేవనెత్తడంలో విఫలమయ్యానంటూ పార్టీలోని నా మిత్రులు వీడియోలను రిలీజ్ చేశారు. పంజాబ్ కేవలం నాకు రాజకీయం అంశం కాదు. నా ఆత్మ, నా ఇల్లు, నా భూమి, నా విధి" అని అన్నారు. ఇందుకు సంబంధించిన ఓ వీడియోను రిలీజ్ చేస్తూ ఇది చిన్న ట్రైలర్ మాత్రమే.. సినిమా ఇంకా ఉంది మిత్రమా! అంటూ గట్టి కౌంటర్ ఇచ్చారు.

# అమెరికా సైన్యం కదలికలపై చైనా 'ఏఐ' నిఘా



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:** పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధంలో మధ్య జరుగుతున్న యుద్ధంలో చైనా ఇరాన్‌కు రహస్యంగా సాయం చేస్తున్నట్లు పలు నివేదికలు వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. అమెరికా సైనిక మోహరింపులు, ఆయుధ నిల్వలు, యుద్ధ విమానాలు, విమానవాహక నౌకల కదలికలు, సైనిక స్థావరాలు వంటి వాటిని నిరంతరం పర్యవేక్షించడానికి చైనా టెక్ కంపెనీలు ఏఐటెక్నాలజీ, ఓపెన్ సోర్స్ డేటాను వాడుతున్నాయట. పైపు యుద్ధం ముగించాలని చైనా బహిరంగంగా ఇరువర్గాలకు సూచిస్తున్నప్పటికీ.. మరోవైపు రహస్యంగా ఇరాన్‌కు సహకరిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం తమ ప్రైవేట్ కంపెనీల సాయం తీసుకుంటున్నాయి. బహిరంగంగా అందుబాటులో ఉన్న ఉపగ్రహ చిత్రాలు, ఫ్లైట్ ట్రాకర్లు, నౌకా రవాణా సమాచారం, కృత్రిమ మేధను వినియోగించుకొని అమెరికా సైన్యాన్ని ట్రాక్ చేస్తున్నాయని కొన్ని సంస్థలు తెలిపాయి. ఈ సమాచారం అంతటినీ చైనా కంపెనీలు ఆ దేశ సైనిక ఉన్నతాధికారులకు చేరవేస్తున్నట్లు తెలుస్తోంది. అమెరికా దళాల మోహరింపును బహిర్గతం చేసేలా నిఘా టూల్స్‌ను బహిరంగంగా మార్కెటింగ్ చేస్తున్నట్లు తెలిసింది. ఈ నిఘా టూల్స్‌ను ఉపయోగించి ఎవరైనా ఎక్కడి నుంచైనా విమానాల కమ్యూనికేషన్‌లను విశ్లేషించవచ్చని, భారీ సైనిక కదలికలను పర్యవేక్షించవచ్చని నిఘానిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ముప్పును ఎలా ఎదుర్కోవాలనే విషయంపై అమెరికా అధికారులు, నిపుణులు పరిశోధిస్తున్నట్టు సమాచారం. చైనా ప్రైవేట్ రంగ జియోస్పేషియల్ విశ్లేషణ సామర్థ్యాన్ని మరింత పెంచుకోవడం వల్ల అమెరికాకే కాకుండా ప్రపంచ దేశాలకు కూడా ముప్పు పొంచి ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఓపెన్ సోర్స్ ఇంటెలిజెన్స్ ఒకప్పుడు కొంతమంది నిపుణులకే పరిమితమైందన్నారు. కానీ, ప్రస్తుతం ఏఐ రాకతో ఒకప్పుడు ప్రభుత్వాలకు మాత్రమే లభించే అంతర్గత సమాచారం ఇప్పుడు ప్రైవేటు వ్యక్తులకు కూడా అందుబాటులోకి వస్తోందన్నారు.

# హైదరాబాద్‌లో డీసీఎం బీభత్సం

మహిళ దుర్మరణం... డీసీఎం కింద చిక్కుకున్న స్కూటీ



**హైదరాబాద్, ఏప్రిల్ 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** నగరంలో శనివారం అర్ధరాత్రి ఓ డీసీఎం వాహనం బీభత్సం సృష్టించింది. ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టి 5 కి.మీ.ల దూరం అలాగే ఈడ్చుకెళ్లింది. ఈ ఘటనలో ఒక మహిళ మరణించారు. మాదాపూర్ పరిధిలో మైండ్‌స్పేస్ సమీపంలో డీసీఎం వేగంగా వెళ్తూ దంపతులు ప్రయాణిస్తున్న స్కూటీని ఢీకొట్టింది. ద్విచక్రవాహనం డీసీఎం కింద ఇరుక్కుపోయినా డీసీఎం డ్రైవరు ఆగకుండా జూబ్లీహిల్స్ వరకూ నడిపాడు. గమనించిన కొందరు యువకులు డీసీఎంను వెంటాడి అడ్డుకున్నారు. డ్రైవరు పారిపోగా.. సహాయకుడు దొరికాడు. కోపోద్రిక్తులైన స్థానికులు సహాయకుడిని చితకబాదారు. పోలీసులు సహాయకుడిని అదుపులోకి తీసుకున్నారు. తీవ్రంగా గాయపడిన దంపతులను ఏఐజీ ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు ఒకరు మృతిచెందినట్లు తెలిపారు.

మొదటి పేజీ తరువాయిలు

## బీఆర్ఎస్‌కి వెళ్లే ప్రసక్తే లేదు.. పిచ్చి ప్రచారాలు మానుకోండి

వ్యాఖ్యలు చేశారు. శామీర్‌పేటలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "ఎలాంటి తప్పు చేయకున్నా మెడలు పట్టి బయటకు గెంటేసిన బీఆర్ఎస్ పార్టీలోకి మళ్లీ వెళ్తున్నానని పిచ్చి ప్రచారాలు చేస్తున్న వారికి చెబుతున్నా.. పార్టీలు మారే పరిస్థితి లేదు. పార్టీలు మారడం దుస్తులు మార్చినంత సులభం కాదు. నన్ను ఎన్నో అవమానాలకు గురి చేస్తూ రాత్రికి రాత్రే బీఆర్ఎస్ నుంచి బర్తరఫ్ చేశారు. అధికార బలంతో వ్యక్తిగతంగానూ తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. ఇప్పుడేమో ఈటల పార్టీ మారుతున్నారని కరీంనగర్‌లో కొందరు పోస్టర్లు వేయడం.. ఆరోపణలు చేయడం నన్ను బాధించింది. ఎట్టి పరిస్థితుల్లోనూ పార్టీలు మారే పరిస్థితి రాదు" అని పేర్కొన్నారు.

## మమతా బెనర్జీకి కౌంట్‌డౌన్ మొదలైంది

తీసుకుంటున్న నిర్ణయాల్లో మహిళలకు ప్రాధాన్యం పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఇందుకోసం తమ ప్రభుత్వం మహిళలకు లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలలో 33 శాతం రిజర్వేషన్ కల్పించే చట్టం తెచ్చిందని చెప్పారు. ఇందువల్ల 2020 లోక్‌సభ ఎన్నికల నుంచి పశ్చిమబెంగాల్‌తో సహా దేశవ్యాప్తంగా మహిళలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఏప్రిల్ 16,17,18 తేదీల్లో పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు జరుపుతున్నామని చెప్పారు. మన తల్లులు, సోదరీమణులకు 40 ఏళ్లుగా చట్టసభల్లో రిజర్వేషన్ హక్కు లేకుండా పోయిందని, ఇంకా జాప్యం జరగడం సరికాదని అన్నారు. జనాభా నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసిన రాష్ట్రాలకు ఇందువల్ల ఎలాంటి నష్టం జరగదని, అన్ని రాష్ట్రాలు, అందరి హక్కుల పరిరక్షణ జరుగుతుందని భరోసా ఇచ్చారు. పోలింగ్ రోజున టీఎంసీ గూండాలకు భయపడవద్దని, చట్టాన్ని నమ్మండని మోదీ కోరారు. మే 4న టీఎంసీ పాలన ముగియగానే ఆ పార్టీ గూండాలు, సిండికేట్లపై చట్టం తన పని తాను చేసుకుపోతుందని అన్నారు. చొరబాటుదారులను కాపాడేందుకే ఎస్ఐఆర్ ప్రక్రియను టీఎంసీ వ్యతిరేకిస్తోందని, రాబోయే ఎన్నికలు టీఎంసీ భవిష్యత్తును నిర్ణయించనున్నాయని, ప్రజలు బీజేపీకి ఓటు వేయాలని కోరారు. 2026 అసెంబ్లీ ఎన్నికలను ఎన్నికల కమిషన్ స్వేచ్ఛగా, సజావుగా నిర్వహిస్తుందనే నమ్మకం తనకు ఉందని అన్నారు. కాగా, పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు విడతలుగా జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

## మహానగరంలో మరో డ్రగ్స్ పార్టీ కలకలం

వెల్లడించింది. ఇందులో ఆరుగురికి పాజిటివ్‌గా వచ్చిందని.. వారిలో ఐదుగురు గంజాయి, ఒకరు అంఫెటమిన్ తీసుకున్నట్లు నిర్ధారణ అయ్యినట్లు ఈగల్ టీమ్ తెలిపింది. దీంతో వారిపై చీణూా చట్టం కింద కేసులు నమోదు చేసి అరెస్టు చేసినట్లు వెల్లడించింది. అరెస్టయిన వారిలో డీజే ప్లేయర్, వ్యాపారులు, ఓ మోడల్ ఉన్నట్లు పేర్కొంది. వీరంతా డ్రగ్స్ తీసుకున్నట్లు విచారణలో అంగీకరించారని తెలిపింది. డ్రగ్స్ నెట్‌వర్క్‌పై ఈగల్ టీమ్ దర్యాప్తు కొనసాగుతోందని చెప్పింది. మత్తుపదార్థాలు సేవించి యువత జీవితాలు నాశనం అవుతున్నాయని.. ఎవరైనా డ్రగ్స్ తీసుకున్నా, సరఫరా చేసినా కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించింది.

## తెలంగాణలో హైకోర్టు కొత్త సముదాయ నిర్మాణం అద్భుతం

(మొదటి పేజీ తరువాయి)
శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ ప్రసంగించారు. "తెలంగాణలో హైకోర్టు కొత్త సముదాయ నిర్మాణం అద్భుతంగా ఉంది. తెలంగాణ హైకోర్టుకు ఇది ముఖ్యమైన ప్రాజెక్ట్. కోర్టు అంటే గదులు మాత్రమే కాదు.. వాటి వెనుక పెద్ద వ్యవస్థ ఉంటుంది. న్యాయవ్యవస్థ సజావుగా నడవడానికి మౌలిక వసతులు చాలా అవసరం. తెలంగాణ ప్రభుత్వం ముందస్తుగా ఆలోచన చేసి నూతన హైకోర్టు భవనం నిర్మాణం చేపట్టింది. పాత హైకోర్టు చారిత్రాత్మకమైనది కానీ.. ప్రస్తుతం సరిపోవడం లేదు. దీంతో పాటు ఆధునిక అవసరాలకు తగ్గట్లుగా లేదు. వచ్చే 100 సంవత్సరాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని నూతన హైకోర్టు నిర్మాణ ప్రణాళికను రూపొందించారు" అని అన్నారు.

## రాష్ట్రేతర ఓటర్లకు ప్రభుత్వం శుభవార్త

### ఓటేయడానికి వెళ్లే ఉద్యోగులకు ప్రత్యేక సెలవు

**హైదరాబాద్, ఏప్రిల్ 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఐదు రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో జరిగే ప్రజాస్వామ్య పండుగలో ఓటర్లు చురుగ్గా పాల్గొనేలా ప్రోత్సహించేందుకు.. ఆయా రాష్ట్రాలకు చెందిన వారై ఉండి తెలంగాణలో నివసిస్తున్న ఓటర్ల కోసం ప్రత్యేక సెలవులను ప్రకటించింది. ఈ మేరకు కార్మిక , ఉపాధి శాఖ అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది. ఎన్నికలు జరుగుతున్న అసోం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు , పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు చెందిన ఓటర్లు ఎవరైతే తెలంగాణలో ఉద్యోగ రీత్యా లేదా ఇతర పనుల నిమిత్తం స్థిరపడ్డారో.. వారందరికీ తమ సొంత రాష్ట్రాల్లో ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఈ వెసులుబాటు కల్పించింది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం.. ఈ సెలవు కేవలం ప్రభుత్వ కార్యాలయాలకే పరిమితం కాకుండా ప్రైవేట్ రంగాలకు కూడా వర్తిస్తుంది. రాష్ట్రంలోని అన్ని రకాల ఫ్యాక్టరీలు, వాణిజ్య సంస్థలు, దుకాణాలు, ఇతర సంస్థలలో పనిచేస్తున్న అర్హులైన కార్మికులకు, ఉద్యోగులకు పోలింగ్ రోజున 'పెయిడ్ హాలిడే' ఇవ్వాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఓటు వేయడానికి వెళ్లే ఉద్యోగుల జీతంలో ఎటువంటి కోత విధించకూడదని యాజమాన్యాలకు సూచనలు జారీ అయ్యాయి. అసోం, కేరళ మరియు పుదుచ్చేరి రాష్ట్రాలకు చెందిన ఓటర్ల కోసం ఏప్రిల్ 9వ తేదీన సెలవు ప్రకటించారు. తమిళనాడు ఓటర్ల కోసం ఏప్రిల్ 23వ తేదీన ప్రత్యేక సెలవు వర్తించనుంది. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో వివిధ దశల్లో ఎన్నికలు జరుగుతున్నందున, అక్కడి ఓటర్ల కోసం ఏప్రిల్ 23 మరియు ఏప్రిల్ 29 తేదీల్లో సెలవులను కేటాయించారు. ప్రతి ఒక్కరూ తమ ప్రాథమిక హక్కు అయిన ఓటును వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడిన వారు సుదూర ప్రాంతాలకు ప్రయాణించి ఓటు వేయడానికి తగిన సమయం కల్పించడమే ఈ ఉత్తర్వుల ప్రధాన ఉద్దేశం. ఈ నిబంధనలను ఉల్లంఘించే సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని కూడా అధికారులు హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువను గుర్తించి, ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం కోరుతోంది.

## కెసిర్ క్యాంప్ కార్యాలయంపై దాడి

### క్షీణిస్తున్న శాంతిభద్రతలకు నిదర్శనం... మండిపడ్డ బిఆర్ఎస్ నేతలు

**హైదరాబాద్, ఏప్రిల్ 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ప్రతిపక్ష నేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి , ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన రాష్ట్రంలో క్షీణిస్తున్న శాంతిభద్రతలకు నిదర్శనమని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడు కేసీఆర్ కార్యాలయంపై దాడి చేయడం అంటే తెలంగాణ ప్రజల గౌరవంపై దాడి చేసినట్టేనని మండిపడ్డారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను ప్రజలు ఎప్పటికీ సహించరని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నేత కార్యాలయంపై దాడి జరగడం అత్యంత ఆందోళనకరమని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. అధికార అహంకారంతో కాంగ్రెస్ నాయకులు హద్దులు దాటుతున్నారని మండిపడ్డారు. ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులను భయపెట్టేందుకు ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజా ప్రతినిధులకే రక్షణ లేకపోతే సాధారణ ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. పోలీసు యంత్రాంగం తక్షణమే స్పందించి దాడికి పాల్పడిన వారిని గుర్తించి, అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారికి ప్రభుత్వం అండగా నిలిస్తే ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీపై ఎలాంటి అణచివేతలు చేసినా వెనక్కి తగ్గబోమని, ప్రజల తరపున పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షాలపై దాడులు ఆపాలని, తెలంగాణ గౌరవాన్ని కాపాడాలని సూచించారు.

## కెసిఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడి

### రేవంత్ ఆదేశాలతోనే దాడికి వ్యూహం.... తీవ్రంగా ఖండించిన హరీష్ రావు



**హైదరాబాద్, ఏప్రిల్ 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గూండాల దాడిని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు తీవ్రంగా ఖండించారు. ఇది ముమ్మాటికీ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో జరిగిన దాడి అని, ప్రజాస్వామ్యం పై సీఎం చేయించిన దాడి అని ఆరోపించారు. పట్టపగలు అధికార మదంతో విర్రవీగుతూ సోయి మరచి వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకుల తీరు బీహార్ గ్యాంగ్‌ను తలపిస్తోందని మండిపడ్డారు. ఏకంగా ప్రజా ప్రతినిధుల క్యాంపు కార్యాలయాల పైనే ముప్పేట దాడులు చేస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్లా లేనట్లా?. కాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు, మీడియాపై దాడులు నిత్యకృత్యం కావడం సిగ్గుచేటని అన్నారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిపోయారా? ఎందుకు అడ్డుకోవడం లేదంటూ ప్రశ్నించారు. ఒకవైపు ' హేట్ స్పీచ్ బిల్ ' పేరుతో ప్రజలు, ప్రతిపక్షాల నోళ్లు మూయిస్తూ, మరోవైపు కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించడమేనా మీ ప్రజా పాలన? అంటూ నిలదీశారు. ఇందిరమ్మ రాజ్యమని చెబుతూ గూండా రాజ్యం అమలు చేస్తారా? అని అన్నారు . సీఎం, మంత్రులు ఇతర రాష్ట్రాల్లో పొలిటికల్ టూర్లు చేస్తూ పాలనను గాలికి వదిలేసారని విమర్శించారు. ముఖ్యమంత్రి, మంత్రులు ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ఉంటే, ఇక్కడ పాలనను ఎవరు చూస్తారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కార్యాలయాలపై దాడులు చేయాలని సందేశాలు ఇచ్చారా? కాంగ్రెస్ నాయకులకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారా? అంటూ అనుమానం వ్యక్తం చేశారు. ఏడవ గ్యారంటీగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని డబ్బా కొట్టి ఇప్పుడు, ఉన్న ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. ఎమర్జెన్సీ పాలనను తలపిస్తున్నారు. మీ అణచివేతలకు, నిర్బంధాలకు, దాడులకు బీఆర్ఎస్ పార్టీ అదరదు, బెదరదని స్పష్టం చేశారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్‌ను అడుగడుగునా నిలదీస్తూనే ఉంటాం, ప్రజల తరఫున పోరాటం చేస్తూనే ఉంటమని వివరించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడులు జరిపిన కాంగ్రెస్ గూండాలను గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని రాష్ట్ర డీజీపీకి డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు ఆపకపోతే ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజలే వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి వస్తుందని, తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.

## హర్మూజ్‌ను దాటిన 'గ్రీన్ ఆశా'



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:** గల్ఫ్ నుంచి భారీ ఎల్పీజీ లోడ్‌తో భారత్‌కు బయల్దేరిన మరో నౌక 'గ్రీన్ ఆశా' హర్మూజ్ జలసంధిని సురక్షితంగా దాటింది. మరికొన్ని రోజుల్లో ఇక్కడికి చేరుకోనుంది. హర్మూజ్ ను సురక్షితంగా దాటి వచ్చిన తొమ్మిదో భారత నౌక ఇది. జలసంధి నుంచి ఇప్పటివరకు భారత జెండాతో ఎనిమిది నౌకలు సురక్షితంగా హర్మూజ్ దాటి వచ్చినట్లు అధికారులు తెలిపారు. వీటిలో రెండు ఎల్పీజీ నౌకలు గత రెండు రోజుల్లో హర్మూజ్‌ను దాటాయని అధికారులు పేర్కొన్నారు. ఇవి రెండు కలిపి 94 వేల టన్నుల ఎల్పీజీని తీసుకొస్తున్నాయని, ఈ నెల 31న ఓ నౌక ముంబయికి, ఏప్రిల్ 1న మరొకటి న్యూ మంగళూరుకు చేరుకునే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతానికి భారత జెండా కలిగిన నౌకలను స్వదేశానికి తీసుకురావడానికే ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు.

## భౌగోళిక సవాళ్లను అధిగమించేశాం

### విదేశీ వ్యవహారాల మంత్రి జైశంకర్ వ్యాఖ్య



**రాయ్‌పూర్ ఏప్రిల్ 5:** 'ఇటీవలి అంతర్జాతీయ కుదుపులు భారత సామర్థ్యానికి పరీక్షగా నిలిచాయి, దేశం వాటిని విజయవంతంగా అధిగమించింది' అని విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్ శనివారం వ్యాఖ్యానించారు. రాయ్‌పూర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ 15వ స్నాతకోత్సవ సభలో ప్రసంగిస్తూ ఆయన ఈ మాటలన్నారు. దేశీయంగా, అంతర్జాతీయంగా తలెత్తిన సవాళ్లను భారత్ విజయవంతంగా ఎదుర్కొందని జైశంకర్ అన్నారు. పశ్చిమాసియా సంక్షోభ నేపథ్యంలో తలెత్తిన ఇంధన సమస్యను భారత్ అధిగమించిందని ఆయన పరోక్షంగా పేర్కొన్నారు. "ఇప్పుడు మన ఆర్థికవ్యవస్థ ప్రపంచంలో ఐదో స్థానంలో నిలిచింది. ఇటీవలి భౌగోళిక కుదుపుల నుంచి విజయవంతంగా బయటపడ్డాం" అని ఆయన అన్నారు.

## మేడారం పూజారి కుమారుడికి పరామర్శ

### ఘటనకు మంత్రులదే బాధ్యతన్న మధుసూధనాచారి

**వరంగల్, ఏప్రిల్ 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మేడారం గద్దెల వద్ద గతనెల 25న జరిగిన ప్రమాదానికి మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ బాధ్యత వహించి తమ పదవులకు రాజీనామా చేయాలని తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి , ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి డిమాండ్ చేశారు. హన్మకొండలో ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సమ్మక్క పూజారి కుమారుడు యువన్‌ను వారు పరామర్శించారు.

బాలుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా బాలుడికి తీవ్ర నష్టం జరిగిందని తెలిపారు. మంత్రి సీతక్క వచ్చి పరామర్శించి రూ. 10వేలు చేతిలో పెట్టి వెళ్లి ఇప్పటి వరకు పట్టించుకోలేదని ఆరోపించారు. మంత్రులు ఇప్పటివరకు బాలుడిని ఆదుకునేందుకు ముందుకు రాకపోవడంపై అగ్రహం వ్యక్తం చేశారు. బాలుడికి అయ్యే వైద్య ఖర్చులన్నీ ప్రభుత్వమే భరించి, అతడి భవిష్యత్ కోసం కోటి రూపాయలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. బాధితుడి తల్లిదండ్రులకు ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. వీరివెంట ఎట్టి జగదీష్, మాజీ జడ్పీటీసీ రామాసహాయం శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్, ఈసం రామ్మూర్తి, మాజీ మదరి రామయ్య, కేయూ బీఆర్ఎస్వీ నాయకులు కొనుకంటి ప్రశాంత్, తాడ్వాయి మండల యూత్ అధ్యక్షులు కోట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## హింసను ప్రోత్సహిస్తే సహించేది లేదు

### బాల్క సుమన్‌కు మంత్రి వివేక్ హెచ్చరిక

**మంచిర్యాల, ఏప్రిల్ 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఖబడ్దార్ బాల్క సుమన్.. చెన్నూరులో హింసను ప్రోత్సహిస్తే ఊరుకునేది లేదని మంత్రి వివేక్ వెంకటస్వామి హెచ్చరించారు. హింసను ప్రోత్సాహించే ఎవరిపైనైనా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శనివారం (ఏప్రిల్ 4) జరిగిన క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికపై మంత్రి వివేక్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెన్నూరు నియోజకవర్గంలో ఈ సారి ప్రజాస్వామ్య పద్ధతిలో మున్సిపల్ ఎన్నికలు జరిగాయన్నారు. క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికే అందుకు నిదర్శమని పేర్కొన్నారు. మొదటి నుంచి ఎన్నికలు సజావుగా సాగేందుకు మేం సహకరించామని.. కానీ బాల్క సుమన్, బీఆర్ఎస్ లీడర్లు రాజకీయ లబ్ది కోసం కాంగ్రెస్ పార్టీని బద్నాం చేసేందుకు ప్రయత్నించారని మండిపడ్డారు. ఈ క్రమంలోనే బాల్క సుమన్, బీఆర్ఎస్ శ్రేణులు మా కాన్వాయ్?పై దాడి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బెదిరించి ఏకగ్రీవాలు చేసి ఎన్నికలు జరగకుండా అడ్డుకున్న చరిత్ర బాల్క సుమన్‌దని విమర్శించారు. బాల్క సుమన్ మాదిరిగా బెదిరింపు, రౌడీ రాజకీయాలు మేం ఎప్పుడు చేయలేదు.. భవిష్యత్‌లో కూడా చేయబోమని పేర్కొన్నారు. అలా చేస్తే ప్రజాస్వామ్యానికి అర్థం ఉండదన్నారు.

## సింగరేణి కార్మికులకు శుభవార్త

### సహజమరణానికి కూడా పదిలక్షల బీమా

**హైదరాబాద్, ఏప్రిల్ 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కార్మికుల సంక్షేమం దిశగా మరో కీలక అడుగు పడింది. సింగరేణి యాజమాన్యం తీసుకున్న ప్రత్యేక చొరవతో, కార్మికులకు లభించే బీమా సౌకర్యం ఇప్పుడు మరింత విస్తృతమైంది. ఇకపై ప్రమాదవశాత్తు జరిగే మరణాలకే కాకుండా, సహజ మరణానికి కూడా రూ. 10 లక్షల ఉచిత బీమా పథకాన్ని అమలు చేయాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్ణయించింది. సాధారణంగా బ్యాంకులు ప్రమాద బీమాను మాత్రమే అందిస్తుంటాయి. అయితే, సింగరేణి కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని యాజమాన్యం యూనియన్ బ్యాంక్ అధికారులతో జరిపిన చర్చలు సఫలమయ్యాయి. కార్మికులందరికీ జీతాల ఖాతాలు అదే బ్యాంకులో ఉండటంతో, సామాజిక బాధ్యతలో భాగంగా ఈ అదనపు ప్రయోజనాన్ని కల్పించేందుకు బ్యాంక్ అంగీకరించింది.సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులందరికీ ఇది వర్తిస్తుంది. ఈ నూతన బీమా విధానం ఈ నెల 1వ తేదీ నుండే అమలులోకి వచ్చింది. దీని కోసం కార్మికులు ఎటువంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు. ఇది పూర్తిగా ఉచితంగా అందించే సేవ. సింగరేణి వంటి కష్టతరమైన వృత్తిలో ఉన్న కార్మికులకు ఈ పథకం పెద్ద అండగా నిలవనుంది. విధి నిర్వహణలో కాకుండా, ఇంటి వద్ద సహజంగా మరణించినా వారి కుటుంబాలకు ఈ 10 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందుతుంది. ఇది కార్మిక కుటుంబాల్లో భరోసాను నింపుతోంది. సింగరేణి చరిత్రలో ఇలా సహజ మరణానికి కూడా భారీ మొత్తంలో బీమా వర్తించడం ఇదే తొలిసారి అని కార్మిక సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. యాజమాన్యం , యూనియన్ బ్యాంక్ తీసుకున్న ఈ నిర్ణయంపై కార్మికుల నుండి ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

## సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తులు

- బాస్‌ల పేరుతో హానికరమైన మెయిల్స్
- అప్రమత్తంగా ఉండాలని సిపి సజ్జన్నార్ హెచ్చరిక

**హైదరాబాద్, ఏప్రిల్ 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** వ్యాపార సంస్థల అధినేతలు, సీఈఓలు, సీఎఫ్ఓలే లక్ష్యంగా సైబర్ నేరగాళ్లు సరికొత్త వాట్సాప్ మోసాలకు పాల్పడుతున్నారని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ హెచ్చరించారు. సంస్థల అధికారిక ఈమెయిల్స్‌కు హానికరమైన ఫిషింగ్ లింకులు పంపడం ద్వారా కంప్యూటర్లలోకి మాల్వేర్‌ను ప్రవేశపెడుతున్నారని పేర్కొన్నారు. దీనివల్ల సిస్టమ్స్‌పై నేరగాళ్లు పూర్తిస్థాయి రిమోట్ యాక్సెస్‌ను పొందుతూ అక్రమాలకు తెరలేపుతున్నారని చెప్పారు. ఈ మేరకు వివరాలు వెల్లడిస్తూ ఓ ప్రెస్‌నోట్ రిలీజ్ చేశారు. సిస్టమ్ నియంత్రణలోకి వచ్చిన తర్వాత అందులో యాక్టివ్‌గా ఉన్న వాట్సాప్ వెబ్ సెషన్లను నేరగాళ్లు చాకచక్యంగా వినియోగిస్తున్నారని సీపీ తెలిపారు. సీఈఓ లేదా సీఎఫ్ఓల పేరుతో అకౌంటెంట్లకు తప్పుదారి పట్టించే సందేశాలను పంపిస్తూ నమ్మిస్తున్నారని వెల్లడించారు. తాము అత్యవసర సమావేశంలో ఉన్నామని, ఫోన్ ఎత్తడం వీలుపడదని చెబుతూ కోట్లాది రూపాయలు కాజేస్తున్నారని పేర్కొన్నారు. సోషల్ ఇంజనీరింగ్ వ్యూహాలతో తక్షణమే తమ ఖాతాలకు డబ్బును బదిలీ చేయించుకుంటున్నారని చెప్పారు. పై అధికారుల నంబర్ల నుంచే సందేశాలు వస్తుండటంతో అకౌంటెంట్లు కూడా నిజమేనని నమ్మి మోసపోతున్నారని అన్నారు. ఇటీవల హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఇటువంటి కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. ప్రతి కంపెనీ కూడా ఇటువంటి సైబర్ దాడుల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాట్సాప్‌లో పై అధికారుల పేరుతో వచ్చే ఆర్థిక అభ్యర్థనలను గుడ్డిగా నమ్మకూడదని పేర్కొన్నారు. వెంటనే అధికారులకు నేరుగా ఫోన్ చేసి ఆ సందేశం నిజమేనా కాదా అని ధృవీకరించుకోవాలని చెప్పారు. ఆఫీసు సిస్టమ్స్‌లో నాణ్యమైన ÷ర్‌వాల్స్, యాంటీ వైరస్ సాఫ్ట్‌వేర్‌లను నిరంతరం అప్‌డేట్ చేసి ఉంచాలని అన్నారు. వాట్సాప్ వెబ్ వాడిన ప్రతిసారి తప్పకుండా లాగౌట్ చేయడం మర్చిపోవద్దని తెలిపారు. సాంకేతిక భద్రతా ప్రమాణాలను పాటించడం ద్వారానే ఇటువంటి దాడులను ఎదుర్కోగలమని పేర్కొన్నారు. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని సజ్జనర్ చెప్పారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా జాగ్రత్త వహించాలని వివరించారు.

## సికింద్రాబాద్‌లో భారీగా గంజాయి పట్టివేత

**హైదరాబాద్, ఏప్రిల్ 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో భారీగా గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. రూ.50 లక్షల విలువైన గంజాయితోపాటు, రూ.72,500 నగదును రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి విక్రయానికి యత్నించిన నలుగురిని అరెస్టు చేశారు. తుని నుంచి రైలులో హైదరాబాద్, ముంబయికి గంజాయి సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు.

## పుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు

**హైదరాబాద్, ఏప్రిల్ 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** హైదరాబాద్ నగరంలో ఫుట్‌పాత్ ఆక్రమణలపై జీహెచ్ఎంసీ కొరడా ఝుళిపించింది. ఆరు జోన్లలో ఫుట్‌పాత్‌లను ఆక్రమించి చేపట్టిన అక్రమ నిర్మాణాలు, షెడ్లను జీహెచ్ఎంసీ సిబ్బంది తొలగిస్తున్నారు. జాంబాగ్ వద్ద ఆక్రమణల తొలగింపు చర్యలను కమిషనర్ ఆర్.వి.కర్ణన్ పరిశీలించారు. అత్తాపూర్ సర్కిల్ వద్ద రోడ్డును ఆక్రమించి చేపట్టిన నిర్మాణాల కూల్చివేతను అధికారులు చేపట్టారు. ఆరాంఘర్ నుంచి డెయిరీ ఫామ్ చౌరస్తా వరకు అక్రమ నిర్మాణాలు వెలిశాయి. దీంతో రంగంలోకి దిగిన అధికారులు భారీ బందోబస్తు మధ్య కూల్చివేతలు చేపట్టారు. పోలీసులతో యజమానులు వాగ్వాదానికి దిగడంతో ఇక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

## కాంగ్రెస్‌కు కౌంట్‌డౌన్ మొదలు: కెటిఆర్

**హైదరాబాద్, ఏప్రిల్ 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** క్యాతనపల్లి, ఇబ్రహీంపట్నం పీఠాలు బీఆర్ఎస్ కైవసం కావడం హర్షణీయమని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. అధికార కాంగ్రెస్ ఎన్ని అరాచకాలు చేసినా ఆ స్థానాలను బీఆర్ఎస్ దక్కించుకుందన్నారు. అణచివేత, అప్రజాస్వామిక చర్యలకు రాష్ట్రంలో తావులేదని ఈ తీర్పు స్పష్టం చేసింది. కాంగ్రెస్‌కు ప్రజాక్షేత్రంలో కౌంట్‌డౌన్ మొదలైందని ఈ ఫలితాలు చెప్పాయి. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లుగా ఎన్నికైన వారికి శుభాకాంక్షలు' అంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు.

## మెదక్ జిల్లాకు గద్దర్ పేరు పెట్టాలి

### డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్

**సిద్దిపేట, ఏప్రిల్ 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 6వ తేదీన హైదరాబాద్‌లో జరిగే 'ప్రశ్నించే గొంతులు సాధించిన విజయాలు'పై జరిగే రాష్ట్రస్థాయి సభను జయప్రదం చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సభ పోస్టర్‌ను సిద్దిపేట జిల్లా రాయపోల్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో విడుదల చేశారు. ఈ సందర్భంగా డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ.. మెదక్ జిల్లాకు గద్దర్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రజా యుద్ధ నౌక గద్దర్‌పై కాల్పులు జరిపిన ఏప్రిల్ 6వ తేదీన గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ దినాన్ని గద్దర్ పునర్జన్మ దినంగా సైతం పాటిస్తారని పేర్కొన్నారు. సోమవారం నాడు హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సాయంత్రం 5 గంటల నుంచి జరిగే ఈ సభకు ప్రతి ఒక్కరూ హాజరుకావాలని పిలుపునిచ్చారు.

## నేటి మనదేశమ్ సంపాదకీయం

# గ్రామాల అభివృద్ధికి దృష్టి సారించాలి!

రైజింగ్ తెలంగాణ, ట్రీ మిలియన్ ఎకానమీ...ఇవన్నీ వినడానికి బాగానే ఉన్నా..ఆచరణలో పట్టుదల ముఖ్యం. ఎపిలో స్వర్ణగ్రామం, స్వర్ వార్డులు అంటూ కొత్త పేర్లతో ఊదరగొడుతున్నారు. గ్రామాలు లేకుండా అభివృద్ది సాధ్యం కాదు. ఎంతసేపు పల్లెలను విస్మరించి, పట్టణాలకే పెద్దపీట వేయడం సరికాదు. గ్రామాల అవసరాలను గుర్తించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. నిరంతరంగా ప్రభుత్వంపై ఆధారపడే దుస్థితి నుంచి తప్పించాలి. ఫ్యూచర్ సిటీ, దేశ పురోభివృద్ధి, ఆర్థికంగా బలోపేతంలో పదిశాతం భాగస్వామ్యం అవుతామంటున్న సిఎం రేవంత్ రెడ్డి, గ్రామాలను విస్మరిస్తే అనుకున్న ఫలితాలను సాధించలేరు. గ్రామాలను బలోపేతం చేస్తే పట్టణాలపై ఒత్తిడి తగ్గగలదు. గ్రామాల్లో విద్య,వైద్యం, పారిశుధ్యం, పచ్చదనం వంటివన్నీ ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. గత రెండేళ్లుగా గ్రామాలు కునారిల్లాయి. కనీస వసతులు లేవు. గ్రామాల్లో అత్యధిక శాతం అధికార కాంగ్రెస్ ఆధిపత్యంలోనే ఉన్నాయి. రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి విషయంలో అంతా కలసి రావాలి. గ్రామాలను బలోపేతం చేస్తేనే, గ్రామాల ఆర్థిక వ్యవస్థలు బలపడితేనే రాష్ట్రం, తద్వారా దేశం అభివృద్ధి చెందగలదు. అందువల్ల ఇప్పటి నుంచే గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రచించాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా ఆలోచన చేయాలి. గ్రామాల్లో ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ పరిష్కరించలేనివేమీ కాదు. అందువల్ల వెంటనే ఇందుకు కార్యాచరణ చేయాలి. సాగునీరు, తాగునీరు, విద్యుత్ సరఫరా, పారిశుద్యం వట్టి సమస్యలపై ఇరు రాష్ట్రాల సిఎంలు శ్రమించాలి. ఉచిత పథకాలు పెరిగినా కొద్దీ గ్రామాల్లో కూలీల కొరత ఏర్పడుతోంది. పనిచేసే కూలీలు దొరక్క రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. అన్నీ ప్రభుత్వం చేస్తుందనే ధోరణి నుంచి ప్రజలు బయపటడేలా చేయాలి. నా గ్రామాన్ని నేనే కాపాడుకోవాలన్న నినాదంతో ముందుకు సాగాలి. సర్పంచ్‌లను అందుకు భాగస్వాములను చేయాలి. అనవసర పథకాలకు వేలకోట్లు తగలేసే బదులు గ్రామాలను అభివృద్ది చేసే కార్యాచరణకు నిధులు వెచ్చించాలి. ప్రభుత్వంపై ఆశతో ప్రజలు ఉన్నారని గుర్తించాలి. ఏదో చేస్తారన్న నమ్మకం ఉంది. ఇందిరమ్మ ఇళ్లు కావచ్చు, ఇతర అభివృద్ధికావచ్చు గ్రమాలను దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగాలి. ప్రపంచ చిత్రపటంలో తెలంగాణను ముందువరసలో నిలబెడతామంటున్న ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు గ్రామాలను విస్మరిస్తే ముందుకు సాగలేరు. ప్రధానంగా తాగునీటి సమస్య, వైద్యరంగాలను, విద్యారంగాన్ని బలోపేతం చేయాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యచరణ ఉంటే నిరుద్యోగిత కూడా తగ్గుతుంది. వ్యయసాయాధిరత చిన్న పరిశ్రమలకు ఊతం ఇచ్చే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రపంచంలో తెలంగాణకు ముఖ్యంగా రాజధాని హైదరాబాద్‌కు అత్యధిక ప్రాధాన్యతను కలిగి ఉన్నది. చారిత్రకంగా, భౌగోళికంగా,ఆర్థికంగా దేశ అభివృద్ధిలో తెలంగాణ అత్యంత కీలక పాత్రను పోషిస్తున్నది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ అబివృద్ధి ఆధునిక, హైటెక్ రాజధానిగా అభివృద్ధి చెందింది. దేశంలో ప్రధాన మెట్రో సిటీలుగా ప్రసిద్ధి చెందిన ఢిల్లీ, చెన్నై, ముంబయ్, కలకత్తాల కంటే అనువైన వాతావరణ పరిస్థితులు హైదరాబాద్‌లో ఉన్నాయి. హైదరాబాద్ చుట్టూ తెలంగాన అభివృద్ధి చెందడానికి అనువైన వాతావరణం ఉంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తే రాజధానులపై ఒత్తిడి తగ్గుతంది. ప్రధానంగా వ్యవసాయాధారిత పరిశ్రమలతో యువతను గ్రామాలకు మళ్లించాలి. దాంతో ఆర్థికంగా ఎదుగుదలతో పాటు గ్రామాలు పురోగమిస్తాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఉజ్వల తెలంగాణ నిర్మాణానికి పూనుకుంటే అది దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది. 2047 నాటి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిర్మించటం విజన్ డాక్యుమెంట్ లక్ష్యం కనుక, మనం వ్యవసాయరంగంలో అగ్రభాగాన ఉన్నాం కనుక వ్యవసాయోత్పత్తులు, అనుబంధ రంగాలను బలోపేతం చేసుకుంటూ పోతే, ఆర్థికంగా ఎదగడానికి దోహదపడగలదు. దీనికోసం ప్రధానంగా సేవలు, పారిశ్రామిక రంగంపై దృష్టి కేంద్రీకరించాలి. మద్దతుగా వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించాలి. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని అభివృద్ధికి దోహదపడేలా చేయాలి. అప్పుడే తెలంగాన కల సాకారం కాగలదు. గతంలో లాగా చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకునే దుస్థితి రాకుండా చూసుకోవాలి. వ్యవసాయ పంటల కొనుగోళ్లను సజావుగా సాగేలా చూడాలి. పంటల విధానంలో మార్పులు రావాలి. ఇవన్నీ జరిగితేనే అనుకున్న అభివృద్ధి సృాద్యం కాగలదు.

# బాసర మాస్టర్ ప్లాన్‌కు సిఎం రేవంత్ ఓకే

రూ.225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి... ఆధ్యాత్మికత ఉట్టిపడేలా నిర్మాణాలు... 6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు సిఎం శంకుస్థాపన... అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షించిన రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 5 (ఆర్ఎన్ఎ):** బాసర ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 6న బాసర సరస్వతి ఆలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. సుమారు రూ.225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించి సమగ్ర మాస్టర్ ప్లాన్ ఇప్పటికే సిద్ధం కాగా, ఆలయాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రహదారులు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఆలయ పరిసరాల్లో పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఈవీ వాహనాలనే అనుమతించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని స్పష్టం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో ఆలయ పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నియంత్రణలు ఉండాలని సీఎం పేర్కొన్నారు. భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ, ఆలయాన్ని అభివృద్ధి చేసే దిశగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశంచేశారు. బాసర ఆలయ అభివృద్ధిపై



ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను సీఎంకు అధికారులు వివరించారు. మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం. ఆలయ అభివృద్ధి అద్భుతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భక్తుల విశ్వాసాలను గౌరవిస్తూ, శాస్త్ర ప్రకారం ఆలయ అభివృద్ధి ఉండాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను, రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రోడ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పరిసరాల్లో ఈవీ వాహనాలను మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా నిబంధనలు కఠినతరం చేయాలని ఆదేశించారు. తిరుమల తరహాలో అన్ని ఆలయాల పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నిబంధనలు ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సమావేశానికి మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ నెల 6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. రూ.225 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.

# ఆందోళన కలిగిస్తున్న గ్యాస్ కొరత

సంక్షోభంతో హోట్ పరిశ్రమ కుదేలు.... సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు




**పల్నాడు,ఏప్రిల్5(ఆర్ఎన్ఎ):** దేశవ్యాప్తంగా గ్యాస్, ఆయిల్ రంగాలలో ఏర్పడిన సంక్షోభం సాధారణ ప్రజలపై భారంగా మారిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు పేర్కొన్నారు. గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగి, రాష్ట్రంలో బ్లాక్ మార్కెటింగ్ విస్తరించిందని, చిన్న హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, వీధి వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట లోని సీపీఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శ్రీనివాసరావు గ్యాస్ సంక్షోభంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.జీవనోపాధి కోల్పోయిన యువకులు, కార్మికులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అధికారులు మార్కెట్లో గ్యాస్ అందుబాటులో ఉందని చెబుతున్నా, వాస్తవానికి అది సామాన్య ప్రజలకు అందడం లేదని విమర్శించారు. కృష్ణా-గోదావరి బేసిన్‌లో పుష్కలంగా గ్యాస్ వనరులు ఉన్నప్పటికీ, ప్రైవేట్ కంపెనీలు రోజుకు సుమారు 21 వేల టన్నుల గ్యాస్‌ను తవ్వి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నాయని, రాష్ట్రానికి మాత్రం సరిపడా సరఫరా జరగడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర అవసరం రోజుకు కేవలం 4 వేల టన్నులే అయినప్పటికీ, ఆ అవసరాన్ని కూడా తీర్చకపోవడం అన్యాయమని అన్నారు. దీనివల్ల విదేశాల నుంచి అధిక ధరలకు గ్యాస్ దిగుమతి చేసుకోవాల్సి వస్తోందని, ఆ భారాన్ని వినియోగదారులపై మోపుతున్నారని పేర్కొన్నారు. కృష్ణా-గోదావరి బేసిన్ గ్యాస్‌ను స్థానికంగా పైప్‌లైన్‌ల ద్వారా పీఎన్‌జీగా సరఫరా చేస్తే, గృహాలకు తక్కువ ధరకే గ్యాస్ అందుబాటులోకి వస్తుందని, ఇది సామాన్య ప్రజలకు, చిన్న వ్యాపారులకు పెద్ద ఊరట కలిగిస్తుందని వివరించారు. నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి, రాష్ట్రానికి న్యాయమైన గ్యాస్ వాటాను సాధించేందుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. మా గ్యాస్-మా హక్కు' నినాదంతో వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. మొదటిగా రాజమండ్రిలో భారీ ప్రజాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోతే ప్రజా మద్దతుతో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# బిఆర్ఎస్ ఖాతాలో ఇబ్రహింపట్నం, క్యాతన్‌పల్లి

- పట్నం ఛైర్మన్‌గా టేకుల సుదర్శన్ రెడ్డి ఎన్నిక
- క్యాతన్‌పల్లి ఛైర్‌పర్సన్‌గా గొడిశెల సంధ్యారాణి ఎన్నిక
- రెండుచోట్లా ఎన్నికలకు దూరంగా ఉన్న కాంగ్రెస్

**హైదరాబాద్,ఏప్రిల్5(ఆర్ఎన్ఎ):** రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. ఛైర్మన్‌గా టేకుల సుదర్శన్‌రెడ్డి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్‌గా భాజపా కౌన్సిలర్ ముత్యాల శ్యామలను ఎన్నుకున్నారు. మరోవైపు మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీని కూడా గులాబీ పార్టీ దక్కించుకుంది. ఇక్కడ ఛైర్మన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి సంధ్యారాణి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్ పదవిని సీపీఐ అభ్యర్థి సరిత దక్కించుకున్నారు. ఈ ఎన్నికకు కాంగ్రెస్ కౌన్సిలర్లు దూరంగా ఉన్నారు. గత కొన్ని రోజులుగా ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికపై ఉత్కంఠ వీడింది. ఎట్టకేలకు ఈ మున్సిపాలిటీని భారత్ రాష్ట్ర సమితి కైవసం చేసుకుంది. ఛైర్మన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి టేకుల సుదర్శన్‌రెడ్డి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్‌గా బీజేపీ కౌన్సిలర్ ముత్యాల శ్యామలను ఎన్నుకున్నారు. మరోవైపు.. ఈ ఎన్నికలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఎన్నికను వాయిదా వేయాలని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ 55 రోజులు క్యాంప్ నిర్వహించిందని కాంగ్రెస్ ఆరోపించింది. ముగ్గురు కౌన్సిలర్లపై కోర్టులో కేసు కొనసాగుతున్న నేపథ్యంలో ఎన్నిక నిర్వహించడం సరైనది కాదని ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అయితే కోర్టు ఆదేశాల మేరకు ఎన్నిక నిర్వహించామని ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. దీంతో ఎన్నికల ప్రక్రియ కొనసాగింది. ఈ ఎన్నికలో భారత్ రాష్ట్ర సమితి తరఫున సుదర్శన్ రెడ్డి ఛైర్మన్ అభ్యర్థిగా పోటీ చేయగా, కాంగ్రెస్ తరఫున ఆకుల యాదగిరి పేరును ప్రతిపాదించారు. ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలను చేతులు ఎత్తే విధానంలో నిర్వహించారు. ఎట్టకేలకు బీఆర్ఎస్ ఈ మున్సిపాలిటీని తన ఖాతాలో వేసుకుంది. గతంలో అనేక విధ్యాలుగా గొడవలకు కారణంగా మారిన క్యాతనపల్లి మున్సిపాలిటీ పీఠాన్ని అధికారిక కాంగ్రెస్ పార్టీ దక్కించుకోలేకపోయింది. మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా బీఆర్ఎస్ కౌన్సిలర్ గొడిశెల సంధ్యారాణి ఎన్నికయ్యారు. సీపీఐ మద్దతుతో ఆమె మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నికల్లో విజయం సాధించారు. ఇక బీఆర్ఎస్ మద్దతుతో సీపీఐ కౌన్సిలర్ మిట్టపల్లి సరిత వైస్ ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్, సీపీఐ పొత్తు పెట్టుకోగా, 22 వార్డులకుగాను 10 వార్డుల్లో బీఆర్ఎస్, 4 వార్డుల్లో సీపీఐ అభ్యర్థులు గెలుపొందారు. బీఆర్ఎస్-సీపీఐ కూటమికి స్పష్టమైన బలం ఉన్నది. కాంగ్రెస్ అభ్యర్థులు ఏడు స్థానాల్లోనే గెలిచారు. కానీ, మంత్రి వివేక్, కాంగ్రెస్ నేతల అరాచకాల వల్ల గతంలో ఛైర్మన్, వైస్‌ఛైర్మన్ ఎన్నిక ప్రక్రియ నిలిచిపోయింది. చివరకు కోర్టు ఆదేశాలతో శనివారం క్యాతనపల్లి మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నికను నిర్వహించారు. తాజాగా నిర్వహించిన మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నికకు కాంగ్రెస్ కౌన్సిలర్లు దూరంగా ఉన్నారు. బీఆర్ఎస్, సీపీఐ నుంచి ఎన్నికైన 14 మంది కౌన్సిలర్లు మాత్రం ఎన్నికకు హాజరయ్యారు.

# ప్రజల దృష్టి మరల్చేందుకు దాడులు

మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్5(ఆర్ఎన్ఎ):** అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విధ్వంసమే పరామవధిగా కొనసాగుతున్న కాంగ్రెస్ నాయకుల దాడి ఈసారి బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి చేశారు. గజ్వేల్ లోని క్యాంపు కార్యాలయంలోకి చొరబడ్డ కాంగ్రెస్ కార్యకర్తలు విధ్వంసం సృష్టించారు.కేసీఆర్ క్యాంపు కార్యాలయం ప్రభుత్వ ఆస్తి, దానిని ధ్వంసం చేయడం అంటే ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడమేనని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం చేతగాక ప్రజల దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ఇలాంటి చర్యలను ప్రోత్సహిస్తోందని మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం మీద ఇలాంటి చర్యలకు పాల్పడితే ఇక సామాన్యులకు రక్షణ ఎక్కడ ఉందని ప్రశ్నించారు. దాడికి పాల్పడిన దుండగులను గుర్తించి, కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో పోలీసులు అలసత్వం వహించడం గర్హనీయమని పేర్కొన్నారు.

# మహిరాష్ట్రలో ఘోర ప్రమాదం

- బావిలోకి దూసుకెళ్లిన కారు
- ఒకే కుటుంబానికి చెందిన 9మంది మృతి

**ముంబై,ఏప్రిల్5(ఆర్ఎన్ఎ):** మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న బావిలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో కారులో ఉన్న 9 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వారంతా ఒకే కుటుంబానికి చెందిన వారని మృతుల బంధువులు తెలిపారు. నాసిక్ జిల్లా డిండోరీ తాలూకాలో ఈ ప్రమాదం జరిగింది. శివాజీ నగర్‌లో ఓ శుభకార్యానికి హాజరై తిరిగి తమ స్వగ్రామానికి వెళ్తుండగా వారిని మృత్యువు కబలించింది. వివరాల్లోకి వెళ్తే.. నాసిక్ జిల్లాలోని డిండోరీ ప్రాంతానికి చెందిన సునీల్ దత్తాత్రేయ దర్గుడే (34).. తన భార్య రేష్మా దర్గుడే (30), కుమార్తె రాఖీ అలియాస్ గుణవతి దర్గుడే, వదిన ఆశా దర్గుడే (32), ఆమె కుమారుడు శ్రేయాస్ దర్గుడే, కుమార్తె శ్రిష్టి దర్గుడేతో కలిసి కారులో శివాజీనగర్‌లో శుక్రవారం రాత్రి జరిగిన ఓ ఫంక్షన్‌కు వెళ్లారు. వేసవి సెలవులు కావడంతో.. ఫంక్షన్ అనంతరం రేష్మా దర్గుడే మేరకోడళ్లు మాధురి, శ్రావణి.. అశా దర్గుడే మేన కోడలు సమృద్ధి కూడా వారితో ఇండోర్ గ్రామానికి బయలుదేరారు. తిరుగు ప్రయాణంలో డిండోరీ తాలూకా కేంద్రంలో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న ఓ బావిలోకి దూసుకెళ్లింది. అది గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్స్ సహాయక చర్యలు చేపట్టారు. క్రేన్ సాయంతో కారును బయటికి తీశారు. ఆ కారులో 8 మృతదేహాలు ఉన్నాయి.

కారు నుంచి బయటపడిన మరో బాలిక మృతదేహాన్ని గజ ఈతగాళ్లు వెతికి వెలికి తీశారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టానికి పంపించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికిగల కారణాలపా ఆరా తీస్తున్నట్లు తెలిపారు. ప్రమాద సమయంలో సునీల్ దత్తాత్రేయ దర్గుడే కారు నడుపుతున్నట్లు తమ ప్రాథమిక దర్యాప్తులో తేలిందని పేర్కొన్నారు. కాగా ఈ ప్రమాదంలో మరణించిన ఆరుగురు పిల్లలు 7 నుంచి 14 ఏళ్ల మధ్య వయసు వారేని తెలిపారు. ఆ ఆరుగురిలో ఒకరు బాలుడు, ఐదుగురు బాలికలు ఉన్నట్లు చెప్పారు.

# సిబిఎస్ఇ త్రిభాషా విధానంపై ఆగ్రహం

ఇది హిందీని రుద్దే కార్యక్రమంగా ఉంది... తమిళనాడు సిఎం స్టాలిన్ అభ్యంతరం

**చెన్నై,ఏప్రిల్5(ఆర్ఎన్ఎ):** 2026-27 విద్యా సంవత్సరంలో 6వ తరగతి నుండి త్రిభాషా విధానాన్ని ప్రవేశపెట్టనున్నట్లు సిబిఎస్ఇ తాజాగా ప్రకటించింది. త్రిభాషా విధానంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ శనివారం అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది ప్రాంతీయ భాషల కంటే హిందీకి ఎక్కువ ప్రాధాన్యత నివ్వడానికి, ఆ భాషను బలవంతంగా రుద్దడానికి చేసే ప్రయత్నమేనని ఆయన మండిపడ్డారు. ఈ విధానం సమాఖ్యవాదాన్ని దెబ్బతీస్తుందని, హిందీ మాట్లాడని రాష్ట్రాలను అణచివేస్తుంది. పైగా విద్యార్థులు, ఉపాధ్యాయులపై అనవసర భారాన్ని మోపుతుందని స్టాలిన్ ఆరోపించారు. భారతదేశ భాషా వైవిధ్యాన్ని గౌరవించాలని, రాష్ట్రాలవ్యాప్తంగా విద్యార్థుల హక్కులను పరిరక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని స్టాలిన్ కోరారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. కాగా, 'జాతీయ విద్యా విధానం 2020కి అనుగుణంగా సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఇ) విద్యార్థులు మూడు భాషల్ని చదవాలని తెచ్చిన కొత్త పాఠ్యప్రణాళిక విధానం నిష్కపటమైన విద్యా సంస్కరణ కాదు. ఇది హిందీని బలవంతంగా రుద్దాలని ఉద్దేశపూర్వకంగా చేసే ప్రయత్నం. ఇది బిజెపి హిందీని మాపై బలవంతంగా రుద్దుతుంది అన్న ఆందోళనల్ని నిజం చేస్తుంది. భారతీయ భాషలను ప్రోత్సహించే ముసుగులో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం భారతదేశపు గొప్ప, వైవిధ్యభరితమైన భాషా వారసత్వాన్ని క్రమపద్ధతిలో అణచివేస్తూ, హిందీని



ప్రాధాన్యతనిచ్చే కేంద్రీకరణ ఎజెండాను దూకుడుగా ముందుకు తీసుకెళ్తోంది. మూడు భాషల సూత్రం అని పిలిచేది వాస్తవానికి హిందీ మాట్లాడని ప్రాంతాలలోకి హిందీని విస్తరించడానికి ఉద్దేశించిన ఒక రహస్య యంత్రాంగం. కేంద్ర ప్రభుత్వ పాఠ్య ప్రణాళిక విధానం హిందీ మాట్లాడే విద్యార్థులకు నిర్మాణాత్మకంగా ప్రాధాన్యతనిస్తుంది. నిష్పక్షపాతాన్ని, సమాఖ్యవాదాన్ని, ప్రాంతీయ సమానత్వాన్ని దెబ్బతీస్తుంది' అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో విమర్శించారు. ఇలాంటి విధానాలు భారతదేశ భాషా వైవిధ్యానికి ముప్పు కలిగిస్తాయని స్టాలిన్ హెచ్చరించారు. విద్యార్థుల హక్కులు, ప్రాంతీయ గుర్తింపు కోసం నిలబడాలని తమిళనాడులోని ఏఐఎడిఎంకె, దాని ఎన్‌డిఎ మిత్రపక్షాలకు ఆయన పిలుపునిచ్చారు. ÷-రిభాషా విధానం వల్ల దక్షిణాది రాష్ట్రాల విద్యార్థులను హిందీని నేర్చుకోవడం తప్పనిసరి చేస్తుంది. మరి హిందీ మాట్లాడే రాష్ట్రాల విద్యార్థులు తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం, లేదా బెంగాలీ, మరాఠీ వంటి భాషలను కూడా తప్పనిసరిగా నేర్చుకుంటారా? దక్షిణాది రాష్ట్రాల విద్యార్థులకు, ఉత్తరాది రాష్ట్రాల విద్యార్థులకు మధ్య నేర్చుకునే విధానంలో స్పష్టత లేదు. ఈ విధానం ఏకపక్షంగా హిందీని రుద్దడమనే వివక్షాపూరిత స్వభావాన్ని బయటపెడుతుంది. ఈ వైరుధ్యం ఆమోదయోగ్యం కాదు. కేంద్ర ప్రభుత్వం కేంద్రీయ విద్యాలయ సంఘటన్ పాఠశాలల్లో తమిళాన్ని తప్పనిసరి భాషగా చేయడంలో విఫలమైంది. తమిళ భాషను బోధించడానికి తమిళ ఉపాధ్యాయులను నియమించడంలో విఫలమైంది. మరి ఇప్పుడు అదే కేంద్ర ప్రభుత్వం భారతీయ భాషలను ప్రోత్సహించడంపై రాష్ట్రాలకు ఉపన్యాసాలు ఇవ్వాలని చూస్తోందని స్టాలిన్ ఎద్దేవా చేశారు. ఇది భాషల పట్ల కేంద్రం చూపే వైఖరి నిబద్ధత కాదు.. పచ్చి కపటత్వం అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో ధ్వజమెత్తారు. మిళనాడు అనేక ఇతర రాష్ట్రాలు లేవనెత్తి చట్టబద్ధమైన, స్థిరమైన ప్రజాస్వామ్యయుతమైన ఆందోళనలను పక్కనపెట్టి, హిందీని రుద్దడానికి కేంద్ర ప్రభుత్వం నిశ్చయించుకున్నట్లు కనిపిస్తోంది. ఈ విధానం సహకార సమాఖ్యవాద సూత్రాలకు విరుద్ధం. లక్షలాది మంది భారతీయుల భాషా గుర్తింపు అవమానించడమే అని స్టాలిన్ అన్నారు. ఈ నేపథ్యంలో తమిళనాడులోని తిరు పళనిస్వామి నేతృత్వంలోని ఏఐఎడిఎంకె, దాని ఎన్‌డిఎ మిత్రపక్షాలు ఈ రుద్దకాన్ని అంగీకరిస్తాయా? లేక ఒక్కసారైనా మన విద్యార్థుల హక్కులు, గుర్తింపు, భవిష్యత్తు కోసం నిలబడతాయా? అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో ప్రశ్నించారు.

# ఆస్తమా లేదా ఉబ్బసం ఉందా? వీటిని తినకండి



వాయు కాలుష్యం ప్రస్తుతం పెరుగుతోంది. ఆస్తమా బాధితులకు కలుషితమైన గాలి చాలా ప్రమాదకరం. ఉబ్బసం ఉన్నవారు ఎప్పుడూ కలుషిత ప్రాంతాలకు దూరంగా ఉండాలి. ఆరోగ్యంగా ఉండటానికి, వారు ఎల్లప్పుడూ తమ చుట్టూ ఉన్న ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచాలి. ఉబ్బసం ఉన్నవారు ఉబ్బసంకు కారణాల గురించి తెలుసుకోవాలి మరియు అప్రమత్తంగా ఉండాలి. ఉబ్బసం ధూళి ద్వారా కాకుండా ఆహారం ద్వారా ప్రేరేపించబడుతుంది. మీరు ఇప్పటికే ఉబ్బసంతో బాధపడుతుంటే, మీరు కొన్ని ఆహారాలకు దూరంగా ఉండాలి. ఈ వ్యాసం ఆస్తమాను తీవ్రతరం చేసే కొన్ని ఆహారాలను అందించింది. ఇది చదివి వాటిని నివారించండి మరియు ఉబ్బసం నుండి దూరంగా ఉండండి.

పాల ఉత్పత్తులు ఉబ్బసం రోగులు పాల ఉత్పత్తులకు దూరంగా ఉండాలి. ఎందుకంటే పాల ఉత్పత్తులు ఉబ్బసం ప్రేరేపించే అవకాశం ఉంది. ఐస్ క్రీం, పెరుగు మరియు జున్ను వంటి పాల ఉత్పత్తులు కూడా ఉబ్బసం రేకెత్తిస్తాయి. పాలు ఉత్పత్తులను తినే ఉబ్బసం ఉన్నవారికి దగ్గు మరియు తుమ్ము సాధారణ సమస్యలు. ఉబ్బసం ప్రేరేపించే కొన్ని సాధారణ ఆహారాలు గుడ్లు, సిట్రస్ పండ్లు, గోధుమలు మరియు సోయా ఉత్పత్తులు ఉబ్బసం ప్రమాదాన్ని పెంచుతాయి. కాబట్టి ఉబ్బసం బాధితులు ఈ ఆహారాలను వారి ఆహారం నుండి తొలగించడం మంచిది.



సిట్రస్ పండ్లు చాలా బాగున్నాయి. కానీ కొంతమంది సిట్రస్ పండ్లు అధికంగా తీసుకోవడం వల్ల ఆస్తమా వస్తుంది. అదేవిధంగా, సోయా ఉత్పత్తులు మరియు గోధుమలు కొన్నిసార్లు ఉబ్బసం లక్షణాలను రేకెత్తిస్తాయి.

ప్రాసెస్ చేసిన ఆహారాలు ఉబ్బసం బాధితులకు మాత్రమే కాకుండా, ప్రాసెస్ చేసిన ఆహారాన్ని నివారించడం మంచిది. ఎందుకంటే ఇది చాలా సమస్యలను కలిగిస్తుంది. ఉబ్బసం బాధితులు ప్రాసెస్ చేసిన ఆహారాన్ని తీసుకుంటే, వాటిలో కృత్రిమ సాస్‌లు మరియు ఇతర పదార్థాలు అలెర్జీని రేకెత్తిస్తాయి. కాబట్టి ఈ ఆహారాలు తినడం మానుకోవాలి, ముఖ్యంగా ఆస్తమాతో బాధపడేవారికి. కఫం ఏర్పడటానికి కారణం అయ్యే ఆహారాలు అరటి, బొప్పాయి, బియ్యం, చక్కెర మరియు పెరుగు జలుబును ఉత్పత్తి చేసే ఆహారాలు. అలాగే, మీరు సులభంగా జీర్ణం కాని కాఫీ, టీ, సాస్ మరియు ఆల్కహాల్ పానీయాలు తీసుకుంటే, అది ఉబ్బసం కలిగిస్తుంది.

నట్స్ గింజలు ఆరోగ్యకరమైన ఆహార పదార్థం. అయినప్పటికీ, గింజలను ఉబ్బసం ఉన్నవారు తింటే, అది పరిస్థితిని మరింత దిగజార్చుతుంది. కాబట్టి గింజలకు దూరంగా ఉండండి. ఫాస్ట్ ఫుడ్ ఉబ్బసం ఏ స్థితిలో ఉందో తెలుసుకుంటే ఫాస్ట్ ఫుడ్ ప్రభావంపై ఒక అధ్యయనం ప్రకారం, ఆస్తమా ఉన్నవారు ఫాస్ట్ ఫుడ్ తింటే ఆస్తమా రెట్టింపు తీవ్రత ఉంటుంది. ఈ ప్రభావం ముఖ్యంగా పిల్లలలో వస్తుంది.

# అందమైన ముఖం కోసం కొద్దిగా పెరుగు కూడా కలపండి



చర్మ సమస్యలతో బాధపడని వారు ఎవరూ ఉండరు. చికిత్స కోసం వివిధ క్రీములు మరియు క్రీములను ఉపయోగించేవారు చాలా మంది ఉండవచ్చు. కానీ వాటిని ఉపయోగించని వారు కొన్ని సహజ ఉత్పత్తులను కూడా జోడించవచ్చు. వాటిలో పెరుగు ఒకటి. కొన్ని పదార్థాలతో పెరుగు వాడటం వల్ల మీ చర్మం అందంగా, ఆరోగ్యంగా కనిపిస్తుంది. చర్మ చికిత్సలకు కీలకం మీ చర్మ రకాన్ని తెలుసుకోవడం మరియు నివారణ పొందడం. లేపనాలు, జిడ్డుగల చర్మం, పొడి చర్మం, సాధారణ చర్మం మరియు కలయిక చర్మం ఉపయోగించడం వల్ల మీ చర్మం వదిలించుకోవచ్చు. మిశ్రమ చర్మ కలయిక చర్మం ఉన్నవారికి చాలా కష్టమైన విషయం ఏమిటంటే వారు హైడ్రేటింగ్ ఉత్పత్తి లేదా చమురు నియంత్రిత ఉత్పత్తి కావాలా అని నిర్ణయించుకోవడం. కొన్నిసార్లు, చర్మం పూర్తిగా పొడిగా ఉంటుంది, పొరలుగా ఉండే మచ్చలను నిలుపుకుంటుంది లేదా కొన్నిసార్లు జిడ్డుగా మారుతుంది. మీకు కాంబినేషన్ స్కిన్ ఉంటే, పెరుగు నమ్మకమైన అందం సంరక్షకుడు. ముఖ అందాన్ని మెరుగుపరచడానికి మీరు పెరుగును ఉపయోగించే కొన్ని మార్గాలు ఇక్కడ ఉన్నాయి.

**పెరుగు మరియు తేనె:** ప్రకాశవంతమైన మరియు హైడ్రేటింగ్ ఈ ఫేస్ ప్యాక్ మీ చర్మం మెరుస్తూ, మృదువుగా మరియు గ్లో చేస్తుంది. పెరుగులోని లాక్టిక్ ఆమ్లం మృదువైన చర్మంగా పనిచేస్తుంది. మీకు ప్రకాశవంతమైన చర్మాన్ని ఇస్తుంది. అదనంగా, తేనె ఒక సహజ మాయిశ్చరైజర్. తేనె యొక్క శోథ నిరోధక లక్షణాలు కూడా చర్మం నయం చేయడానికి సహాయపడతాయి. ఎలా తయారుచేసుకోవాలి పెరుగు: 1 టేబుల్ స్పూన్ మరియు తేనె: 1/2 టేబుల్ స్పూన్. రెండింటినీ కలిపి శుభ్రమైన ముఖం మీద రాయండి. 15 నిమిషాల తరువాత, మీ ముఖాన్ని గోరువెచ్చని నీటితో కడగాలి. ఇది చర్మానికి సహజమైన గ్లో ఇవ్వడానికి సహాయపడుతుంది. మరియు చర్మాన్ని తేమగా ఉంచుతుంది. పెరుగు మరియు సీవీడ్: చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేయడానికి ఈ ఫేస్ స్క్రబ్ ఉత్తమ ప్రయోజనం ఏమిటంటే ఇది చర్మాన్ని ఆరబెట్టదు. చర్మంపై ఉన్న అదనపు నూనెను తొలగించి, చర్మం యొక్క పిహెచ్ బ్యాలెన్స్‌ను నిర్వహించడానికి ఇది మీకు సహాయపడుతుంది. అందువల్ల, ఈ కలయిక చర్మానికి అనువైనది.

**ఎలా తయారుచేసుకోవాలి**

మీకు కావలసింది పెరుగు: 1 టేబుల్ స్పూన్, వేరుశెనగ పిండి: 1/2 స్పూన్, ఆరెంజ్ పీల్ పౌడర్: 1/4 స్పూన్. అన్ని పదార్థాలను పేస్ట్ రూపంలో కలపండి. పెరుగు లేదా సీవీడ్ మొత్తాన్ని సర్దుబాటు చేయండి. ముఖాన్ని శుభ్రపరచండి మరియు ఈ మిశ్రమాన్ని మీ ముఖం మీద రాయండి. 15-20 నిమిషాల తరువాత, గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోండి. అప్పుడు మాయిశ్చరైజర్ రాయండి. పెరుగు మరియు దాల్చినచెక్క: మచ్చలు తగ్గించడానికి చర్మంపై మచ్చలను తగ్గించడానికి ఈ కలయికకు చికిత్స చేసినప్పుడు, పొడి భాగాలు మరింత పొడిగా మారుతాయి. కానీ సరైన ఫేస్ ప్యాక్ దీనిని పరిష్కరించగలదు. పెరుగు మరియు దాల్చినచెక్క కలపడం ద్వారా మీరు దీన్ని మీ చర్మంపై పూయవచ్చు. మొదట దాల్చిన చెక్క ప్యాచ్‌టెస్ట్ ఉపయోగించండి. ఈ ఫేస్ ప్యాక్ మీకు ప్రకాశవంతమైన చర్మాన్ని ఇవ్వడానికి సహాయపడుతుంది మరియు రెగ్యులర్ వాడకంతో మచ్చలను తగ్గిస్తుంది.

**ఎలా తయారుచేసుకోవాలి** పెరుగు: 1 టేబుల్ స్పూన్, తేనె: 1/2 స్పూన్, దాల్చినచెక్క పొడి: 2 చిటికెడు, పసుపు: ఒక చిటికెడు. 15-20 నిమిషాల తర్వాత దాన్ని కడగాలి. దాల్చినచెక్క మీ ముఖం మీద మెత్తబడటం ప్రారంభిస్తే, వెంటనే మీ ముఖాన్ని కడగాలి. దీన్ని అప్లై చేసిన తర్వాత స్క్రబ్ చేయవద్దు, మీ ముఖాన్ని ఎప్పటిలాగే కడగాలి. అప్పుడు కలబంద జెల్ లేదా ఏదైనా జెల్ ఆధారిత మాయిశ్చరైజర్‌తో మీ ముఖాన్ని కడగాలి.

# తెలంగాణ సంపద కొల్లగొడుతున్న రేవంత్

### కాంగ్రెస్ ఎన్నికల ఫండ్ కోసం రాష్ట్ర సంపద తరలింపు

### బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ ఘాటు విమర్శలు

**వరంగల్,ఏప్రిల్5(ఆర్ఎన్ఎ):** తెలంగాణ ప్రజల సంపదను రేవంత్ రెడ్డి కొల్లగొడుతున్నారని ఈటల రాజేందర్ ఆరోపణలు గుప్పించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల కోసం రాష్ట్ర ప్రజల సంపదను తరలిస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆరు గ్యారెంటీలు, ఫీజురీయింబర్స్‌మెంట్ సహా పలు అంశాలపై సీఎంకు ప్రశ్నలు సంధించారు. తెలంగాణ ఎన్నికల వేళ ఆరు గ్యారంటీలు- 66 హామీల పేరుతో ప్రజలను ఆయన మోసం చేశారని ఎంపీ ఈటల ఆగ్రహించారు. రాష్ట్ర ప్రజానీకం గంపెడు ఆశలతో కాంగ్రెస్‌కు అధికారం కట్టబెడితే.. చట్ట సభల్లో ప్రజా సమస్యలు చర్చకు రాకుండా వ్యక్తిగత దూషణలతో కాలం వృథా చేశారని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 నుంచి ఫీజురీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర ఏళ్లలో రూ.600 కోట్లు మాత్రమే విడుదల చేసిందని ధ్వజమెత్తారు. పేద విద్యార్థుల జీవితాలతో రేవంత్ రెడ్డి సర్కార్ చెలగాటం ఆడుతోందని ఆగ్రహించారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల అమలు ఎలా సాధ్యమవుతుందని ఎన్నికల వేళ అగినప్పుడు.. తాను చేసి చూపిస్తానని రేవంత్ ప్రగల్భాలు పలికారని చెప్పారు. ఇప్పుడు హామీలు అమలు చేయకుండానే చేసినట్లు చెప్పుకుంటున్నారని విమర్శించారు. వేల కోట్ల విలువ చేసే భూములను ప్రైవేట్ వ్యక్తులతో కలిసి సీఎం రేవంత్ అమ్ముకుంటున్నారంటూ ఎంపీ ఈటల రాజేందర్ సంచలన ఆరోపణలు చేశారు.

# 28 జిల్లాలతో కొత్తగా ఎపి మ్యాప్ విడుదల

### అమరావతి ప్రాంతానికి ప్రత్యేకంగా గుర్తిపు

**అమరావతి,ఏప్రిల్5(ఆర్ఎన్ఎ):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా రాష్ట్ర నూతన మ్యాప్‌ను విపత్తు నిర్వహణ శాఖ విడుదల చేసింది. మొత్తం 28 జిల్లాలతో కూడిన ఈ అధికారిక మ్యాప్‌ను ఈ నెల 2వ తేదీన ప్రచురించారు. ఇందులో అత్యంత కీలకమైన అంశం ఏంటంటే.. రాజధాని అమరావతి ప్రస్తావన, కొత్తగా ఏర్పడిన జిల్లాల సరిహద్దులను స్పష్టంగా పొందుపరిచారు. ఈ నూతన మ్యాప్‌లో రాజధాని అమరావతిని ప్రత్యేకంగా హైలెట్ చేశారు. గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు జిల్లాల సరిహద్దుల మధ్యలో అమరావతిని 'రాష్ట్ర రాజధాని' గా చూపుతూ మ్యాప్‌ను రూపొందించారు. అయితే అమరావతికి ప్రత్యేక బౌండరీలను కేటాయించకుండానే, ఆ ప్రాంతాన్ని రాజధానిగా గుర్తించడం గమనార్హం. ఈ నూతన మ్యాప్‌లో రాజధాని అమరావతిని ప్రత్యేకంగా హైలైట్ చేశారు. గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు జిల్లాల సరిహద్దుల మధ్యలో అమరావతిని.. రాష్ట్ర రాజధానిగా చూపుతూ మ్యాప్‌ను రూపొందించారు. ప్రజలకు పరిపాలనను మరింత చేరువ చేసేందుకు.. గతంలో ఉన్న 26 జిల్లాలకు అదనంగా.. ఇటీవల మార్కాపురం, పోలవరం అనే రెండు కొత్త జిల్లాలను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ రెండు జిల్లాల సరిహద్దులను కూడా తాజా మ్యాప్‌లో తెలియజేశారు. దీంతో ఏపీలో మొత్తం జిల్లాల సంఖ్య 28కి చేరింది. రాష్ట్ర విపత్తు నిర్వాహణ శాఖ ఈ మ్యాప్‌ను విడుదల చేయడం వెనుక ప్రధాన ఉద్దేశం.. ప్రకృతి వైపరిత్యాలు సంభవించినప్పుడు లేదా అత్యవసర పరిస్థితుల్లో జిల్లాల వారీగా సహాయక చర్యలు చేపట్టడానికి స్పష్టమైన భౌగోళిక సమాచారం ఉండటమే. కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత సరిహద్దుల విషయంలో ఉన్న సందిగ్ధతను ఈ మ్యాప్ తొలగించనుంది.

# ఖానాపూర్ మున్సిపల్ ఎన్నిక వాయిదా

**చేతులు ఎత్తే క్రమంలో కౌన్సిలర్ల మధ్య వివాదం ... ఎన్నిక సందర్భంగా జోగురామన్న హౌజ్ అరెస్ట్**

నిర్మల్,ఏప్రిల్4(ఆర్ఎన్ఎ):ఖానాపూర్ ఛైర్‌పర్సన్ ఎన్నిక నేపథ్యంలో కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. చేతులు ఎత్తే క్రమంలో కౌన్సిలర్ల మధ్య వివాదం నెలకొంది. అధికారులతో ఎమ్మెల్యే, కాంగ్రెస్ కౌన్సిలర్లు వాగ్వాదానికి దిగారు. దీంతో నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక వాయిదా పడింది. మళ్లీ ఎప్పుడు నిర్వహిస్తారన్న దానిపై సందిగ్ధత నెలకొంది. ఛైర్మన్ ఎన్నిక సందర్భంగా చేతులు ఎత్తే క్రమంలో కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అధికారులతో ఎమ్మెల్యే బొజ్జు, కాంగ్రెస్ కౌన్సిలర్లు వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలోనే సమావేశం నుంచి ఎమ్మెల్యే బయటకు వెళ్లిపోయారు. మరోవైపు మున్సిపల్ కార్యాలయం ఎదుట భాజపా, బీఆర్ఎస్ సభ్యులు ఆందోళనకు దిగారు.

# అమరావతి నిర్మాణంలో జాప్యం సహించను

### చకచకా పనులు సాగి తీరాల్సిందే... అధికారులు, కాంట్రాక్ట్ సంస్థలకు ఆదేశం... అమరావతి చరిత్రలో అందరూ భాగస్వాములే

### నిర్మాణ పనులపై సమీక్షలో సిఎం చంద్రబాబు

**అమరావతి,ఏప్రిల్5(ఆర్ఎన్ఎ):** రాజధాని అమరావతి పనుల్లో జాప్యం చేస్తున్న కాంట్రాక్ట్ సంస్థల తీరుపై ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి నిర్మాణాలు పూర్తి చేసి తీరాల్సిందే అని ఆదేశాలు జారీ చేశారు. రాజధాని నిర్మాణ పనులపై సీఎం చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నిర్మాణాలు చేస్తున్న కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లు, పలువురు అధికారులపై ఆయన సీరియస్ అయ్యారు. అలాగే రాజధాని అమరావతి నిర్మాణ ప్రాంతాల్లో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదాలపైనా సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. ఈ సందర్భంగా నిర్మాణ సంస్థల తీరును తప్పుపట్టారు. నిర్మాణ సామగ్రికి రక్షణ కల్పించే బాధ్యత కాంట్రాక్ట్ సంస్థలకు లేదా? అంటూ ఆయన ప్రశ్నించారు. కాంట్రాక్ట్ సంస్థల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వంపై విమర్శలు వస్తున్నాయని ఆగ్రహించారు. ఘటన తర్వాత కూడా కాంట్రాక్ట్ సంస్థలు, అధికారులు సరిగా స్పందించలేదని మండిపడ్డారు. రాజధాని నిర్మాణానికి ఇసుక, గ్రావెల్ సరఫరాలో ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆజ్ఞాపించారు. ఇసుక, గ్రావెల్ కొరతతో నిర్మాణ పనుల్లో జాప్యం



జరగకూడదని సీఎం చంద్రబాబు చెప్పారు. అయితే, కృష్ణాజిల్లా అటవీ శాఖ అధికారుల వల్లే గ్రావెల్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని ముఖ్యమంత్రి దృష్టికి అధికారులు తీసుకెళ్లారు. అటవీ అధికారులతోనే అసలు సమస్య వస్తోందన్నారు. ఈ సందర్భంగా కృష్ణా జిల్లా అటవీశాఖ అధికారుల తీరుపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధానికి అవసరమైన ఇసుక, గ్రావెల్ గ్రీన్ ఛానెల్ ద్వారా వెళ్లాలని ఆదేశించారు. మెటీరియల్ సరఫరాలో ఎవరి ఒత్తిళ్లకూ లొంగొద్దని హుకుం జారీ చేశారు. ఎవరైనా ఇబ్బంది పెట్టేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి అంశాన్నీ వక్రీకరించేలా కొందరు రాజకీయాలు చేస్తున్నారని.. ఇలాంటి పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండాలి కదా? అంటూ సున్నితంగా హెచ్చరించారు. రగరాని ఘటనలు జరిగితే వెంటనే అలర్ట్ చేయాల్సిన బాధ్యత లేదా? అంటూ కాంట్రాక్ట్ సంస్థలను చంద్రబాబు ప్రశ్నించారు. ప్రభుత్వంపై బురద జల్లేందుకు కొందరు సిద్ధంగా ఉన్నారన్నారు. నిర్మాణ సంస్థలు సమర్థులైన ప్రాజెక్ట్ మేనేజర్లను నియమించుకోవాలన్నారు. అలా చేయకుంటే ఆ ప్రభావం ప్రభుత్వంపై పడుతుందన్నారు సీఎం. ఇలాంటి నిర్లక్ష్యపు ధోరణిని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించమని సీఎం చంద్రబాబు వారికి తేల్చి చెప్పారు. ప్రస్తుతం రాజధాని నిర్మాణ స్థలంలో సుమారు 20 వేల మంది కార్మికులు, నిపుణులు పని చేస్తున్నారు. ప్రతి నిర్మాణ సంస్థ ఎంత మేరకు పనులు పూర్తి చేసింది, టార్గెట్లను ఎంతవరకు సాధించింది అనే విషయాలపై పనుల వారీగా ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. కార్మికుల సంఖ్య, యంత్రాల వినియోగం వంటి అంశాలపై కూడా సమగ్ర చర్చ చేపట్టారు. వారం, నెలవారీ టా÷-గ్గ÷ట్‌లు నిర్దేశిరచుకుని పనులు పూర్తి చేయాలని అధికారులు, సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి సూచించారు. వర్షాకాలం ముందు పూర్తి చేయాల్సిన పనులపై అధికారులు తమ లక్ష్యాలను సీఎంకు వివరించారు. రాజధాని నిర్మాణాన్ని కేవలం కాంట్రాక్ట్ వర్క్‌గా చూడొద్దని.. ఇప్పుడు పనులు చేపట్టే వారంతా చరిత్రలో భాగస్వాములవుతున్నట్టే అని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తెలిపారు. 'నిర్మాణ సంస్థలుగా మీరు ఎన్నో ప్రాజెక్టులు చేసి ఉంటారు... కానీ రాజధాని నగరాన్ని నిర్మించే అవకాశం అందరికీ దక్కదు. రాజధానిని అద్భుతంగా, వినూత్నంగా నిర్మించేందుకు అపార అవకాశాలున్నాయి. అమరావతిని ఫ్యూచర్ సిటీగా నిర్మించాలనే ప్రభుత్వ ఆలోచనను క్షేత్రస్థాయిలో అమలు చేసి చూపించాల్సింది మీరే. నాణ్యతతో నిర్మాణాలు ఉండాలి... కాస్ట్ ఎఫెక్టివ్ చర్యలు తీసుకోవాలి. గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ వంటి వాటిని వినియోగించుకోవాలి. రాజధాని ప్రతిష్ఠను పెంచేలా ఎవరికైనా ఆలోచనలు వస్తే వాటిని ప్రభుత్వంతో పంచుకోవచ్చు. ప్రభుత్వం నిర్దేశిరచిన సమయానికి నిర్మాణం పూర్తి చేసి తీరాల్సిందే. ఈ విషయంలో ఏ మాత్రం రాజీ ఉండదు. మ్యాన్ పవర్ పెంచుకోవాల్సిన అవసరం ఉంది. ప్రతి నిర్మాణం సకాలంలో పూర్తి చేయాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

# గోదావరిఖనిలో ఘోర రోడ్డు ప్రమాదం

### స్తంభాన్ని ఢీకొన్న కారు: ఒకరు మృతి

**పెద్దపల్లి,ఏప్రిల్5(ఆర్ఎన్ఎ):**గోదావరిఖనిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సింగరేణి కార్మికులు ప్రయాణిస్తున్న ఓ కారు అతివేగంతో వచ్చి రాజేశ్ థియేటర్ వద్ద ఉన్న కరెంటు స్తంభాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. శనివారం తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో కారు ముందు భాగం నుజ్జునుజ్జయ్యింది. దీంతో కారులోనే వారంతా ఇరుక్కుపోయారు. ఇది గమనించిన స్థానికులు.. కారులోని వారిని బయటకు తీశారు. అనంతరం అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. డ్రైవర్ నియంత్రణ కోల్పోవడం వల్లే ప్రమాదం జరిగినట్లుగా అనుమానిస్తున్నారు.

## ఏజెన్సీ ప్రాంతంలో ప్రైవేట్ పాఠశాల వ్యాపార దందా





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (నేటి మనదేశమ్ ప్రతినిధి) ఏప్రిల్ 5**ఏజెన్సీ ప్రాంతంలో తల్లిదండ్రుల కష్టాలు, అప్పు చేసి అయినా సరే ప్రైవేట్ స్కూల్ లో ఫీజు కట్టి ప్రైవేట్ పాఠశాలలో ఉన్నత చదువులు చదివిద్దాం అనుకునే తల్లితండ్రులకు నిరాశ ఎదురవుతుంది.ప్రవేట్ పాఠశాల దోపిడీ స్కూల్ ఫీజుల్లోనే కాకుండా వారు ప్రత్యేకంగా అమ్మే పాఠ్య పుస్తకాలు మరియు నోట్ బుక్స్ షూ బెల్ట్ టై మీద కూడా అధిక ధరలు అమ్మడం వల్ల అవన్నీ తల్లిదండ్రుల మీదే భారం పడుతుంది.మరోవైపు పుస్తకాల వ్యాపారాలు కూడా వ్యాపారాలు లేక చితికిపోతున్నారు.బయట సామాన్యులు ఒక వ్యాపారం పెట్టాలంటే పుస్తకాలు షాప్ కి ఒక లైసెన్స్ షూ షాప్ కి ఒక లైసెన్సు ఉంటుంది కానీ ఇక్కడే ఏంటో అర్థం కాని పరిస్థితి..? అన్ని వ్యాపారాలు మా స్కూల్లోనే జరుగుతాయి మాకు అన్ని అనుమతులు ఉన్నాయి అంటూ అధిక ధరలు వసూలు చేస్తున్నారు. తల్లిదండ్రులు గట్టిగా ప్రశ్నిస్తే మీ పిల్లల్ని స్కూల్లో నుంచి తీసేస్తాను అంటూ దురుసుగా ప్రవర్తిస్తున్న స్కూల్ నిర్వాహకులు. భయాందోళనలో తల్లిదండ్రులు,అసలు ఏ స్కూల్ కి ఏ పర్మిషన్ లు ఉన్నాయి పుస్తకాల అమ్మే పరిమిషన్లు ఉన్నాయా లేవా రేట్లు ఎంత , తరగతికి ఫీజు ఎంత అనేది పటిష్ట ధరను నోటీసు బోర్డులో పెట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది నిబంధనలు ఉల్లంఘించి అధిక ఫీజులు వసూలు చేస్తే అనుమతులు రద్దు చేస్తామని విద్య హక్కు చట్టం (ఆర్టిఇ) ప్రకారం25% ఉచిత సీట్లు పేదలకు కల్పించాలని స్పష్టం చేసింది. ప్రైవేటు విద్యాలయాలు నాణ్యమైన విద్యను అందిస్తున్న ఫీజుల భారం సామాన్యులకు పెను సవాలుగా మారింది. చదువు అంటేనే ప్రవేట్ పాఠశాలలు మంచి భవిష్యత్తు అంటేనే కార్పొరేట్ సంస్థలు . కానీ ఈ మెరిసే పాఠశాలలో ఉన్న నిజాలు ఏంటి? ఫీజులు పేరుతో జరుగుతున్న దోపిడీ ఏంటి? పాఠశాల తెరిచారు అంటే చాలు పుస్తకాల నుంచి యూనిఫామ్ వరకు అన్ని స్కూల్స్ లోనే కొనాలని కండిషన్స్ రకరకాల ఫీజుల పేరుతో తల్లిదండ్రుల రక్తం పీల్చేస్తున్న రూ . ఉన్నత విద్య వరకు ప్రైవేట్ సంస్థలు ఆగడాలు మితిమీరి పోతున్నాయి. 2026 లో రేవంత్ రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు . నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు పెంచితే పాఠశాల గుర్తింపును రద్దు చేస్తామని అదనంగా వసూలు చేసిన ఫీజును తిరిగి ఇప్పించేలా చట్టం తీసుకొస్తామని హెచ్చరించారు.**ఇది మీకు తెలుసా** విద్యాహక్కు చట్ట ప్రకారం 25% సీట్లు పేద విద్యార్థులకు ఉచితంగా ఇవ్వాలి. కానీ చాలా పాఠశాలలు ఈ నిబంధన పాటించటం లేదు ఫీజు రీయింబర్స్మెంట్ పేరుతో సతాయించిన 25 పర్సెంట్ సీట్లు కల్పించాల్సిందేనని హైకోర్టు ఆదేశాలు ఉన్నాయి. అధిక ఫీజులు వసూలు చేస్తే విద్యాశాఖ అధికారులకు లేక డీఈవో కు ఫిర్యాదు చేయండి విద్య వ్యాపారం కాదు.బి హక్కు

## డా.బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు



**సిద్దిపేట ఏప్రిల్ 05 నేటి మనదేశమ్ ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బీజీఆర్ చౌరస్తా వద్ద డా.బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ కె. హైమావతి హాజరై, దళిత సంఘాల నాయకులతో కలిసిబీజీఆర్ చౌరస్ వద్దగల డా: బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ లు దళితసంఘ నేతలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. హైమావతి మాట్లాడుతూ, డా. బాబు జగ్జీవన్ రామ్ దేశ రాజకీయాల్లో సుదీర్ఘ కాలం విశిష్ట సేవలు అందించి, సామాజిక న్యాయసాధనకు కృషి చేసిన మహానేత అని కొనియాడారు. ఒక నాయకుడు ఉన్నత స్థాయికి ఎదగాలంటే అనేక సవాళ్లను ఎదుర్కొని, సమస్యలను అధిగమించే ధైర్యం అవసరమని పేర్కొన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కేంద్ర ప్రభుత్వం లో అనేక శాఖలకు మంత్రిగా పనిచేయడమే కాకుండా దేశ ఉప ప్రధానిగా కూడా సమర్థవంతమైన సేవలను దేశానికి అందించారని అన్నారు.మహనీయుల ఆశయాలు, కృషిని ఆదర్శంగా తీసుకొని సమాజంలో వివక్ష లేకుండా ప్రతి ఒక్కరూ ఉన్నత వ్యక్తిత్వంతో ఎదగాలని ఆకాంక్షించారు. అలాగే డా. బి.ఆర్. అంబేద్కర్ సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత నాయకుడని, మహిళల సాధికారత, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని చెప్పారు. అందరికీ అవకాశాలను కల్పించే దిశగా మనకోసం రిజర్వేషన్ విధానాన్ని అమలు చేసిన ఘనత డా. అంబేద్కర్ గారిదేనని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, మెరుగైన వసతులు అందించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. పిల్లల మానసిక, శారీరక అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, షెడ్యూల్డ్ కులాలకు అవసరమైన నిధుల కేటాయింపుకు సంబంధించిన పనులు వేగవంతం చేస్తున్నామని వెల్లడించారు. ఇదిలా ఉండగా, బీజీఆర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, సిద్దిపేట ఆర్డిఓ సదానందం, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి హమీద్ వివిధ సంఘాల నాయకులు బొమ్మల యాదగిరి, నాయకులు బైరి రాజేశం, ఎర్రమహేందర్, లింగంపల్లి శ్రీనివాస్, బయ్యారం ఇస్తారి, పరుశరాములు, డి. శంకర్, భీమసేన, ఎల్లేష్, రామస్వామి, చుంచు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## షాలోమ్ చర్చ్‌లో ఘనంగా ఈస్టర్ వేడుకలు



**హుజూర్ నగర్ ఏప్రిల్ 3 నేటి మన దేశమ్ ప్రతినిధి )**ఈస్టర్ పండుగను పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలో శ్రీనగర్ కాలనీ నందు షాలోమ్ చర్చ్‌లో ఆదివారం సంఘ కాపరి రెవరెండ్ జి.జె.కాంతారావు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు అనంతరం ఈస్టర్ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్,18వ వార్డు కౌన్సిలర్ జక్కుల మల్లయ్య,19వ వార్డు కౌన్సిలర్ వల్లపుదాసు కృష్ణ గౌడ్ హాజరై ఆరాధనలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రాంతంలోని మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి,వేగంగా పూర్తి చేసేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు అనంతరం, నాయకులు క్రైస్తవ భక్తులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేస్తూ,ప్రేమ,శాంతి,సేవా భావం ప్రతి ఒక్కరి జీవితం ప్రేమ,శాంతి,ఐక్యత పెంపొందించుకోవాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో షాలోమ్ సంఘ సెక్రటరీ డాక్టర్ పి. డానియల్,ట్రెజరర్ ఎన్. స్వాతి రాజ్ కుమార్,సుమలత,విజయలక్ష్మి,ధారా విములమ్మ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి,ఏప్రిల్ 05.(నేటి మనదేశమ్ ప్రతినిధి)**జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను పాటిస్తూ ముందుకు సాగాలని పేర్కొన్నారు.సామాజిక సమానత్వం, న్యాయం కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప నాయకుడని, సమాజంలోని వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు.అతని ఆలోచనలు, ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని, ప్రతి ఒక్కరూ వాటిని ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.దేశ నిర్మాణంలో ఆయన పాత్ర ఎంతో కీలకమని, ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగడం ద్వారా సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.తన రాజకీయ జీవితంలో అనేక ముఖ్యమైన పదవులు నిర్వహిస్తూ దేశానికి విశిష్ట సేవలు అందించిన నాయకుడని తెలిపారు.ఆయన కేంద్ర మంత్రిగా వివిధ శాఖలను విజయవంతంగా నిర్వహించడమే కాకుండా, వ్యవసాయం, రక్షణ, కార్మిక రంగాలలో కీలక నిర్ణయాలు తీసుకుని దేశ అభివృద్ధికి దోహదపడ్డారని పేర్కొన్నారు. ముఖ్యంగా భారత రక్షణ శాఖ మంత్రిగా పనిచేసిన సమయంలో దేశ భద్రతను మరింత బలోపేతం చేసిన విషయాన్ని గుర్తు చేశారు.అలాగే, ఉప ప్రధాని హోదాలో కూడా దేశ పరిపాలనలో కీలక పాత్ర పోషించి ప్రజల విశ్వాసాన్ని పొందారని అన్నారు.ఆయన జీవితాంతం సామాజిక న్యాయం, సమానత్వం కోసం కృషి చేసిన మహానేతగా నిలిచారని కొనియాడారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.ఈ వేడుకల్లో అదనపు కలెక్టర్ మధుమోహన్, ఆర్డిఓ ఎన్వి గిరి, మున్సిపల్ చైర్ పర్సన్ ఉమారాణి, ఎస్సి కార్పొరేషన్ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, సంఘ సభ్యులు కొత్తపల్లి మల్లన్న, పర్కి ప్రేమ్ కుమార్ ఎక్స్ జెడ్పి వైస్ చైర్మన్ కొత్తోల్ల గంగారం - అంబేత్కర్ సంఘం అద్యక్షులు,క్యాథం సిద్దిరములు,ఆకుల బాబు అంబేత్కర్ సంఘం రాష్ట్రదుభాసి నరేందర్ బట్ట వెంకట రాములు బట్టంకి బాలరాజు–, శివ రాములు వేముల బలారం బాలమణి, గణేష్ నాయక్– ఎల్ హెచ్ పి ఎస్ సంపత్ గడ్డం బిక్కనుర్ యాదయ్యబోలేశ్వర్–దళిత శక్తి కార్యక్రమ గైని రాజు. సంఘి రాజలింఘం ఎర్ర శివరాజ, జిల్లా గౌ అధ్యక్షులు అంబేత్కర్ సంఘం, రాజనర్స్– మాలమహానాడు రాష్ట్ర నాయకులు అధ్యక్షులు, సి. చాకలి రాజయ్యా –రజక సంఘం, నీల నాగరాజు అధ్యక్షులు బిసి విద్యార్థి సంఘం, విట్టాల్ ముదిరాజ్, విట్టాల్ బివిఎం రాష్ట్ర కార్యదర్శి, రాజ్ కుమార్ సాయి గౌతం – డిస్టిక్ ప్రెసిడెంట్ బి ఏ ఎం సి ఈ ఎఫ్కోగల వెంకట్ స్టేట్ ప్రెసిడెంట్ ఎస్సీ ఎస్టీ ?లక్ష్మి జిల్లా మహిళా అధ్యక్షురాలు జంగం శ్రీశైలం డి ఈ టి ఏ చి ట ా ్య ల సాయన్న పత్రీ అశోక్ -- దళిత శక్తి సమన్వయ కర్త .కంకణాల రమేష్– మాలమహానాడు అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్కే గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ యూత్ ఫెస్ట్




**కామారెడ్డి,ఏప్రిల్ 05.(నేటి మనదేశమ్ ప్రతినిధి)** ఆర్కే గ్రూప్ ఆఫ్ కాలేజీలో ఆర్కే గ్రూప్ ఆఫ్ కరస్పాండెంట్ అండ్ సీఈవో డాక్టర్ ఎన్ జైపాల్ రెడ్డి అధ్యక్షతన యూత్ ఫెస్ట్ ను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, వైస్ చైర్పర్సన్ గోదావరి స్వామి, సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ గౌడ్, 9వ వార్డు కౌన్సిలర్ నరేందర్ రెడ్డి , నోడల్ ఆఫీసర్ సలాం , డా. లలిత మేడం, ఆర్కే చైర్మన్ భాస్కర్ రావు పాల్గొనడం జరిగిందిఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ఆర్కే కళాశాల ఆధ్వర్యంలో ఆర్కే, ఎస్సార్ కె ,వి ఆర్ కె కళాశాలల యూత్ ఫెస్ట్–2026 నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని విద్యార్థులు ఎల్లప్పుడూ అన్ని రంగాలలో ముందు ఉండాలని చదువుతోపాటు సంస్కృత రంగాలలో కూడా ముందుండి భవిష్యత్తును ఉన్నత ప్రమాణాలతో తీర్చిదిద్దుకోవాలని తెలిపారు. తదనంతరం యూనివర్సిటీ పరిధిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు మరియు ఆటలు ,సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మేమంటోస్, మెడల్స్ మరియు ప్రైస్ డిస్ట్రిబ్యూషన్ చేసి వారిని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, వైస్ చైర్పర్సన్ గోదావరి స్వామి, సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ గౌడ్, 9వ వార్డు కౌన్సిలర్ నరేందర్ రెడ్డి , నోడల్ ఆఫీసర్ సలాం ,ప్రొఫెసర్ లలిత మేడం, ఆర్కే గ్రూప్ ఆఫ్ కరస్పాండెంట్ అండ్ సీఈవో డాక్టర్ ఎన్ జైపాల్ రెడ్డి, చైర్మన్ భాస్కర్ రావు మరియు అధ్యాపక బృందం ,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## .క్రిస్టియన్ సోదరి సోదరులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపిన... ఉప సర్పంచ్ గాండ్ల సురేష్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: ఏప్రిల్ 5: పినపాక నియోజకవర్గం (నేటి మన దేశమ్ ప్రతినిధి)** మణుగూరు మండలం, సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలో గల అశోక్ నగర్ గ్రామానికి చెందిన మరనాత బైబిల్ మిషన్ ప్రార్థన మందిరం వారు ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన ఈస్టర్ వేడుకలలో పాల్గొని ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపిన... సమితి సింగారం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతు క్షమా గుణం కలిగి, శాంతి సౌఖ్యాలతో ప్రజలు జీవించాలని సందేశం ఇచ్చిన క్రీస్తు సమాధి నుండి తిరిగి వచ్చిన పర్వదినం ఈస్టర్.ఈ పవిత్రమైన ఈస్టర్ పర్వదినం మీ కుటుంబాలు సుఖశాంతులు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం అయినది అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జా త్రిమూర్తులు, ఎండి యాకూబ్ అలీ, మణుగూరు మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ బి విజ్ఞాన్ రావు, సంధ్య మరియు సంఘ సేవకులు పాల్గొన్నారు.

## సీతారాంపల్లి గ్రామంలో పిడుగుపాటు - బర్రె మృతి



**కామారెడ్డి,ఏప్రిల్ 04.(నేటి మనదేశమ్ ప్రతినిధి)** దోమకొండ మండలం సీతారాంపల్లి గ్రామంలో తెల్లవారుజామున సుమారు నాలుగు గంటల సమయంలో పిడుగు పడడంతో చెరుకు సిద్ధరాములు చెందిన బర్రె మృతి చెందింది.ఈ ఘటనతో రైతు కుటుంబం తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంది. అకాల వర్షాలు,పిడుగుపాట్ల వల్ల పశువుల నష్టం జరుగుతుండటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి నష్టపరిహారం అందించాలని స్థానికులు కోరుతున్నారు

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు..



**నిర్మల్, ఏప్రిల్ 05 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** రాష్ట్ర ముఖ్యమంత్రి బాసర పర్యటన నేపథ్యంలో సోమవారం (ఏప్రిల్ 6న) నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ విషయాన్ని ప్రజలు గమనించి సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## ప్రశాంతంగా ముగిసిన ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికలు..

### చైర్ పర్సన్ గా అంకం మౌనిక, వైస్ చైర్మన్ గా మహమ్మద్ సోయబ్ హుస్సేన్ ఎన్నిక



**నిర్మల్, ఏప్రిల్ 05 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. ఖానాపూర్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా అంకం మౌనిక, వైస్ చైర్మన్ గా మహమ్మద్ సోయబ్ హుస్సేన్ లు ఎన్నికయ్యారు. కౌన్సిలర్లు.. చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికకు సంబంధించి తమ చేతులు ఎత్తి మద్దతు తెలియజేశారు. ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఎక్స్ అఫిషియో సభ్యునిగా ఓటు వేశారు. ఎన్నిక అనంతరం చైర్ పర్సన్ గా అంకం మౌనిక, వైస్ చైర్మన్ గా మహమ్మద్ సోయా హుస్సేన్ లు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం అధికారులు వారికి ధ్రువీకరణ పత్రాలు అందించారు. పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మెన్ ఎన్నిక సందర్భంగా బందోబస్తు ను జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు ఎస్పీ ఉపేంద్రరెడ్డి లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మాట్, జిల్లా అదన కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ప్రత్యేక అధికారి (సిపిఓ) జీవరత్నం, ఆర్డీవో రత్నకళ్యాణి, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, తహసిల్దార్ సుజాత, ఎంపీడీవో రమాకాంత్, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హనుమంత రావు



**మల్కాజ్గిరి, ఏప్రిల్ 3 నేటి మన దేశమ్ ప్రతినిధి )**గౌతమ్ నగర్, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్లలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు నివాళులర్పించారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఐఎన్ నగర్‌లో ఏర్పాటు చేసిన విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించారు. అనంతరం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బీజేఆర్ నగర్ చౌరస్తాలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దేశ నిర్మాణంలో చేసిన సేవలు విశిష్టమైనవని, సామాజిక సమానత్వానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.కార్యక్రమంలో వై. ప్రేమ్ కుమార్, లక్ష్మీకాంత్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, బీకే శ్రీనివాస్, గన్ సతీష్ కుమార్, వైనాల ప్రవీణ్, రామచందర్, రాందాస్ సంతోష్ ముదిరాజ్, శ్రీరామ్ యాదవ్, పీవీ సత్యనారాయణ, పరమేశ్, ఇస్తారీ, శంకర్, బాల్‌రాజ్ యాదవ్, ఆశా, బాబు సత్యనారాయణ, సంపత్ రావు, ఆంటోనీ, కిషోర్, బ్రహ్మయ్య, రామకృష్ణ, రాము, లఖన్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# భానుప్రియ మతిస్థిమితం కోల్పోయిందా?



ఒకప్పుడు తెలుగు సినిమాల్లో ఒక వెలుగు వెలిగిన కథానాయికల్లో భానుప్రియ ఒకరు. 80వ దశకంలో తెలుగులో ఉన్న అందరు అగ్రకథానాయికులతోనూ ఆమె సినిమాలు చేశారు. 'స్వర్ణకమలం' సహా ఎన్నో చిత్రాల్లో తన అందం, అభినయంతో ఆమె కట్టిపడేశారు. ఐతే తర్వాత ఆమెకు అవకాశాలు తగ్గిపోయాయి. కొన్నేళ్లు క్యారెక్టర్ రోల్స్‌లో కనిపించిన భానుప్రియ.. క్రమంగా సినీ రంగానికి దూరం అయిపోయారు. కొన్నేళ్లుగా భానుప్రియ ఆరోగ్యం బాగా లేదని వార్తలు వస్తున్నాయి. ఇటీవల ఆమె పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారిందని.. డిమెన్షియా కారణంగా మతిస్థిమితం కూడా కోల్పోయిందని.. ఎవరినీ గుర్తించే పరిస్థితిలో కూడా లేదని ప్రచారం జరుగుతోంది. ఈ ప్రచారంపై భానుప్రియ చెల్లెలు, 'మహర్షి' సహా పలు చిత్రాల్లో నటించిన శాంతి ప్రియ స్పందించారు. భానుప్రియ ఆరోగ్యం బాగా లేని మాట వాస్తవమే అని.. కానీ ఆమె జ్ఞాపక శక్తి కోల్పోయి ఎవరినీ గుర్తించలేని స్థితిలో ఉందంటూ జరుగుతున్న ప్రచారం అవాస్తవమని ఆమె స్పష్టం చేసింది. ఇండస్ట్రీ నుంచి ఎవ్వరూ భానుప్రియను పట్టించుకోవడం లేదని.. 80వ దశకం రీ యూనియన్‌కు కూడా తన సోదరిని పిలవట్లేదని శాంతి ప్రియ ఆవేదన వ్యక్తం చేసింది. భానుప్రియ ఫోన్ నంబర్ లేకపోతే తనకు లేదా తమ అన్నయ్యకు ఫోన్ చేసి మాట్లాడొచ్చని.. ఇండస్ట్రీలో అందరికీ ఆయన తెలుసని.. అయినా ఎవ్వరూ భానుప్రియ కోసం సంప్రదించలేదని శాంతి ప్రియ పేర్కొంది. భర్త మరణం తర్వాత భానుప్రియ డిప్రెషన్‌కు గురైందని.. ఆమె కొన్నేళ్లుగా మనోవేదన అనుభవిస్తోందని శాంతిప్రియ చెప్పింది. ఆమెకు కొన్ని సినిమాల్లో అవకాశాలు వచ్చాయని.. కానీ తన పాత్ర గురించి ముందు ఒకటి చెప్పి, తీరా షూట్‌కు వెళ్లాక ఆ పాత్రలను మార్చేయడం వల్ల భానుప్రియ ఎంతో బాధ పడ్డారని.. అందుకే ఆమె సినిమాలకు దూరం అయ్యారని ఆమె చెప్పింది. భానుప్రియ ఇకపై సినిమాల్లో నటించరని.. తాను మాత్రం నటిగా కొనసాగుతానని శాంతి ప్రియ స్పష్టం చేసింది. 'బ్యాడ్ గర్ల్' సినిమాలో తన పాత్రకు భానుప్రియనే డబ్బింగ్ చెప్పిందని.. ఆమె మానసిక స్థితి ఏమీ దెబ్బ తినలేదని.. ఆమె గురించి అసత్యాలు ప్రచారం చేయొద్దని శాంతి ప్రియ కోరింది.




## స్పిరిట్ ఊచకోతకు 'అనంత' ఎలివేషన్స్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కలయికలో రాబోతున్న 'స్పిరిట్' సినిమాపై అంచనాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. 'యానిమల్' వంటి భారీ విజయం తర్వాత వంగా చేస్తున్న ప్రాజెక్ట్ కావడంతో, ప్రభాస్ ను ఆయన ఎలా ప్రెజెంట్ చేస్తారనే క్యూరియాసిటీ అందరిలోనూ ఉంది. ఈ సినిమాలో ప్రభాస్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా కనిపిస్తారని ఇప్పటికే క్లారిటీ వచ్చేసింది. ఈ చిత్రానికి సంబంధించి పాటల రచయిత అనంత శ్రీరామ్ ఇచ్చిన లీక్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ?సినిమా అంటే కేవలం యాక్షన్ మాత్రమే కాదు, అందులో బలమైన ఎమోషన్ కూడా ఉండాలని నమ్మే వ్యక్తి సందీప్ వంగా. 'స్పిరిట్' కోసం అనంత శ్రీరామ్ ఇప్పటికే రెండు పాటలను పూర్తి చేశారట. ఈ సినిమా ఆల్బమ్ ఒక క్లాసిక్ లా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అయితే ప్రభాస్ ను క్లాసిక్ యాంగిల్ లో చూడటం కొంచెం కొత్తగా అనిపించినా, కథలోని సందర్భాలు దానికి తగ్గట్టుగా కుదిరాయని ఆయన వెల్లడించారు. క్లాసిక్ సాంగ్స్ తో పాటు సినిమాలో మాస్ ఆడియన్స్ ఆశించే అసలైన ఊచకోత కూడా ఉంటుందని హింట్ ఇచ్చారు. ?సందీప్ వంగా సినిమాల్లో హీరో క్యారెక్టరైజేషన్ చాలా ఇంటెన్స్ గా ఉంటుంది. 'స్పిరిట్' లో ప్రభాస్ బాడీ లాంగ్వేజ్, పోలీస్ ఆఫీసర్ గా ఆయన చేసే యాక్షన్ సీక్వెన్స్ లు ఇప్పటివరకు వచ్చిన పోలీస్ సినిమాలకు భిన్నంగా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. గతంలో ప్రభాస్ చేసిన యాక్షన్ సినిమాల కంటే ఇందులో ఆవేశం కొంచెం ఎక్కువగానే ఉండొచ్చని అనంత శ్రీరామ్ మాటలను బట్టి అర్థమవుతోంది. కేవలం తన మార్క్ యాక్షన్ తోనే కాకుండా, క్లాసిక్ మ్యూజిక్ తో కూడా ప్రేక్షకులను సర్ప్రైజ్ చేయడానికి వంగా పక్కా ప్లాన్ తో ఉన్నారు. ఈ సినిమాకు హర్షవర్ధన్ రామేశ్వర్ మ్యూజిక్ అందిస్తున్నాడు. ?ఇక సినిమా షూటింగ్ ఇప్పటికే ఒక షెడ్యూల్ పూర్తి చేసుకుని, తదుపరి భారీ షెడ్యూల్ కోసం సిద్ధమవుతోంది. ప్రభాస్ కూడా తన లుక్ కోసం ప్రత్యేకంగా కష్టపడుతున్నారు. సందీప్ వంగా సినిమాల్లో విజువల్స్ చాలా నేచురల్ గా, 'రా'గా ఉంటాయి. 'స్పిరిట్' లో కూడా అదే స్టైల్ ను ఫాలో అవుతూ, సినిమాను గ్లోబల్ స్టాండర్డ్స్ లో రూపొందిస్తున్నారు. ?సాధారణంగా పోలీస్ సినిమాలు అంటే కొన్ని రొటీన్ సన్నివేశాలు ఉంటాయి. కానీ వంగా మార్క్ పోలీస్ ఎలా ఉంటాడో ఇప్పటికే ఫ్యాన్స్ ఊహించుకుంటున్నారు. "మీరు కోరుకున్నంత ఊచకోత సినిమాలో ఉంటుంది" అని అనంత శ్రీరామ్ చెప్పడం చూస్తుంటే, ప్రభాస్ లోని అగ్రెసివ్ యాంగిల్ ను వంగా పూర్తిస్థాయిలో వాడుకున్నట్లు కనిపిస్తోంది. యాక్షన్ బ్లాక్స్ లో వైలెన్స్ లెవెల్స్ 'యానిమల్' కంటే ఒక రేంజ్ లో ఉంటాయని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# బ్లాక్ బస్టర్ స్ట్రీక్‌కు బ్రేక్ పడబోతోందా?

అనామకుడైన ఒక కుర్రాడు హీరోగా నటించిన తొలి సినిమాతోనే వంద కోట్ల వసూళ్లు రాబట్టడమే అనూహ్యం. అలాంటిది ఆ హీరో తర్వాతి రెండు చిత్రాలు కూడా అదే స్థాయిలో విజయవంతం కావడం ఇంకా ఆశ్చర్యం. తమిళ కుర్రాడు ప్రదీప్ రంగనాథన్ ఈ ఘనతే సాధించాడు. జయం రవి హీరోగా 'కోమాలి' అనే సినిమాతో దర్శకుడిగా పరిచయం అయిన ప్రదీప్.. ఆ సినిమాతో ఓ మోస్తరు ఫలితాన్ని అందుకున్నాడు. కానీ తర్వాత తనే హీరోగా నటిస్తూ రూపొందించిన 'లవ్ టుడే' సినిమాతో ప్రదీప్ సెన్సేషన్ క్రియేట్ చేశాడు. దీంతో పాటు ప్రదీప్ నటించిన డ్రాగన్, డ్యూడ్ సినిమాలు కూడా వంద కోట్ల క్లబ్బులో అడుగు పెట్టి అతడికి యూత్‌లో మాంచి క్రేజ్ తెచ్చిపెట్టాయి. ఐతే ఈ టాలెంటెడ్ యాక్టర్ నటించిన కొత్త సినిమా 'ఎల్ఐకే' మాత్రం బాగా ఆలస్యం అయింది. అన్ని అడ్డంకులనూ అధిగమించి ఈ నెల 10న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. తాజాగా ట్రైలర్ కూడా లాంచ్ చేశారు. ఐతే ఇప్పటిదాకా 'ఎల్ఐకే' నుంచి రిలీజ్ చేసిన ప్రోమోలేవీ అంత గొప్పగా అనిపించలేదు. ట్రైలర్ కూడా ఎగ్జైటింగ్‌గా లేదు. ఇంకో 15 ఏళ్ల తర్వాత జరిగే కథతో ఈ సినిమాను తీర్చిదిద్దారు. టెక్నాలజీ గొప్పదా.. మనిషి హృదయం గొప్పదా అనే పాయింట్ మీద ఈ సినిమాను నడిపించారు. ప్రదీప్ తీసిన 'లవ్ టుడే'కు ఇది ఎక్స్‌టెన్షన్‌లాగా అనిపించింది కానీ.. అందులో ఉన్న ఎంటర్టైన్మెంట్ ఇందులో ఉంటుందా అన్నది సందేహంగానే ఉంది. దర్శకుడు విఘ్నేష్ శివన్‌కు ఓవర్ రేటెడ్ డైరెక్టర్ అనే పేరుంది. 'నానుమ్ రౌడీ దా' చిత్రంతో అతను భలేగా ఎంటర్టైన్ చేశాడు. కానీ దాని కంటే ముందు, తర్వాత తీసిన సినిమాలన్నీ తుస్సుమన్నాయి. అతను వన్ ఫిలిం వండర్ అనే ముద్ర పడింది. 'ఎల్ఐకే' ట్రైలర్ మీద కూడా మిక్స్డ్ రెస్పాన్స్ వస్తోంది. ఈ సినిమా సక్సెస్ అయితే ఆశ్చర్యపోవాలనే కామెంట్లు వినిపిస్తున్నాయి. ఆలస్యం వల్ల కూడా సినిమా మీద నెగెటివ్ ముద్ర పడింది. ఈ నేపథ్యంలో ప్రదీప్ బ్లాక్ బస్టర్ స్ట్రీక్ కొనసాగడం సందేహంగానే ఉంది.





# బిజినెస్ న్యూస్



## పొద్దుతిరుగుడు పువ్వు నూనె విక్రయాలు 10% తగ్గొచ్చు



ముంబయి: పశ్చిమాసియా ఉద్రికత్తల పరిణామాల ఫలితంగా మన దేశంలో శుద్ధి చేసిన (రిఫైన్డ్) పొద్దుతిరుగుడు పువ్వు (సన్‌ఫ్లవర్) నూనె విక్రయాల పరిమాణం ఈ ఆర్థిక సంవత్సరం (2026-27)లో 10% తగ్గే అవకాశం ఉందని క్రిసిల్ రేటింగ్స్ అంచనా వేసింది. సరఫరా అంతరాయాలకు తోడు, పెరుగుతున్న ధరల నేపథ్యంలో, చౌకైన ప్రత్యామ్నాయ నూనెల వైపు వినియోగదార్లు మారుతుండటంతో.. గిరాకీ తగ్గి విక్రయాల పరిమాణం తగ్గుతుందని పేర్కొంది. సంస్థ నివేదిక ప్రకారం.. మనదేశంలో వార్షిక వంట నూనె వినియోగం 25-26 మిలియన్ టన్నులు కాగా, శుద్ధి చేసిన పొద్దుతిరుగుడు పువ్వు నూనె వాటా ఇందులో 12-14 శాతంగా ఉంది. మనదేశానికి రష్యా, ఉక్రెయిన్, అర్జెంటైనా నుంచి ఈ నూనె ఎక్కువగా దిగుమతి అవుతోంది. పశ్చిమాసియా ఉద్రిక్తతలకు ముందు, ఈ ముడినూనె 12 నెలల సగటు దిగుమతి ధర టన్నుకు 1,275 డాలర్లు కాగా ప్రస్తుతం 1,420-1,440 డాలర్లకు పెరిగింది. డాలర్‌తో పోలిస్తే బలహీనపడుతున్న రూపాయి, అధిక రవాణా ఖర్చులు మన దేశంలో ముడి పొద్దుతిరుగుడు పువ్వు నూనె దిగుమతి వ్యయాన్ని మరింత పెంచుతున్నాయి. దీంతో నూనె ధరలు పెరిగాయి. దీంతో వినియోగదార్లు ప్రత్యామ్నాయాల వైపు చూస్తున్నారు. పొద్దుతిరుగుడు పువ్వు ముడి నూనె ధర పెరగడం వల్ల, శుద్ధి చేసిన పొద్దుతిరుగుడు పువ్వు నూనె చిల్లర ధరలు కూడా పెరిగాయి. 2026 జనవరిలో లీటరు రూ.150 ఉండగా, ప్రస్తుతం ఈ నూనె లీటరుకు రూ.170-175గా ఉంది. ప్రస్తుతం పొద్దుతిరుగుడు పువ్వు నూనెతో పోలిస్తే బియ్యపు తవుడు, సోయాబీన్ నూనెలు లీటరుకు రూ.10-20 తక్కువకే లభిస్తున్నందున, ఈ ప్రత్యామ్నాయాల వైపు కొందరు మొగ్గు చూపే అవకాశం కనిపిస్తోంది

## రూ.1.5 లక్షల కోట్లకు వీసీ పెట్టుబడులు



దిల్లీ: ప్రైవేట్ క్యాపిటల్ మార్కెట్లలో ప్రపంచవ్యాప్తంగా మందగమనం ఉన్నప్పటికీ, భారత్‌లో వెంచర్ క్యాపిటల్ (వీసీ) పెట్టుబడులు 2025లో 16 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.1.5 లక్షల కోట్ల)కు పెరిగాయి. ఇవి వరుసగా రెండో ఏడాదీ వృద్ధిని నమోదు చేశాయని అంతర్జాతీయ కన్సల్టెన్సీ సంస్థ బైన్ అండ్ కంపెనీ వెల్లడించింది. బైన్ అండ్ కంపెనీ, ఇండియన్ వెంచర్ అండ్ ఆల్టర్నేట్ క్యాపిటల్ అసోసియేషన్ (ఐవీసీఏ) సంయుక్తంగా 'ఇండియా వెంచర్ క్యాపిటల్ రిపోర్ట్ 2026'ను విడుదల చేశాయి. దీని ప్రకారం మొత్తం లావాదేవీలు ఏడాది ప్రాతిపదికన 18% పెరిగాయి. వివిధ దశల్లో జరిగిన మొత్తం లావాదేవీల సంఖ్య 1300 దాటాయి. ప్రపంచవ్యాప్తంగా స్థూల ఆర్థిక సవాళ్లు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, కఠినమైన నగదు లభ్యత పరిస్థితులు ఉన్నప్పటికీ ఈ వృద్ధి నమోదైంది. 50 మిలియన్ డాలర్ల కంటే తక్కువ విలువ కలిగిన లావాదేవీల్లో బలమైన వృద్ధి ఇందుకు దోహదపడింది. పెద్ద లావాదేవీలు కూడా వేగం పుంజుకున్నాయి. 250 మిలియన్ డాలర్ల కంటే ఎక్కువ విలువ కలిగిన లావాదేవీల సంఖ్య నాలుగు నుంచి రెట్టింపై 8కి చేరింది. అనవసర విస్తరణ కంటే.. వ్యాపార నాణ్యత, లాభదాయకతకు ప్రాధాన్యత ఇచ్చే కంపెనీలకే పెట్టుబడిదారులు మొగ్గుచూపారు. కన్జ్యూమర్ టెక్ ఫండింగ్ కొంత తగ్గినా, 2023తో పోలిస్తే ఏడాది ప్రాతిపదికన 25% వృద్ధి దీర్ఘకాలిక స్థిరత్వం కనిపించింది. ఫిన్‌టెక్ రంగం అద్భుత పనితీరుతో పెట్టుబడుల రికవరీలో కీలక పాత్ర పోషించింది. ఫిన్‌టెక్ లావాదేవీల విలువ ఏడాది ప్రాతిపదికన 2.22 రెట్లు పెరిగాయి. విలువలో చెల్లింపుల విభాగం అతిపెద్ద వాటా కలిగి ఉండగా, డిజిటల్ వినియోగం పెరగడం వల్ల 'వెల్త్‌టెక్' విభాగంలో లావాదేవీల విలువ అయిదు రెట్లు అధికమైంది. సాఫ్ట్‌వేర్, సాఫ్ట్‌వేర్ యాజ్ ఏ సర్వీస్‌లలో పెట్టుబడులు 1.5 రెట్లు పెరిగాయి. బ్యాంకింగ్, ఆరోగ్య సంరక్షణ రంగాల్లో కృత్రిమ మేధ (ఏఐ), జనరేటివ్ ఏఐ ఆధారిత బీ2బీ కంపెనీలు మంచి ఆదరణ దక్కించుకున్నాయి. 2023 తర్వాత భారత వీసీ వ్యవస్థ మళ్లీ వృద్ధి పథంలోకి వచ్చిందని, ఈ సారి స్పష్టమైన పరిణతి కనిపిస్తోందని బైన్ అండ్ కంపెనీ అసోసియేట్ పార్ట్‌నర్ ఆదిత్య మురళీధర్ తెలిపారు.

# మారియట్ వ్యూహంతో పీవీఆర్ ఐనాక్స్

ఉనికిని విస్తరించడమే లక్ష్యంగా పీవీఆర్ ఐనాక్స్ అడుగులు వేస్తోంది. ఇందుకోసం మారియట్ నమూనా వ్యూహాన్ని అనుసరించేందుకు సన్నాహాలు చేసుకుంటోంది. పెట్టుబడిదార్లు ప్రోపర్టీలకు నిధులు సమకూరిస్తే పీవీఆర్ ఐనాక్స్ కార్యకలాపాలను, సినిమాటిక్ అనుభవాన్ని నిర్వహిస్తుంది. ఇది ప్రపంచ వ్యాప్త హోటల్ చైన్‌ల విస్తరణ వ్యూహాలను పోలి ఉంది. ఈ కంపెనీ గ్వాలియర్, ఆగ్రాలలో ఈ నమూనాను ప్రయోగాత్మక ప్రాజెక్టుగా అమలు చేస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా విస్తరణ వ్యూహాల్లో, యాజమాన్యం లేకుండా విస్తరించడంలో ఆతిథ్య రంగం సాధించినంత నైపుణ్యం కొన్ని పరిశ్రమలకు మాత్రమే ఉంది. దశాబ్దాలుగా మారియట్ ఇంటర్నేషనల్, హయత్ హోటల్స్ కార్పొరేషన్, హిల్టన్ వరల్డ్‌వైడ్ వంటి సంస్థలు హోటళ్లను సొంతం చేసుకోవడం ద్వారా కాకుండా, వాటిని నిర్వహించడం ద్వారా తమ సామ్రాజ్యాలను నిర్మించుకున్నాయి. పెట్టుబడిదార్లు భవన నిర్మాణానికి నిధులు సమకూర్చగా, బ్రాండ్‌తో ఆయా సంస్థలు వినియోగదార్లకు మంచి అనుభవాన్ని అందిస్తున్నాయి. మనదేశంలో అతిపెద్ద మల్టీప్లెక్స్ చైన్ గత ఏడాదిగా ఈ వ్యూహాన్ని నిశ్శబ్దంగా రూపొందిస్తూ వస్తోంది. ఇప్పుడు టైర్-2, టైర్-3 నగరాల్లో వేగవంతమైన, దూకుడు విస్తరణ దశలోకి ప్రవేశిస్తోంది. పీవీఆర్ ఐనాక్స్ దేశంలో ఎగ్జిబిటర్ వ్యాపారంలో దశాబ్దాలుగా అత్యంత కీలకమైన మార్పునకు నాంది పలుకుతోంది. సినిమా అనుభవాన్ని అందించడంపై నియంత్రణను కాపాడుకుంటూనే, మన దేశంలో తక్కువ సేవలు పొందుతున్న మార్కెట్లలో వృద్ధిని సాధించే లక్ష్యంతో, ఫ్రాంచైజ్ ఓన్డ్, కంపెనీ ఆపరేటెడ్ (ఫోకో) నమూనాను అనుసరిస్తోంది. ఇప్పుడు దీన్ని మరింత విస్తరిస్తే పీవీఆర్ ఐనాక్స్ మారియట్ మూమెంట్ మంచి అవకాశాలను అందిస్తుంది. భాగస్వామి ప్రోపర్టీ, ఫిట్-అవుట్‌లపై పెట్టుబడి పెడతారు. పీవీఆర్ ఐనాక్స్ డిజైన్, టెక్నాలజీ, కార్యాచరణ నైపుణ్యాలు అందిస్తుంది. ఫీజు, రెవెన్యూ షేర్ పద్ధతిలో ఆదాయం సమకూర్చుకుంటుంది. ఇందులో సైన్-ఆన్ ఫీజు, డిజైన్ ఫీజు, టెక్నాలజీకి చెల్లింపులు వంటివి ఉంటాయి. ప్రోగ్రామింగ్, ప్రైసింగ్ స్ట్రాటెజీ, కస్టమర్ ఎక్స్‌పీరియన్స్, టెక్నాలజీ స్టాక్ వంటి వాటిపై పీవీఆర్ ఐనాక్స్‌కు నియంత్రణ ఉంటుంది. హోటల్ దిగ్గజాలు నిర్వహిస్తున్న మేనేజ్‌మెంట్ కాంట్రాక్ట్ నమూనాను ఇది పోలి ఉంటుంది. యజమాని క్యాపిటల్ సమకూర్చితే, బ్రాండ్ ప్రోపర్టీని నిర్వహిస్తుంది. ఇక్కడ కూడా ప్రోపర్టీని యజమాని అందిస్తే మిగతా టెక్నాలజీ, డిజైన్, కార్యకలాపాలు పీవీఆర్ ఐనాక్స్ తీసుకుని ఆదాయంలో వాటా తీసుకుంటుంది.



## బాబు జగ్జీవన్ రామ్ జన్మదిన మహోత్సవ కార్యక్రమంలో ఎంపీ,ఎమ్మెల్యే



**అదిలాబాద్ ఏప్రిల్ 05 (నేటి మన దేశమ్ ప్రతినిధి.** ఆదివారం రోజు పట్టణములో బాబు జగ్జీవన్ రామ్ జన్మదిన మహోత్సవ కార్యక్రమంలో ఎంపీ గోడం నగేష్ ,ఎమ్మెల్యే పాయల్ శంకర్ కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ, "మహానుభావులు ధైర్యం, త్యాగం,కష్టాలను ఎదుర్కొని గొప్పవారవుతారు.వారి జీవితంలో కనీసం 10 శాతం అయినా మనం అనుసరించగలిగితే సమాజంలో మార్పు తీసుకురాగలం" అని అన్నారు.స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి సమాజంలో ఉన్న కొన్ని సమస్యలు ఇంకా కొనసాగుతున్నాయని,వాటిపై మనం బహిరంగంగా చర్చించి పరిష్కార మార్గాలు కనుగొనాల్సిన అవసరం ఉందన్నారు.ఆదిలాబాద్‌లో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నామని, పరిశ్రమలు వస్తే ఉద్యోగ అవకాశాలు పెరిగి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవుతాయని చెప్పారు.సమాజంలో వర్గాల మధ్య విభేదాలు ఉంటే అభివృద్ధి సాధ్యం కాదని,అందరూ ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను అనుసరించి సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజాన్,మున్సిపల్ చైర్ పర్సన్ ప్రజాప్రతినిధులు,అధికారులు,పార్టీ నాయకులు,పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకం చేపట్టాలి.

**- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 05,( నేటి మనదేశమ్),** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకాన్ని వేగవంతం చేయడానికి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో సహకరించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు.శనివారం హైదరాబాదు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలాల వారీగా ఇప్పటికే అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారులకు (ఏఈఆర్ఓలు), బూత్ లెవెల్ అధికారులకు బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకంపై సమావేశాలు నిర్వహించినందున, ఎస్ఐఆర్ ప్రక్రియను మరింత వేగవంతం చేయడానికి రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకారం తీసుకోవాలని సూచించారు. ఇంకా సమావేశాలు జరగని ప్రాంతాల్లో వెంటనే సమావేశాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బూత్ లెవెల్ అధికారులు సంబంధిత యాప్‌పై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని, ఓటరు వివరాల మ్యాపింగ్ ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు . ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతి ఇప్పటికే 61.25 శాతానికి చేరుకుందని తెలిపారు. మిగిలిన పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయడానికి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని, ప్రతి మండలంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటూ ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం పెంచి బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకాన్ని త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా, ఖచ్చితత్వంతో సాగేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఎన్నికల సూపరింటెండెంట్ రంగ ప్రసాద్, సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్గిరి లో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి....



**మల్కాజ్‌గిరి,ఏప్రిల్ 5 నేటి మన దేశమ్ ప్రతినిధి )** దళిత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాలు మల్కాజ్‌గిరిలో ఘనంగా నిర్వహించారు. మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో చింతల్ బస్తీలోని విగ్రహం వద్ద నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి స్మరించుకున్నారు.అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, దళిత వర్గాల నాయకుల జయంతి ఉత్సవాలను నిర్వహించడం గర్వకారణమన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ను కలుసుకుని పలు అభివృద్ధి పనులపై వినతులు చేస్తున్నట్లు తెలిపారు.ఆర్‌కే పురం ఫ్లైఓవర్, అదనపు రోడ్లు, రైల్వే ప్రాజెక్టులు, గౌతమ్‌నగర్‌లో 5 ఎంఎల్డీ రిజర్వాయర్ నిర్మాణం వంటి పనులను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. చెరువుల పరిరక్షణ, లైబ్రరీలు, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ల కోసం స్థలాల కొరతపై ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల వినియోగంలో లోపాలు ఉన్నాయని, దళిత వాడల్లో అభివృద్ధి పనులు పెరగాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా కులాంతర వివాహాలు చేసుకున్న ఆరుగురు దంపతులకు రూ.2.50 లక్షల విలువైన ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్లు అందజేశారు. దళిత వర్గాలకు విశేష సేవలు చేసిన 40 మందికి "దళిత రత్న" అవార్డులను ప్రదానం చేశారు.కార్యక్రమంలో ఫైజాన్ అహ్మద్, సంచిత్ గంగ్వార్, వినోద్, రవికుమార్, ఆకుల రాజేందర్, బంగునూరి శ్రీనివాస్ రెడ్డి, బొమ్మలపల్లి నరసింహులు యాదవ్, భీమిలి జైపాల్ రెడ్డి, బిట్ల వెంకటేష్, రామచందర్, లక్ష్మణ్, రాములు, జగదీష్ గౌడ్, మురుగేష్, ఆకుల నర్సింగరావు, రాజ్యలక్ష్మి, శ్రావణ్, బొద్దం పరశురాం రెడ్డి, రావుల అంజయ్య, కరంచంద్, జీకే హనుమంతరావు, మేకల రాము యాదవ్, చిన్న యాదవ్, ప్రభాకర్ గౌడ్, అమీన?ద్దీన్, భాగ్యానంద్, సత్యనారాయణ, రమేష్, శివగౌడ్, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, రాజు, సురేష్, సాయి గౌడ్, శరణగిరి, ఉపేందర్, సతీష్, భాస్కర్ రెడ్డి, బిక్షపతి, లక్ష్మి ఆనంద్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఘనంగా బాబు జాగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**అదిలాబాద్ ఏప్రిల్ 05 (నేటి మన దేశమ్ ప్రతినిధి.** మాజీ ఉప ప్రధాని,బాబు జగజ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎస్టీయూ భవన్ లో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి కార్యక్రమానికి ఎంపీ గోడం నగేష్ , స్థానిక ఎమ్మెల్యే పాయల శంకర్, ఎస్పీ అఖిల్ మహాజన్, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూషలతో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,సామాన్య కుటుంబంలో జన్మించిన జగజ్జీవన్ రామ్,దేశంలోనే అత్యధిక కాలం పార్లమెంటేరియన్‌గా ఉండి రక్షణ,కార్మిక,వ్యవసాయ శాఖల మంత్రిగా,ఉప ప్రధానిగా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.అంతకుముందు స్థానిక ఎస్సీ సంక్షేమ శాఖ కార్యాలయ ఆవరణలో బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి సందర్భంగా చిత్రపటానికి, జగ్జీవన్ రామ్,అంబేద్కర్,పూలే దంపతుల విగ్రహాలకు,జగ్జీవన్ రామ్ కూడలి లోని విగ్రహం వద్ద కలెక్టర్,ఎస్పీ ,ఎంపీ,ఎమ్మెల్యే,మున్సిపల్ చైర్ పర్సన్,జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ అధికారి సునీత కుమారి,ఈడి మనోహర్,డిహెమ్హెచ్ఓ నరేందర్ రాథోడ్,రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్,డివైఎస్ఓ శ్రీనివాస్,ఇతర అధికారులు,సిబ్బంది,వివిధ కుల సంఘాల నాయకులు,ప్రజలు,ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన బాబూ జగ్జీవన్ రామ్

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**



**కరీంనగర్, ఏప్రిల్ 05: నేటి మన దేశమ్ ప్రతినిధి** భారత రాజకీయ చరిత్రలో సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహోన్నత నాయకుడు, దళిత జాతి రత్నం బాబూ జగ్జీవన్ రామ్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. కేంద్రంలో 29 ఏళ్లపాటు మంత్రిగా కొనసాగిన బాబూ జగ్జీవన్ రామ్ దేశ సేవే పరమ ధర్మంగా భావించి ఆచరించి చూపారని తెలిపారు.బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం కరీంనగర్ లోని మంచిర్యాల చౌరస్తా వద్దనున్న ఆయన విగ్రహానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావుతోపాటు పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు. అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు.చిన్నప్పటి నుండి కుల వివక్షను ఎదుర్కొని పోరాడిన నాయకుడు జగ్జీవన్ రాం. అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని చివరిదాకా అంకితం చేసిన నాయకుడు. 1.కష్టాలను జయించి ఎదగాలి. 2.సమాజంలోని బలహీన వర్గాల కోసం నిలబడాలి. 3.దేశ సేవే మన పరమ ధర్మం అనే మూడు నినాదాలను పుణికి పుచ్చుకుని జీవితాంతం వాటి కోసం పాటుపడిన నాయకుడు జగ్జీవన్ రామ్" అని పేర్కొన్నారు.స్వతంత్ర భారతదేశంలో తొలి ఎన్నికలు జరిగిన 1952 నుంచి ఆయన చనిపోయే 1986 వరకూ పార్లమెంట్ సభ్యుడిగా కొనసాగిన జగ్జీవన్ రామ్ కేంద్రంలో 29 ఏళ్లపాటు మంత్రిగా సేవలందించారని గుర్తు చేసుకున్నారు.

## బాబు జగజీవిన్ రావు జయంతి సందర్బంగా ఘన నివాళులు:కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ



**సిద్దిపేట ఏప్రిల్ 05 నేటి మనదేశమ్ ప్రతినిధి** : సిద్దిపేట పట్టణం లో బ్లాక్ ఆఫీస్ చౌరస్తా లో ఉన్న మాజీ ఉప ప్రధాని గౌ బాబు జగజీవన్ రావు జయంతి సందర్భంగా పూల మాలలు వేస్తూ వ ఇంచార్జి హరికృష్ణ నివాళులు అర్పిస్తూ..ఆ తర్వాత వేలేఖరుల తో మాట్లాడుతూమాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్ జయంతి – – ఆయన సేవలు, గొప్పతనం భారతదేశ రాజకీయ చరిత్రలో సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానేతల్లో మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్ ఒకరు. అణగారిన వర్గాల అభ్యున్నతి, సమానత్వం, ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 5న ఆయన జయంతిని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తూ ఆయన సేవలను స్మరించుకుంటారు.బాబు జగజీవన్ రామ్ 1908 ఏప్రిల్ 5న బీహార్ రాష్ట్రంలోని చంద్వా గ్రామంలో జన్మించారు. చిన్ననాటి నుంచే సామాజిక అసమానతలను ఎదుర్కొన్న ఆయన విద్య ద్వారానే సమాజంలో మార్పు తీసుకురావాలని నిర్ణయించుకున్నారు. చదువులో ప్రతిభ కనబరిచిన ఆయన విద్యార్థి దశలోనే సామాజిక ఉద్యమాల్లో పాల్గొన్నారు.స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ ప్రభావంతో పాల్గొన్న బాబు జగజీవన్ రామ్ గారు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు.ఆయన రాజకీయ జీవితంలో అనేక కీలక బాధ్యతలు నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వంలో కార్మిక శాఖ, రైల్వే శాఖ, వ్యవసాయ శాఖ, రక్షణ శాఖ వంటి ముఖ్యమైన మంత్రిత్వ శాఖలను నిర్వహించారు. ప్రజల సంక్షేమం, రైతుల అభివృద్ధి, కార్మికుల హక్కుల కోసం అనేక సంస్కరణలు చేపట్టారు.రక్షణ మంత్రిగా పనిచేసిన సమయంలో జరిగిన 1971 ఇండో–పాక్ యుద్ధం లో భారతదేశ విజయంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఈ యుద్ధం తర్వాత బంగ్లాదేశ్ దేశం ఏర్పడటంతో భారతదేశం అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్ట పెరిగింది.1977లో మొరార్జీ దేశాయ్ ప్రభుత్వంలో బాబు జగజీవన్ రామ్ భారతదేశ ఉప ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. ఉప ప్రధానిగా ఆయన దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం అనేక నిర్ణయాలు తీసుకున్నారు.బాబు జగజీవన్ రామ్ ముఖ్యంగా అణగారిన వర్గాల అభివృద్ధికి జీవితాంతం కృషి చేశారు. దళితుల హక్కులు, విద్య, ఉద్యోగ అవకాశాల పెంపు కోసం పోరాడారు. సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి భారతదేశానికి ఆదర్శంగా నిలిచింది.అన్నారు దాదాపు ఐదు దశాబ్దాల పాటు రాజకీయాల్లో కొనసాగి ప్రజలకు సేవ చేసిన ఆయన భారత రాజకీయ చరిత్రలో అత్యంత అనుభవజ్ఞుడైన నాయకుల్లో ఒకరిగా నిలిచారు. నిజాయితీ, నిబద్ధత, ప్రజల పట్ల అంకితభావం ఆయన ప్రత్యేకత.అని అన్నారు 1986 జూలై 6న బాబు జగజీవన్ రామ్ కన్నుమూశారు. అయినప్పటికీ ఆయన ఆశయాలు, సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిస్థాయాన్నారు మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్ అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారు. సమాన సమాజ నిర్మాణం కోసం ఆయన చూపిన మార్గం నేటి తరానికి ఆదర్శం ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి,కలీముద్దీన్ అహ్మద్,మార్క సతీష్,దాస అంజన్న,డీసీసీ మహిళ అధ్యక్షులు ముద్దం లక్ష్మి,పూజల గోపిక్రిష్ణ,అర్బన్ అధ్యక్షులు బిక్షపతి,ఎర్ర మహేందర్ వాహబ్,గాయశుద్దీన్,రషద్,అక్బర్,,విజయ్,అజమాత,చిన్న కోడూరు ఖఎఎ వైస్ చైర్మన్ వంశీ,వెంకటేశ్వరా ఆలయ డైరెక్టర్ ఉప్పెరెట్ల సంతోష,జనార్దన్ రెడ్డి,బూర్గుపల్లి సర్పంచ్ బాలయ్య,రాకేష్,రజని,సన తదితరులు పాల్గొన్నారు..

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో బోరంచు శ్రీకాంత్ రెడ్డి



**అదిలాబాద్ ఏప్రిల్ 05 (నేటి మన దేశమ్ ప్రతినిధి.** జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం కింద నిర్వహిస్తున్న ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం మావల గ్రామంలో నేడు ప్రారంభమైంది.ఈ కార్యక్రమంలో వెటర్నరీ డిపార్ట్మెంట్ జేడీఏ రామారావు తో కలిసి తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా ఉండేందుకు ఉచితంగా టీకాలు ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పశువుల ఆరోగ్యం రైతుల ఆర్థిక స్థితికి ఎంతో ముఖ్యమని తెలిపారు.పశు సంపదను రక్షించేందుకు ప్రభుత్వం చేపడుతున్న ఈ టీకాల కార్యక్రమాన్ని రైతులు,పశుపోషకులు ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పశువైద్య అధికారులు డా దూద్ రామ్ రాథోడ్,మావల సర్పంచ్ ధర్మపురి చంద్రశేఖర్,ఉప సర్పంచ్ కొత్తపల్లి స్వప్న అడేళ్లు,సిబ్బంది,స్థానిక నాయకులు,రైతులు మరియు పశుపోషకులు పాల్గొన్నారు.

## మేయర్ క్యాంప్ కార్యాలయం ప్రారంభించిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్




**కరీంనగర్, ఏప్రిల్ 05: నేటి మన దేశమ్ ప్రతినిధి** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదివారం కరీంనగర్ లోని తీగల గుట్టపల్లి లో మేయర్ కొలగాని శ్రీనివాస్ ఏర్పాటు చేసిన మేయర్ క్యాంప్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బిజెపి కార్యకర్తలు నాయకులు కేంద్రమంత్రి గజమాలతో సత్కరించారు. క్యాంప్ కార్యాలయాన్ని ప్రారంభోత్సవం సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగా కి ష్ణారెడ్డి, ఇప్పటి మేయర్ సునీల్ రావు తో పాటు బిజెపి కార్పొరేటర్లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## షాలోమ్ చర్చ్‌లో ఘనంగా ఈస్టర్ వేడుకలు



**హుజూర్ నగర్ ఏప్రిల్ 5 నేటి మన దేశమ్ ప్రతినిధి )** ఈస్టర్ పండుగను పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలో శ్రీనగర్ కాలనీ నందు షాలోమ్ చర్చ్‌లో ఆదివారం సంఘ కాపరి రెవరెండ్ జి.జ .కాంతారావు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారుఅనంతరం ఈస్టర్ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖఅతిథిగా మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్,18వ వార్డు కౌన్సిలర్ జక్కుల మల్లయ్య,19వ వార్డు కౌన్సిలర్ వల్లపుదాసు కృష్ణ గౌడ్ హాజరై ఆరాధనలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రాంతంలోని మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి,వేగంగా పూర్తి చేసేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు అనంతరం, నాయకులు క్రైస్తవ భక్తులకు ఈస్టర్ శు భాకాంక్షలు తెలియజేస్తూ,ప్రేమ,శాంతి,సేవా భావం ప్రతి ఒక్కరి జీవితం ప్రేమ,శాంతి,ఐక్యత పెంపొందించుకోవాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో షాలోమ్ సంఘ సెక్రటరీ డాక్టర్ పి. డానియల్,ట్రెజరర్ ఎన్. స్వాతి రాజ్ కుమార్,సుమలత, విజయలక్ష్మి,ధారా విములమ్మ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ గేమింగ్‌కు బానిసై చైన్?స్నాచింగ్.. ఎట్టకేలకు పట్టుబడ్డ యువకుడు



**కామారెడ్డి,ఏప్రిల్ 05.(నేటి మనదేశమ్ ప్రతినిధి)** ఆన్?లైన్? గేమింగ్?కు అలవాటు పడిన యువత నేరాల బాట పడుతున్నారు. గేమ్?లలో డబ్బులు పోగొట్టుకున్న యువకులు అప్పులపాలై వక్రమార్గంలో డబ్బులు సంపాదించే మార్గాలు వెతుకుతున్నారు. ఈ క్రమంలో ఆన్?లైన్? గేమ్?లకు అప్పులపాలై ఓ యువకుడు ఎల్లారెడ్డిలో గొలుసు చోరీలకు పాల్పడ్డాడు. రెండు రోజుల క్రితం చేసిన గొలుసు చోరీ కేసులో పోలీసులకు చిక్కి కటకటాల పాలయ్యాడు. ఈ మేరకు ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్ రావు మీడియాకు వివరాలు వెల్లడించారు.ఈనెల 2న తాడ్వాయి మండలం ఎండ్రియాల్ గ్రామంలో ఉదయం ఇంటిముందు పనులు చేసుకుంటున్న బాణాల అనసూయ అనే మహిళ మెడలో నుంచి ముఖానికి మాస్క్ ధరించిన దుండగుడు మూడు తులాల పుస్తెల తాడును చోరీ చేశాడు. దీనిపై ఫిర్యాదు అందుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఎస్పీ ఆదేశాలతో మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సీసీ కెమెరాల ద్వారా విచారణ చేపట్టారు. పోలీసుల విచారణలో చోరీకి పాల్పడిన వ్యక్తి అదే గ్రామానికి చెందిన బాణాల తిరుపతి రెడ్డిగా గుర్తించారు.బస్టాండ్? వద్ద తిరుగుతుండగా కృష్ణాజీవాడి గ్రామ బస్టాండ్? వద్ద ఆదివారం తిరుపతిరెడ్డిని పోలీసులు పట్టుకున్నారు. అతన్ని విచారించగా జల్సాలకు అలవాటు పడిన తిరుపతి రెడ్డి ఆన్?లైన్? గేమింగ్ ద్వారా అప్పుల పాలైనట్టుగా తేలింది. పక్కా పథకం ప్రకారం గొలుసు చోరీకి పాల్పడటానికి నిర్ణయించుకుని చోరీకి పాల్పడ్డాడు. అతడిని అరెస్ట్ చేసి 3 తులాల పుస్తెల తాడు, కత్తి, ముఖానికి ధరించిన స్కార్ఫ్, దుస్తులు స్వాధీనం చేసుకున్నట్టు డీఎస్పీ తెలిపారు. సమావేశంలో సదాశివనగర్ సీఐ సంతోష్ కుమార్, తాడ్వాయి ఎస్సై నరేష్ పాల్గొన్నారు.

# కామారెడ్డి విద్యార్థిని రాష్ట్ర స్థాయిలో విజయం

**అభినందించిన ఉపాధ్యాయులు**




**కామారెడ్డి,ఏప్రిల్ 05.(నేటి మనదేశమ్ ప్రతినిధి)**కామారెడ్డి పట్టణంలోని అక్షర ఉన్నత పాఠశాలలో 4 వ చదువుతున్న డి. సాన్వికా గ్రాండ్ ఒలింపియాడ్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిందని ఉపాధ్యాయులు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో మూడవ ర్యాంక్ సాధించిందనీ, తన తరగతిలో ప్రథమ స్థానం పొందడంతో పాటు రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా విశిష్ట ప్రతిభ చూపి ఈ విజయాన్ని అందుకుంది.సాన్వికా సాధించిన ఈ విజయం ఆమె కృషి, పట్టుదల అంకితభావానికి నిదర్శనం అని పాఠశాల నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు ఆమెను అభినందించారు.

# సమాజ వికృతులకు మానసిక నిపుణులే పరిష్కారం:

**మెడ్చల్ జిల్లా అధ్యక్షుడు రాజ్ ఆచార్య అభిప్రాయం**




**నేరెడ్ మెట్ ఏప్రిల్ 5 నేటి మన దేశమ్ ప్రతినిధి )**సమాజంలో రోజురోజుకు పెరుగుతున్న అసాంఘిక చర్యలు, ఆత్మహత్యల ప్రవర్తనలు, వివాహేతర సంబంధాలు, కుటుంబ హత్యలు వంటి ఘటనలు ఆందోళనకర స్థాయికి చేరుకున్నాయని తెలంగాణ మానసిక నిపుణుల సంఘం మెడ్చల్ జిల్లా అధ్యక్షుడు రాజ్ ఆచార్య తెలిపారు. అధిక ఆశలు, కోరికలు, మానసిక ఒత్తిడుల వల్లనే ఇటువంటి ఘటనలు పెరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.ప్రజలలో భద్రతాభావం క్షీణిస్తోందని, ముఖ్యంగా పిల్లలు, విద్యార్థుల రక్షణపై తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని అన్నారు. సమాజంలో పెరుగుతున్న నేరాలు, అవినీతి కారణంగా సాధారణ ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు.ఈ సమస్యల మూలాలను గుర్తించి పరిష్కారం చూపడంలో మానసిక నిపుణుల పాత్ర అత్యంత ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. వివిధ రంగాల్లో మానసిక నిపుణుల సేవలను వినియోగించుకుంటే సమాజంలో స్థిరత్వం సాధ్యమవుతుందని తెలిపారు.ఉన్నత న్యాయస్థానాలు, సుప్రీంకోర్టు సూచనలు ఉన్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మానసిక నిపుణుల సేవల వినియోగంపై సరైన అవగాహన కల్పించలేకపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు, ప్రభుత్వాలు కలిసి మానసిక సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# మహనీయుల ఆశయాలను ఆచరణలో పెట్టాలి.

**- జిల్లా కలెక్టర్ అంకిత్.**



**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 5 నేటి మన దేశమ్ ప్రతినిధి )**జిల్లాలో డా. బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్, భద్రాద్రి కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి, డా. బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డా. బాబూ జగ్జీవన్ రామ్ దేశ రాజకీయాల్లో సుదీర్ఘకాలం విశిష్ట సేవలు అందించి, సామాజిక న్యాయ సాధనకు కృషి చేసిన మహానేత అని కొనియాడారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొంటూ, ఉన్నత స్థాయికి ఎదగాలంటే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వంలో అనేక శాఖలకు మంత్రిగా సేవలందించడమే కాకుండా దేశ ఉప ప్రధానిగా కూడా సమర్థవంతంగా పనిచేసి ప్రజాసేవకు అంకితభావంతో నిలిచారని తెలిపారు.మహనీయుల ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజంలో వివక్ష లేకుండా సమానత్వంతో ముందుకు సాగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ వేణు గోపాల్, కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సీపీఐ నాయకులు సాబీర్ పాషా, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఎం. శ్రీలత, జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ దాసరి శ్రీనివాస్, కో-కన్వీనర్లు చదలవాడ సూరి, కూసపాటి శ్రీనివాస్, మంద హనుమంతు, మద్దెల సూరి తదితరులు, శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం సభను విజయవంతం చెయ్యాలి.

**-శ్రేణులకు నేతల దిశా నిర్దేశం**




**ఆదిలాబాద్ ఏప్రిల్ 05 (నేటి మన దేశమ్ ప్రతినిధి.**సోమవారం బజార్ హత్నూర్ మండలం పిప్రి లో నిర్వహించే సీఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చెయ్యాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణా రావు కోరారు.ఆదివారం పట్టణంలోని కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం ప్రజా సేవభవన్ లో నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలతో సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు.సభ విజయవంతం నేపథ్యంలో శ్రేణులకు దిశ నిర్దేశం చేసారు.సభకు నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.సంక్షేమం, అభివృద్ధి జోడెదుల్లా పనిచేసేలా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు.ప్రజా పాలన సాగిస్తూ ప్రజాభిమానం చూరగొంటున్నారని అన్నారు.అటు ఆదిలాబాద్ అభివృద్ధి కి సీఎం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ కంది శ్రీనివాస రెడ్డి అన్నారు.ప్రజలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చెయ్యాలని కోరారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష ,ఆత్మ చైర్మన్ సంతోష్ రావు,లోక ప్రవీణ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు మహబూబ్ అలీ,జీషాన్ అలీ,ఇజ్జగిరి సంజయ్,రాషీద్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కన్నవారిని క్షోభకు గురి చేస్తే.. జీతంలో కోత

**అసెంబ్లీలో బిల్లును ఆమోదించిన ప్రభుత్వం.**
**వయోవృద్ధుల కమిషన్ ఏర్పాటు**
**వృద్ధ తల్లి దండ్రులకు ఊరట**



**జగిత్యాల, ఏప్రిల్ 05(నేటి మన దేశమ్ ప్రతినిధి):**:ఉమ్మడి జిల్లాలో కన్న వారిని క్షోభ పెడుతున్న కొడుకులు, కోడళ్ళు, కూతుర్ల, వారసులపై ఫిర్యాదులు అధికంగా ఉంటున్నాయి. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం లోని ఓ గ్రామానికి చెందిన తమ ఆస్తులను బలవంతంగా స్వాదీనం చేసుకొని కొట్టుతూ ఇంట్లోంచి కొడుకు గెంటి వేశాడని, తన కొడుకు తో ప్రాణ భయం ఉందని జిల్లా సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ సాయం తో వృద్ధ తల్లి దండ్రులు ఎస్పీని ఆశ్రయించగా సంబందించిన వెల్గటూర్ పోలీసులు కొడుకు పై కేసు నమోదు చేశారు. లిధర్మపురి పుణ్య క్షేత్రం కు వెళ్లుదామని నిజామాబాదు జిల్లా కేంద్రం కు చెందిన వృద్ధ తండ్రిని ఆయన కొడుకు జగిత్యాల బస్ స్టాండు లో విడిచి వెళ్లగా సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆశ్రయమిచ్చి మరుసటి రోజు నిజామాబాదు వెళ్లి ఆ కొడుకు, కోడలుకు కౌన్సిలింగ్ ఇచ్చి అప్పగించి వచ్చారు. లిపెద్దపల్లి జిల్లా కేంద్రానికి చెందిన వృద్ధ తండ్రిని అతని ఆస్తులను పట్టా చేయించుకున్న కూతురు, అల్లుడు పోషించక ఇంట్లోంచి గెంటి వేయగా ఆర్డీవోను ఆశ్రయించగా తగు చర్యలు తీసుకున్నారు. సిరిసిల్ల జిల్లాలోని ఒక గ్రామానికి చెందిన తల్లి దండ్రులను కొడుకు ఇంట్లోంచి గెంటి వేయగా సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ సాయంతో ఆర్డీవో కు ఫిర్యాదు చేయగా కొడుకు, కోడలు కు నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకున్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రం కు చెందిన వృద్ధ తండ్రి ని మాయ మాటలతో మోసపుచ్చి ఆస్తులన్నీ కొడుకులు తమ పేరిట రిజిస్ట్రేషన్ చేయించు కొని పోషించడం లేదని జిల్లా కలెక్టర్ కు ప్రజా వాణి లో ఫిర్యాదు చేయగా తగు చర్యలు తీసుకోవాలని ఆర్డీవో ను ఆదేశించారు.లి జగిత్యాల : ఉమ్మడి జిల్లా లో నిత్యం ఇలాంటి తల్లి దండ్రుల నిరాధరణ సంఘటనలు ఎన్నో వెలుగు చూస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో 284 నిరాధరణ కేసులు ఆర్డీవోలకు అందగా, అందులో 192 కేసులు పరిష్కారం కాగా ఇంకా 92 కేసులు విచారణ దశ లో ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా నిరాధరణకు గురవుతున్న తల్లి దండ్రుల పరిస్థితులను గమనించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్పందించిన నేపథ్యంలో తల్లి దండ్రులను నిరాధరణకు గురి చేస్తే ప్రభుత్వం ఊరుకోదని కఠిన చర్యలు తీసుకుంటామని ఇటీవల జనవరి మాసం లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన వృద్ధుల డే కేర్ సెంటర్లను ప్రారంభించిన సందర్బంగా వృద్ధ తల్లిదండ్రులను నిరాధరణకు గురి చేస్తున్న ఉద్యోగుల, ప్రజాప్రతినిధుల వేతనాల నుంచి 15 శాతం కోతకు త్వరలో చట్టం తెస్తానని ప్రకటించారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీ లో తెలంగాణ ఉద్యోగుల తల్లిదండ్రుల పోషణ, జవాబుదారీ తనం, పర్యవేక్షణ చట్టం -2026 ఆ మోధించింది. ఈ చట్టం అమలు కు ఒక ప్రధాన కమిషనర్, ఇద్దరు కమిషనర్ల తో వయో వృద్ధుల కమిషన్ ఏర్పాటు చేయనుంది. ఈ బిల్లులో తల్లి దండ్రుల ను పట్టించుకోకుండా వదలి వేసే ఉద్యోగుల వేతనాల్లో నుంచి గరిష్ఠంగా రూ. 10 వేల మేరకు కోత విధించి తల్లి దండ్రుల పోషణ నిమిత్తం వారి బ్యాంకు ఖాతా ల్లో జమ చేస్తారు. ఇది కేవలం ప్రభుత్వ ఉద్యోగులకే కాకుండా ప్రభుత్వ రంగ కార్పొరేషన్లు, పంచాయతీ రాజ్, మున్సిపల్ శాఖల్లో పని చేసే అధికారులు,ఉద్యోగులు, సిబ్బందికి కూడా వర్తిస్తుంది. నిరాధరణకు గురవుతున్న తల్లి దండ్రులు సంబందించిన జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లయితే పరిష్కరించి ఆ ఉద్యోగుల జీతాల్లోంచి 15,శాతం డబ్బులు తల్లి దండ్రుల ఖాతాలో జమకు ఉత్తర్వులు జారీ చేస్తారు.

**చట్టపరమైన చర్యలు అత్యవసరమే**

**హరి అశోక్ కుమార్, న్యాయ వాది, జిల్లా అధ్యక్షులు, సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్, జగిత్యాల జిల్లా**




జిల్లాలో చాలా చోట్ల తల్లి దండ్రులు తమ కన్న వారి చేతిలో నిరాధరణ కు గురవ్వుతూ మా సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ ను ఆశ్రయిస్తున్నారు. వయో వృద్ధుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం తీసుకోచ్చిన తల్లి దండ్రులు, వయో వృద్ధుల రక్షణ, పోషణ చట్టం కు తోడుగా తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగుల తల్లి దండ్రుల పోషణ, జవాబు దారీ తనం, పర్యవేక్షణ చట్టం - 2026 బిల్లును అసెంబ్లీ లో ప్రవేశ పెట్టడం వృద్ధులకు ఊరట నిచ్చేలా ఉంది.ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, సంక్షేమ మంత్రి అడ్లూరి లక్షణ్ కుమార్ కు కృతజ్ఞతలు.అయితే ఈ చట్టాల్లో శిక్షలు, జరిమానాలు పెంచుతూ, ట్రిబ్యునల్ అధికారులైన ఆర్డీవోల తీర్పు లు బేఖాతర్ చేస్తున్న కొడుకులు, కూతుర్లు, వారసులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ తరపున కోరుతున్నాము.వయో వృద్ధుల కమిషన్ లో కమిషనర్ల పోస్టు ల్లో మా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పోతు నర్సింహా రావుకు అవకాశం ఇవ్వాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని కోరుతున్నాము.

# కెసిఆర్ క్యాంప్ ఆఫీస్ పై కాంగ్రెస్ గుండాల దాడిని తీవ్రంగా ఖండించిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు



**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 5 నేటి మన దేశమ్ ప్రతినిధి )**గజ్వేల్ నియోజకవర్గం లోని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారికి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పై కాంగ్రెస్ గుండాలు తీవ్రమైన దాడి చేసి అద్దాలు ఫర్నిచర్ ధ్వంసం చేయడాన్ని ఆత్మకూరు ఎం మండల బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండించారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూ.... గత రెండున్నర సంవత్సరాలలో అభివృద్ధి, ఇచ్చిన హామీలు మరిచి కెసిఆర్ కుటుంబం పై మరియు పార్టీ ఆఫీసులపై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడం మంచి పద్ధతి కాదు 14ఏండ్లు సుదీర్ఘ పోరాటం చేసి కెసిఆర్ గారు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు కాబట్టి ఇవాళ తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అయ్యిండు అదే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అయితే ఈ రేవంత్ రెడ్డి ని ఎవడు దేకపోతుండే..రేవంత్ రెడ్డి ఇప్పటికైనా ప్రతి ఒక్క ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కెసిఆర్ ఫోటో పెట్టి దండం పెట్టుకోవాల్సిందిగా హితవు పలికారు... పరిపాలన చేతకాక తెలంగాణ ప్రజలను,సమస్యలను, అభివృద్ధిని గాలికి వదిలేసి ఇచ్చిన హామీలను నెరవేర్చే దమ్ము లేక కేవలం కేసీఆర్ కుటుంబం పై మరియు బిఆర్ఎస్ పార్టీ పై అక్కసు తో కాలయాపన చేయడం ఈ రేవంత్ రెడ్డి చేతకానితనానికి నిదర్శనం..... 1969లో తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించిన కాంగ్రెస్ హయాంలో ఎంతోమంది విద్యార్థులు నిర్దాక్షిణ్యంగా బలయ్యారు... అదే కేసీఆర్ గారు 14 ఏళ్లు శాంతియుతంగా పోరాటం చేసి కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడు అని నినదించి తెలంగాణ సాధించారు.... తస్మాత్ జాగ్రత్త కాంగ్రెస్ గుండాల్లారా.. బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ లపై దాడి చేయడం కార్యకర్తలను కేసులతో ఇబ్బంది పెట్టడం లాంటివి చేస్తే మాత్రం ఎట్టి పరిస్థితుల్లో ఊరుకునే ప్రసక్తి లేదు.... ఇక రెండేళ్లు మాత్రమే మీ ఆటలు తర్వాత 30 సంవత్సరాల వరకు కాంగ్రెస్ అడ్రస్ గల్లంతవుతుందనే అక్కసుతో.... ఉన్న మీకు కెసిఆర్ క్యాంప్ ఆఫీసులో ఆయన ఫోటో ఉంటే వచ్చిన నొప్పి ఏంటి అని తీవ్రంగా ధ్వజమెత్తారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, జిల్లా నాయకులు కోరే బిక్షపతి, శ్రీనివాస్ రెడ్డి, లోడి శ్రీనివాస్ గౌడ్, రంగ సత్యనారాయణ గౌడ్, నాతి రాజు గౌడ్, గట్టు శంకర్, వార్డు మెంబర్ విశాల్, కోరే బీరప్ప, మజ్జిగ రాంబాబు,బూడిద వెంకన్న, లోడి మధు, కదిరే దశరథ,కొమ్మరాజుల శ్రీను, పంజాల రాజు,మల్ల క్రాంతి నాతి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# బాసరలో ద్వాదశ జ్యోతిర్లింగ మందిర మాసోత్సవాలు ఘనంగా పూజలు, హోమాలు, నృత్య కళార్చనకు ఏర్పాట్లు





**మల్కాజిగిరి,ఏప్రిల్ 5 నేటి మన దేశమ్ ప్రతినిధి )**శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో బాసరలోని మహా సరస్వతి దేవాలయ సమీపంలో ఉన్న శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమంలో ద్వాదశ జ్యోతిర్లింగ మందిర మాసోత్సవాలు ఈ నెల 12న ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు, అన్నదానం కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు నిర్మల అంబికానాథ శర్మ--సంధ్య దంపతులు తెలిపారు.ఉత్సవాల సందర్భంగా కలశస్థాపన, విఘ్నేశ్వర పూజ, శ్రీ మహాగణపతి, శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారికి మహా రుద్రాభిషేకం నిర్వహించనున్నారు. అలాగే భస్మార్చన, పుష్పార్చన, బిల్వార్చనతో పాటు గణపతి, నవగ్రహ, సరస్వతి, మేధా దక్షిణామూర్తి, రుద్ర హోమాలు, గోపూజ కార్యక్రమాలు జరుగనున్నాయి.సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా హైదరాబాద్‌కు చెందిన నేరేడ్మెట్ కాకతీయ నగర్ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ మాడుగుల బాలకృష్ణ శర్మ--పావని దంపతులకు ఉత్తమ ఆధ్యాత్మిక ధార్మిక సేవా పురస్కారం, సంస్కృతి నృత్యాలయ వ్యవస్థాపక అధ్యక్షులు, నాట్య గురువు సంస్కృతి ముదల్కర్‌కు ఉత్తమ ఆధ్యాత్మిక సాంస్కృతిక నాట్య సేవా పురస్కారం ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. అనంతరం వారి శిష్యబృందం నృత్య కళార్చనతో భక్తులను ఆకట్టుకోనుంది.ఈ విశేష పూజలు, అభిషేకాలు, హోమాలు, నృత్య కార్యక్రమాల్లో పాల్గొనదలచిన భక్తులకు ఎలాంటి రుసుము లేదని, ఆసక్తి గలవారు ఈ నెల 7లోపు పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 9948332032 నంబర్‌ను సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

# సింగరేణి సంస్థలో మెడికల్ బోర్డు యధావిధిగా కొనసాగించాలి..



**పెద్దపల్లి ఏప్రిల్ 5 నేటి మన దేశమ్ ప్రతినిధి )**జి.డి.కే.నెం. 2ఏ గనిపై సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ ద్వారా సమావేశం ముఖ్య అతిథిగా యాదగిరి సత్తయ్య అధ్యక్షులు పాల్గొని మాట్లాడుతు సింగరేణి పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు గతంలో నిర్వహించిన మాదిరిగా నెలకు రెండు సార్లు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్న మెడికల్ బోర్డు నిర్వహణపై కార్మికులలో అశాంతి నిరాశ నిస్పృహలతో ఉన్నారని గతంలో నిర్వహించిన మాదిరిగా నిర్వహించి మెడికల్ బోర్డులో అన్ ఫిట్ అయిన కార్మికుల వారసులకు పరిశ్రమ నిబంధనల ప్రకారం అర్హత కలిగిన వారికి వెంటనే ఉద్యోగ నియమాక ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంవత్సర కాలముగా మెడికల్ బోర్డు కొరకు దరఖాస్తు చేసుకొని ఎదురుచూస్తున్న కార్మికులందరికీ వెంటనే మెడికల్ బోర్డు నిర్వహించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన విద్యుత్తు బొగ్గు బకాయిలు రూ.51,149 వేల కోట్లు చెల్లించుటకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణ స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్, నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్, మహారాష్ట్ర స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్, కర్ణాటక పవర్ కార్పొరేషన్ లిమిటెడ్, తమిళనాడు స్టేట్ పవర్ డిస్ట్రి బ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్, తెలంగాణ స్టేట్ పవర్ కోఆర్డినేషన్ కమిటీ ఎలక్ట్రిసిటీ, సంస్థల నుండి రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన విద్యుత్తు బొగ్గు బకాయిలు రూ.51,149వేల కోట్ల చెల్లించుటకు యుద్ధ ప్రతిపాదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం తాట్ల లక్ష్మయ్య ఫిట్ కార్యదర్శి ఆధ్వర్యంలో కత్రావుల మహేష్ ఏరియా ఉపాధ్యక్షులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాదాసు రవీందర్ కేంద్ర కార్యదర్శి, సంగాని సాంబయ్య జాయింట్ సెక్రెటరీ, ఎల్లావుల కోటయ్య ఆర్గనైజింగ్ సెక్రటరీ, బోడకుంట రాజేశం జాయింట్ సెక్రెటరీ, ఆరెల్లి శ్రీకాంత్, పుప్పాల నాగేంద్రప్రసాద్, పల్లె రవీందర్, కుమ్మరి నాగేష్, చీకట్ల మల్లేశం, మేడ అజయ్ కుమార్, వేముల శ్రీనివాస్, పింగిలి అజయ్ కుమార్, చిగురు లక్ష్మణ్, గౌడుగు సమ్మయ్య, దేవునూరి గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయాలు కొనసాగించాలి

**జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

**ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు**



**జగిత్యాల, ఏప్రిల్ 05(నేటి మన దేశమ్ ప్రతినిధి)::**మహనీయుల ఆశయాలు కొనసాగించాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.ఆదివారం జగిత్యాల పట్టణంలోని మంచినీళ్ళ బావి దగ్గర షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి,డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నిరుపేద కుటుంబంలో జన్మించి కేంద్రమంత్రిగా, ఉప ప్రధానిగా దేశ ప్రజలకు ఎనలేని సేవలు అందించారని తెలిపారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆనాటి ప్రభుత్వం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కూతురు మీరా కుమారికి స్పీకర్ పదవి ఇచ్చి సముచితంగా గౌరవించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. దేశానికి సేవలు అందించిన మహనీయులు విగ్రహాలు జిల్లా కేంద్రంలో ఏర్పాటుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. జిల్లాలో కూడళ్లు అభివృద్ధికి 10 కోట్లు మంజూరు చేశామని, అలాగే రహదారుల అభివృద్ధి కూడా జరుగుతుంది కాబట్టి దేశ ప్రజలకు సేవకులు అందించిన మహనీయుల విగ్రహాలు ఏర్పాటుకు కృషి చేస్తామని, విగ్రహాలు ఏర్పాటుకు ప్రతి ఒక్కరు సహకరించాలని అందరినీ కోరారు.ఆనంతరంజిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ బీహార్ లోని చిన్న కుగ్రామంలో జన్మించిన డా బాబు జగ్జీవన్ రామ్ దేశానికి కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానిగా తన అమూల్యమైన సేవలందించారని ఆయన సేవలను కొనియాడారు. స్వాతంత్ర్య పోరాటంలో చురుకుగా పాల్గొన్న గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని తెలిపారు. ప్రతి ఒక్కరూ కృషి,పట్టుదలతో సాధన చేస్తే విజయం సాధ్యమవుతుందని నిరూపించిన గొప్ప వ్యక్తి డా బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. అన్ని వర్గాలకు సమాన అవకాశాలు మరియు సామాజిక న్యాయం కోసం డా బాబు జగ్జీవన్ రామ్ విశేషమైనకృషి చేశారని తెలిపారు. 1971 ఇండియా పాకిస్థాన్ యుద్ధ సమయంలో మన రక్షణశాఖ మంత్రిగా దేశ ప్రజలకు ఎనలేని సేవలు అందించారని తెలిపారు. నేటి తరాలకు డా. బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శమని యువత ఆయన బాటలో పయనించి అభివృద్ధిలో మన జిల్లాకు, రాష్ట్రానికి తద్వారా దేశానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. అంతకుముందు వివిధ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ డా. బాబు జగ్జీవన్ రావ్ యొక్క గొప్పదనాన్ని వివరించడం జరిగింది.ఆనంతరం డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి కె. రాజ్ కుమార్, జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కమిటి సభ్యులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**జూబ్లీహిల్స్ ఏప్రిల్ 05 (నేటి మనదేశమ్ ప్రతినిధి)** దళిత జాతిలో పుట్టిన ఆణిముత్యం బాబు జగ్జీవన్ రామ్ అని ఏఐసీసీ జాతీయ కో ఆర్డినేటర్ డాక్టర్ పి.వి.రవి శేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం రహమత్ నగర్ కూడలిలో బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాలకు ఏఐసీసీ జాతీయ కో ఆర్డినేటర్ డాక్టర్ పి.వి.రవి శేఖర్ రెడ్డి హాజరయ్యారు. జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం అయన మాట్లాడుతూ..దళిత జాతిలో పుట్టిన ఆణిముత్యం బాబు జగ్జీవన్ రామ్ అని ఆయన ఆశయాలను క్షేత్రస్థాయిలోకి తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. బాబు జగ్జీవన్ రామ్ కులమతాలకు పరిమితం కాకుండా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం తన జీవితాన్ని అంకితం చేశారని గుర్తు చేశారు.

# బాబు జగ్జీవన్ రాం బాటలో యువత నడవాలి

**ఎమ్మెల్యే చింత ప్రభాకర్**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 5 (నేటి మన దేశమ్)** భారతదేశంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సంగారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కన ఉన్న బాబు జగ్జీవన్ రాం విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రాం తన జీవితాంతం అణగారిన వర్గాల హక్కుల కోసం, సామాజిక సమానత్వం కోసం చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, కేంద్ర మంత్రిగా ఆయన దేశ నిర్మాణంలో చేసిన సేవలు అపారమని కొనియాడారు.అలాగే యువత బాబు జగ్జీవన్ రాం గారి ఆలోచనలు, విలువలను ఆదర్శంగా తీసుకుని సమాజానికి ఉపయోగపడేలా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ద్వారానే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ జిల్లా అధికారి అఖిలేష్ రెడ్డి ,పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు ,కార్యదర్శి నర్సింలు ,మాజీ కౌన్సిలర్ విష్ణు ,పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు .

# అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక జగ్జీవన్ రామ్

**- మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**

**- మున్సిపల్ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ జయంతి**



**వేములవాడ, ఏప్రిల్ 05: నేటి మన దేశమ్ ప్రతినిధి** వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ఆదివారంజగ్జీవన్ రామ్ జయంతివేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలోని భోజ్‌పుర్ జిల్లా చాంద్వా గ్రామంలో సాధారణ కుటుంబంలో జన్మించిన జగ్జీవన్ రామ్ తన కృషితో భారత రాజకీయాల్లో అగ్రస్థానానికి ఎదిగారని తెలిపారు.స్వతంత్ర భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ క్యాబినెట్‌లో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టి, దాదాపు 40 సంవత్సరాల పాటు పార్లమెంట్ సభ్యునిగా సేవలందించిన గొప్ప నాయకుడిగా ఆయనను కొనియాడారు. కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో కార్మికుల సంక్షేమం కోసం కనీస వేతనాల చట్టం, భవిష్యనిధి వంటి సంస్కరణలను తీసుకువచ్చారని, వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవానికి నాంది పలికి దేశాన్ని ఆహార ధాన్యాల్లో స్వయం సమృద్ధి దిశగా నడిపించారని వివరించారు. అలాగే రక్షణ మంత్రిగా 1971 భారత్--పాక్ యుద్ధ సమయంలో దేశాన్ని విజయపథంలో నడిపించిన నాయకుడని గుర్తు చేశారు.అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో సమాజ సేవలో ముందుకు

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



**వేములవాడ, ఏప్రిల్ 5: నేటి మన దేశమ్ ప్రతినిధి** బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సమీపంలోని అంబేద్కర్ విగ్రహం ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు పాటలు ఆలపించి కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా తీర్చిదిద్దారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించారని, కార్మికుల హక్కుల కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగడం మన అందరి బాధ్యత అని అన్నారు. ఈ నెలలో జరగనున్న మహనీయుల జయంతులను గుర్తుచేస్తూ, ఏప్రిల్ 11న మహాత్మా జ్యోతి రావు పూలే, ఏప్రిల్ 14న డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో జ్యోతి రావు పూలే విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారని వెల్లడించారు.సిరిసిల్ల, వేములవాడలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ మహేష్ బి గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కుల సంఘాల ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వరకార్పెంటర్స్ సంఘ నూతన పాలకవర్గం ఎన్నిక



**రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 05: నేటి మన దేశమ్ ప్రతినిధి** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర కార్పెంటర్ సొసైటీకి నూతన పాలకవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం, రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి సనుగుల సత్యం ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దర్శనాల రాములు చారి అధ్యక్షుడిగా, బాగోజీ ఆంజనేయులు చారి ప్రధాన కార్యదర్శిగా, కాసర్ల కర్ణాకర్ చారి కోశాధికారిగా, దర్శనాల శంకరయ్య చారి గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చందనగిరి గోపాల చారి, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు హాజరయ్యారు. వేములవాడ మండల్ అధ్యక్షులు చందన రవీందర్ చారి, సిరిసిల్ల మండల్ అధ్యక్షులు సనుగుల రవీందర్ చారి, కోనరావుపేట అధ్యక్షులు సంకోజి సత్తయ్య చారి, బోయినపల్లి మండల్ అధ్యక్షులు పోలోది జగదీశ్వర చారి కూడా గౌరవంగా పాల్గొన్నారు.సంఘం నాయకులలో సంకోజి రామలింగం, సనుగుల నాగభూషణం, పుప్పాల దేవయ్య, వేములవాడ దుర్గయ్య, చందనం జగన్నాథం, తిరుపతి రాజు, వీరాచారి, శ్రీనివాస్ వంటి ప్రముఖులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ కు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ నివాళులుల



**జగిత్యాల,ఏప్రిల్ 05 (నేటి మన దేశమ్ ప్రతినిధి)::**స్వాతంత్ర్య సమరయోధులు, సంఘ సంస్కర్త, సమానత్వ ఉద్యమానికి నిలువెత్తు ఉదాహరణగా నిలిచిన గొప్ప నాయకుడు, భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబూ జగ్జీవన్ రామ్ జయంతి ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సామాజిక అసమానతలకు ఎదురు చెప్పుతూ, అణగారిన వర్గాల అభ్యుదయానికి పాటుపడిన సంఘసంస్కర్త అని విద్య, వ్యవసాయం, రక్షణ, కార్మిక రంగాల్లో కీలకంగా సేవలందించిన జగ్జీవన్ రామ్ భారత సమాజ నిర్మాణంలో తనదైన ముద్ర వేశారు అన్నారు. మనం కూడా ఆయన ఆశయాలను స్మరించుకుంటూ, సమానత్వం, సోదరత్వం కలిగిన సమాజ నిర్మాణం కోసం ప్రయత్నించాలిని ఎస్పీ గారు అన్నారు. ఆ మహానీయులను స్మరింస్తూ.. మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే స్వాతంత్ర్య సమరయోధులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ సైదులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా మల్లన్న జాతర

**ఏకిన్ పూర్ లో మిన్నంటిన ఆధ్యాత్మిక శోభ**

**శివాలెత్తిన శివసత్తులు.. వైభవంగా మల్లన్న పట్నం**

**పూజల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్**



**కోరుట్ల, ఏప్రిల్ 05(నేటి మన దేశమ్ ప్రతినిధి):**పట్టణంలోని 6వ వార్డు ఏకిన్ పూర్ లో శ్రీ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవం కనులపండువగా జరిగింది. ఆదివారం తెల్లవారుజాము నుంచే భక్తులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో భక్తుల రాకతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ శిరీష శేఖర్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. జాతరలో భాగంగా ఒగ్గు కళాకారులు వేసిన మల్లన్న పట్నం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. డోలు వాయిద్యాలు, తలంబ్రాల పోకల మధ్య శివసత్తులు శివాలెత్తారు. శివనామ స్మరణతో ఏకిన్ పూర్ మార్మోగింది. అనంతరం మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత గంగాధర్ జాతరలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి దర్శనానంతరం భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, పట్టణ భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం భక్తులు స్వామి వారికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకల్లో మాజీ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, నాయకులు తెడ్డు విజయ్, ఊరుమడ్ల వెంకటి, కాశి రెడ్డి వెంకటా రెడ్డి, మ్యాదరి లక్ష్మణ్, ఎల్లేందుల శ్రీధర్, బన్న రాజేష్, చొప్పరి శంకర్, జగిలాం భాస్కర్, మ్యాదరి రాజేష్ తో పాటు ఇతర కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పద్మశాలి ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం

**- కరీంనగర్‌లో పద్మశాలి ఉమ్మడి జిల్లా స్థాయి వేడుక**

**- వేములవాడ కౌన్సిలర్లకు సముచిత గౌరవం**



**వేములవాడ, ఏప్రిల్ 05: నేటి మన దేశమ్ ప్రతినిధి** ఉమ్మడి కరీంనగర్ జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో నూతనంగా ఎన్నికైన పద్మశాలి ప్రజాప్రతినిధులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ మున్సిపాలిటీల చైర్ పర్సన్లు, వైస్ చైర్మన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లుగా ఎన్నికైన పద్మశాలీలను ఈ సందర్భంగా గౌరవించుకున్నారు.ముఖ్యంగా వేములవాడ పట్టణం నుండి కౌన్సిలర్లుగా ఎన్నికై, నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న వాసాల లావణ్య డాక్టర్ శ్రీనివాస్, కొక్కుల బాలకృష్ణలను సంఘం నాయకులు ప్రత్యేకంగా సత్కరించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, సామాజిక సమస్యల పరిష్కారం కోసం పద్మశాలి ప్రజాప్రతినిధులు అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ప్రజల మన్ననలు పొందుతూ భవిష్యత్తులో వీరు మరిన్ని ఉన్నత పదవులను అధిష్టించాలని వారు ఆకాంక్షించారు. కుల సంఘం అండదండలు ఎప్పుడూ ప్రజాప్రతినిధులకు ఉంటాయని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పద్మశాలి సంఘం ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పెద్దపద్మశాలి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఒమాన్‌లో వైభవంగా సీతారాముల కల్యాణం



**అమరావతి, ఏప్రిల్ 05 (నేటి మనదేశమ్) :** భద్రాచలం సీతారామచంద్రస్వామి, ఒంటిమిట్ట కోదండరామ స్వామి దేవస్థానాల తరహాలో ఒమాన్‌లో సీతారాముల కల్యాణం అంగ రంగ వైభవంగా జరిగింది. యుద్ధ ఉద్రిక్తతల పరిస్థితుల్లోనూ శు క్రవారం వెయ్యి కిలో మీటర్ల దూరంలోని సలాల, సోహార్, ఇబ్రి ఎడారి ప్రాంతాల నుంచి వందల సంఖ్యలో భక్తులు ఒమాన్ రాజధాని మస్కట్‌కు తరలి వచ్చి ఇక్కడి శ్రీకృష్ణ మందిర ఆవరణలో జరిగిన కల్యాణోత్సవ ఘట్టాన్ని తన్మయత్వంతో తిలకించారు. స్థానిక ప్రవాసీ, ప్రముఖ వేద పండి తులు విజయకుమార్ ఆధ్వర్యంలో పండితుల మంత్రో చ్ఛరణలు, మంగళ వాయిద్యాల మధ్య కనులపండుగా కార్యక్రమం కొన సాగింది. కల్యా ణోత్సవ ప్రాంగణ మంతా జైశ్రీరామ్ నినాదాలతో మార్మోగిపోయింది. భారత రాయబారి జి.వి.శ్రీని వాస్ ముఖ్య అతిథిగా పాల్గొనడమే కాకుండా స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.

యుద్ధ పరిస్థితుల్లో అనేక ఆంక్షలున్నప్పటికీ ఒమానీ ప్రభుత్వం.. సీతారాముల కల్యాణం నిర్వహణకు అనుమతిం చినందుకు నిర్వాహకులలో ఒకరైన చందక రాందాస్ కృతజ్ఞతలు తెలిపారు.

# విశ్వసనీయత... ఆ మాట పలకడానికి జగన్ అనర్హుడు మంత్రి అచ్చెన్నాయుడు

- ఓడినా జగన్‌రెడ్డిలో సైకో లక్షణాలు పోలేదు: మంత్రి జనార్దన్‌రెడ్డి



**అమరావతి, ఏప్రిల్ 05 (నేటి మనదేశమ్) :** 'పార్లమెంటులో ఎన్నో కీలక అంశాలపై రాని ఏకాభిప్రాయం.. అమరావతికి వచ్చిం ది. కానీ వైసీపీ మాత్రం వ్యతిరేకించింది' అని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం మంత్రులు బీసీ జనార్దన్‌రెడ్డి, అనగాని సత్యప్రసాద్‌తో కలిసి ఆయన మాట్లాడారు. 'తెలుగు జాతి, అమరావతిపై జగన్‌కి ఎందుకంత కక్ష? అమరావతిని రాజధానిగా ప్రకటించినప్పుడు... అమరావతికి వ్యతిరేకం కాదన్నారు. అధికారంలోకి రాగానే 3 రాజ ధానులు అంటూ ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక కేవలం 20 నెలల్లో ఆగిపోయిన రాజధాని పనులన్నింటినీ ప్రారంభించాం. విశ్వసనీయత అనే జగన్‌కు ఆ మాట మాట్లాడే నైతిక హక్కు లేదు. రాజధానిపై తడవకో మాట చెప్పే జగన్‌కు విశ్వసనీయత ఏమిటి?' అంటూ అచ్చెన్న నిగ్గదీశారు. మరో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ,

'అమరావతే రాజధానిగా ప్రపంచమంతా అంగీకరిస్తున్నా జగన్ మాత్రం వ్యతిరేకిస్తున్నారు. 2024లో జగన్‌ని ప్రజలు ఓడగొట్టినా ఆయనలో సైకో లక్షణాలు మాత్రం పోలేదు. రాష్ట్రంపై నిత్యం విషం చిమ్మడమే జగన్, ఆయన పత్రిక పనిగా పెట్టుకున్నాయి.' అని విమర్శించారు.

# సినీ పరిశ్రమ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- సింగిల్ విండోలో షూటింగ్‌లకు వేగంగా అనుమతులు - త్వరలో నంది అవార్డులు: మంత్రి కందుల దుర్గేశ్

**గుంటూరు, ఏప్రిల్ 05 (నేటి మనదేశమ్) :** రాష్ట్రంలో సినిమా పరిశ్రమ అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు ముందుకొచ్చే వారికి కూటమి ప్రభుత్వం సంపూర్ణ సహ కారం అందిస్తుందని రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్ స్పష్టం చేశారు. శనివారం గుంటూరులో మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం సహజసిద్ధమైన లొకేషన్లకు నిలయమన్నారు. రాష్ట్రంలో షూటింగ్‌లు విజయవంతంగా జరుగుతున్నాయని, సింగిల్ విండో విధానం



ద్వారా షూటింగ్ లకు అనుమతులను వేగంగా జారీ చేస్తున్నామని తెలిపారు. తిరుపతి, వైజాగ్, అమరావతి ప్రాంతాల్లో స్టూడియోల నిర్మాణానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందంటూ.. అవసరమైన భూములను కేటాయించేందుకు హామీ ఇచ్చారు. త్వరలోనే నంది అవార్డుల ప్రదానోత్సవం నిర్వహిస్తామని, నంది నాటకోత్సవాల నిర్వ హణకు కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. సినీ పరిశ్రమ తరలివచ్చి, ఇక్కడ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# 17 మండలాల్లో వడగాడ్పులు

- విపత్తుల నిర్వహణ సంస్థ



**అమరావతి, ఏప్రిల్ 05 (నేటి మనదేశమ్) :** రాష్ట్రంలో ఎండలు తీవ్రత కొనసాగుతున్న నేపథ్యంలో ఆదివారం నాడు 17 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 32 మండలాల్లో వడగాడ్పులు వీచే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఆదివారం నాడు శ్రీకాకుళం జిల్లాలోని ఆమదాలవలస, బూర్జ, హిరమండలం, జలుమూరు, లక్ష్మీనర్సుపేట, పాతపట్నం, సారవకోట, సరుబుజ్జిలి, విజయనగరం జిల్లాలోని గుర్ల, సంతకవిటి పార్వతీపురం మన్యం జిల్లాలోని పాలకొండ, సీతంపేట, పోలవరం జిల్లాలోని గంగవరం, కూనవరం, తూర్పుగోదావరి జిల్లాలోని గోకవరంలో తీవ్ర వడగాడ్పులు ప్రభావం చూపే అవకాశం ఉందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. వడగాలులు ప్రభావం చూపే మండలాల్లో శ్రీకాకుళం జిల్లాలో 2, విజయనగరం జిల్లాలో 8, పార్వతీపురం మన్యం జిల్లాలో 9, పోలవరం జిల్లాలో 3, కాకినాడ జిల్లాలో 2, తూర్పుగోదావరి జిల్లాలో 2, ఏలూరు జిల్లాలో 3, ఎన్‌టిఆర్ జిల్లాలో 3 ఉన్నట్లు తెలిపారు.

# 19 మంది సివిల్ జడ్జీలకు సంస్థాగత శిక్షణ పూర్తి




**మంగళగిరి, ఏప్రిల్ 05 (నేటి మనదేశమ్) :** నాల్గవ బ్యాచ్‌లో 19 మంది సివిల్ జడ్జిలు (జూనియర్ డివిజన్) ఏడాది పాటు ప్రాథమిక కోర్సును పూర్తి చేసుకున్నారు. గుంటూరు జిల్లా మంగళగిరి మండలం కాజ గ్రామంలోని ఏపీ జ్యుడీషియల్ అకాడమీలో శనివారం సంస్థాగత శిక్షణ ముగింపు సమావేశం జరిగింది. ఏపీ జ్యుడీషియల్ అకాడమీ బోర్డ్ ఆఫ్ గవర్నెన్స్ అధ్యక్షుడు జస్టిస్ రవినాథ్ తిల్హరి, ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుబ్బారెడ్డి సత్తి, జ్యుడీషియల్ అకాడమీ బోర్డ్ ఆఫ్ గవర్నెన్స్ సభ్యుడు జస్టిస్ అవధానం హరిహరనాథ శర్మ హాజరై శిక్షణ పూర్తిచేసుకున్న జడ్జీలకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఏడాది శిక్షణలో హైకోర్టు, జిల్లా న్యాయమూర్తులు, ఫోరెన్సిక్, సాంకేతిక, వైద్య నిపుణులు, పోలీసు అధికారులు, హైకోర్టు రిజిస్ట్రార్లు, అకాడమీ లోని ఇన్ హౌస్ ఫ్యాకల్టీతో సెషన్లు నిర్వహించారు. అలాగే ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, ఫారెస్ట్ అకాడమీ, సెంట్రల్ జైలు, ల్యాండ్ సర్వే విభాగంతోపాటు న్యాయపంపిణీ వ్యవస్థతో అనుసంధానించబడిన పలు సంస్థలను సివిల్ జడ్జిలు సందర్శించారు.

సమావేశంలో ఏపీ జ్యుడీషియల్ అకాడమీ డైరెక్టర్ చింతలపూడి పురుషోత్తమ్ కుమార్, అకాడమీ న్యాయాధికారులు పాల్గొన్నారు.

# నెదర్లాండ్స్‌లో శ్రీవారి ఆలయానికి 33.5 ఎకరాలు

- రూ.250 కోట్లతో నిర్మాణానికి ముందుకొచ్చిన వసుదైవ కుటుంబకం
- సహకారం అందించాలని టీటీడీకి విజ్ఞప్తి చేసిన సంస్థ



**తిరుమల, ఏప్రిల్ 05 (నేటి మనదేశమ్) :** నెదర్లాండ్స్‌లో శ్రీవారి ఆలయం నిర్మాణం కానుంది. దాదాపు రూ.250 కోట్లతో నిర్మించే ఈ ఆలయానికి టీటీడీ సహకారమివ్వనుంది. హిందూ ధర్మప్రచారంలో భాగంగా మన దేశంలోని అన్ని రాష్ట్రాలతో పాటు విదేశాల్లోనూ శ్రీవారి ఆలయాలను నిర్మించాలని సీఎం చంద్రబాబు సంకల్పించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నెదర్లాండ్స్‌లో ఎన్‌ఆర్‌ఐలతో కూడిన వసుదైవ కుటుంబకం(ఎస్వీకే) సంస్థ శ్రీవారి ఆలయ నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించాలని ఆ దేశ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ క్రమంలో పభుత్వం 33.5 ఎకరాల భూమిని కేటాయించింది. దాదాపు రూ.250 కోట్లతో ఆలయాన్ని నిర్మించేందుకు సిద్ధమైన ఎస్వీకే సంస్థ ప్రతినిధులు హైదరా బాద్‌లో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడిని కలిశారు. స్థల పరిశీలన, ఆలయ గోపురాలు, ప్రాకారం, మండపాల, శిల్పకళ, వేద పాఠశాల ఏర్పాటు, స్థపతి తదితర అంశాల్లో సహకారం అందించాలని కోరారు. టీటీడీ నుంచి అవసరమైన సహకారం అందిస్తామని చైర్మన్ వారికి హామీ ఇచ్చారు.

# 40 వేల కోట్లతో సీమలో హార్టీకల్చర్ హబ్

- బలమైన ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధికి దోహదం
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆందోళనగా ఉన్నా సంక్షేమానికి ఢోకాలేదు: మంత్రి పయ్యావుల కేశవ్




**నంద్యాల, ఏప్రిల్ 05 (నేటి మనదేశమ్) :** రాబోవు రోజుల్లో రాయలసీమలో హార్టీకల్చర్ హబ్ కోసం రూ. 40 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. ఇది భవిష్యత్‌లో ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థలో బలమైన అభివృద్ధికి దారి తీసే ఎకనామిక్ చైన్ రియాక్షన్‌గా మారుతుంది' అని నంద్యాల జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. రాష్ట్ర విభజనతో పాటు వైసీపీ ప్రభుత్వం చేసిన అప్పులతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను పక్కాగా అమలు చేస్తున్నామన్నారు. సూపర్-6 హామీలను అమలు చేయడంతో పాటు అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కానీ ఇవేమీ పట్టనట్టుగా వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని మంత్రి పయ్యావుల విమర్శించారు. శనివారం నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ భవనంలో 2026-27 బడ్జెట్ అవుట్‌రీచ్ కార్యక్రమం జరిగింది. అనంతరం న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, కలెక్టర్ రాజకుమారి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డితో కలిసి మంత్రి పయ్యావుల మీడియాతో మాట్లాడారు. ఆయన ఏమన్నా రంటే.. "రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ. 3.32 లక్షల కోట్ల భారీ బడ్జెట్‌లో రాష్ట్ర అభివృద్ధి, లక్ష్యాలు, ప్రాధాన్యతలకు అనుగుణంగా కేటాయింపులు చేశాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్ర ఆందోళనకర పరిస్థితుల్లో రాబడిలో దాదాపు 99 శాతం వరకు జీతభత్యాలు, పెన్షన్లకే ఖర్చు పెట్టాల్సి వస్తోంది. ఉద్యోగులకు రూ. 30 వేల కోట్ల బకాయిలు ఉండగా.. గత మార్చి 31న రూ.6 వేల కోట్లు, ఈ ఏడాది మార్చిలో రూ.7 వేల కోట్లు విడుదలకు సీఎం చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్ర ఆదాయం సుమారు రూ.2,34,000 కోట్లు కాగా.. అప్పులతో కలిసి రూ.3,32,000 కోట్లు. రెవెన్యూ వ్యయం సుమారు రూ.2,56,000 కోట్లు. ఈ ఏడాది రూ. 50 వేల కోట్ల మూలధన వ్యయానికి ప్రణాళికలు రూపొందించాం. ప్రధానంగా గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన రూ. 24,819 కోట్ల బిల్లులను కూటమి ప్రభుత్వం పూర్తిగా క్లియర్ చేసింది. రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు కొత్త వనరులు సృష్టించాల్సిన అవసరం ఉంది. వివిధ సంక్షేమ పథకాలకు ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించింది. ఎన్టీఆర్ భరోసాకు రూ.33 వేల కోట్లు, దీపం పథకానికి రూ.2 వేల కోట్లు, తల్లికి వందనానికి సుమారు రూ.10 వేల కోట్లు, అన్నదాత సుఖీభవకు రూ. 6,600 కోట్లు కేటాయించాం." అని స్పష్టం చేశారు.

# మహిళల జోలికొస్తే క్షమించం: రాయపాటి శైలజ

**అమరావతి, ఏప్రిల్ 05 (నేటి మనదేశమ్) :** పల్నాడు జిల్లా మాచర్లలో ఒంటరి మహిళపై జరిగిన అమానుష ఘటనపై రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు జీజీహెచ్ లో చికిత్స పొందుతున్న బాధిత మహిళను ఆమె ఫోన్‌లో పరామర్శించారు. అత్యాచార



ఘాతుకానికి పాల్పడిన నిందితుడిని తక్షణమే అరెస్టు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మహిళా భద్రత, రక్షణకు సంబంధించిన విషయాల్లో రాజీపడే ప్రసక్తే లేదని, మహిళల జోలికొస్తే ఎంతటి వారైనా సహించేదిలేదని శైలజ అన్నారు.

# స్త్రీ శక్తికి దన్నుగా పది సూత్రాలు: సత్యకుమార్



**అమరావతి, ఏప్రిల్ 05 (నేటి మనదేశమ్) :** సామాజిక, ఆర్థిక పరిమితులతో వివక్షకు గురవుతున్న మహిళలకు సాధికారత ద్వారా రాష్ట్ర ప్రగతిలో భాగస్వామ్యం కల్పించడానికి ప్రభుత్వం పది సూత్రాల ప్రణాళికను రూపొందించిందని ఆరోగ్య శాఖ మంత్రి తెలిపారు. 'సుదీర్ఘ కాలం పాటు రాష్ట్ర సమగ్ర ప్రగతి దిశగా రూపొందించిన నూతన జనాభా స్థిరికరణ విధానంలో భాగంలో మహిళా సాధికారత కోసం ప్రభుత్వం పది సూత్రాల ప్రణాళికను ప్రతిపాదించింది. గర్భధారణ, శిశు సంరక్షణను మహిళా హక్కుగా గుర్తించిన ప్రభుత్వం వారి జీవన గమనంలో అన్ని దశల్లో అండగా ఉంటుంది. వారికి అనుకూల వాతా వరణాన్ని కల్పిస్తుంది. మహిళల జీవనంలోని అన్ని దశ ల్లోనూ నాణ్యమైన సేవల్ని అందుబాటులో ఉంచి వారికి సమగ్ర ఆరోగ్య రక్షణ కల్పించడం, సంతాన ప్రాప్తి హక్కును సరైన విధానంలో సాకారం చేయడం, ఆర్థిక స్వావలంబన ఆటంకాలను తొల గించడం, శిశు సంరక్షణలో పురుషుల్ని భాగస్వాములు చేయడం వంటివి ఈ ప్రణాళిక ముఖ్య ఉద్దేశం' అని మంత్రి తెలిపారు.

# ఏ గన్ వచ్చినా అమరావతిని కదపలేరు: సుజనా



**విజయవాడ,ఏప్రిల్ 05 (నేటి మనదేశమ్) :** 'మావిగన్ కాదు.. ఏ గన్ వచ్చినా అమరావతిని కదిలించలేరు. జగన్‌కు స్క్రిప్ట్ ఎవరిచ్చారో తెలియ దు కానీ ఇది రాజకీయంగా ఆయనకు పెద్దనష్టం కలి గిస్తుంది' అని బీజేపీ ఎమ్మెల్యే సుజనాచౌదరి అన్నారు.

అమరావతికి చట్ట బద్ధత కల్పించటంలో, అమరావతి ఉద్యమ సమ యంలో సుజనా చౌదరి అండగా నిలిచినందుకు అమరావతి రైతులు శని వారం కానూరు లోని ఆయన క్యాంపు కార్యా లయంలో మర్యాదపూర్వ కంగా కలిశారు. ఆయనను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతానికి చర్యలు తీసుకోవాలి- కలెక్టర్ అంకిత్...




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (ప్రతినిధి, ఏప్రిల్ 05,( నేటి మనదేశమ్),**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం లో జిల్లాలోని అన్ని ఏరియా ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, వైద్యశాఖ అధికారులతో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆసుపత్రుల పనితీరు, అభివృద్ధి పనులు, ఆరోగ్యశ్రీ సేవలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అమలవుతున్న ఆరోగ్యశ్రీ సేవలపై పూర్తి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రుల పరిధిలో కొనసాగుతున్న నూతన నిర్మాణాలు, మరమ్మత్తుల పనుల పురోగతిని సమీక్షించి, పనులను నిర్దిష్ట గడువులో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రతి ఆసుపత్రి వారీగా సూపరింటెండెంట్ల నుండి సమాచారం సేకరించి, ఆసుపత్రుల్లో నెలకొన్న సమస్యలు, సిబ్బంది కొరత, వైద్యుల లభ్యత వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన సిబ్బంది, వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, వైద్యులు సమయపాలన పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు.భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మరుగుదొడ్ల మరమ్మత్తుల అవసరాన్ని సూపరింటెండెంట్ తెలియజేయగా, వెంటనే అవసరమైన చర్యలు తీసుకుని పనులను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందిస్తున్న అత్యాధునిక వైద్య సేవలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని, పేద ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రులపైనే విశ్వాసం పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సాధారణ ప్రసవాలు, సిజేరియన్ ప్రసవాల వివరాలను సమీక్షించి, అవసరమైన చోట సేవలను మరింత మెరుగుపరచాలని తెలిపారు.ప్రతి ఆసుపత్రిలో పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు తగిన శానిటేషన్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని బ్లడ్ బ్యాంకుల పనితీరు, రక్త నిల్వల వివరాలను పరిశీలించి అత్యవసర సేవలకు ఎటువంటి లోటు లేకుండా చూడాలని సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతానికి కృషి చేయాలని, ప్రైవేటు స్కానింగ్ సెంటర్లపై క్రమం తప్పకుండా పర్యవేక్షణ, తనిఖీలు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలో నమోదు అవుతున్న సికిల్ సెల్ అనీమియా కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని, కేసుల అధికత ఉన్న మండలాలు, పరీక్షల నిర్వహణ విధానం, కిట్ల లభ్యతపై పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డిసిహెచ్ఓ రవిబాబు , ఏరియా ఆసుపత్రుల సూపరింటెండెంట్లు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



**కామారెడ్డి,ఏప్రిల్ 05.(నేటి మనదేశమ్ ప్రతినిధి)**కామారెడ్డి రవికిరణ్,బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాట్లాడుతూ దేశ రాజకీయాలలో రెండు వేల పైబలుకు పార్టీలు ఉన్నప్పటికీ భారతీయ జనతా పార్టీ అన్నిటికన్నా విలక్షణమైనది విభిన్నమైనటువంటిది అని చెప్పక తప్పదు. సమకాలీన రాజకీయాలలో స్వదేశీ సిద్ధాంతాల పునాదులతో దేశభక్తి కలిగిన నిబద్ధత కలిగిన కార్యకర్తల నిర్మాణంతో యావత్ సమాజ అభివృద్ధి కోసం కృషి చేస్తూ దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీ. నేడు బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొన్ని విషయాలు మీ ముందు ఉంచదలిచాను.స్వాతంత్రానంతరం స్వదేశీ ఆలోచనలతో జాతీయ భావాలతో ప్రజల్ని ఏకతాటిపై నడుపుతూ వెయ్యి సంవత్సరాల బానిస బ్రతుకు కష్టాలని కడతేర్చి అంతకు మునుపు ఉన్న సుసంపన్న సమృద్ధ భారతావని పునర్ నిర్మించడానికి ఏర్పడిన పార్టీ భారతీయ జన సంఘ్. 1975 లో దేశంలో ఇందిరా గాంధీ గారు ఎమర్జెన్సీని విధించి ప్రజలను చిత్రహింసలకి గురి చేస్తుంటే ఆ దాష్టీకాలపై పోరాడిన జన సంఘ్, 1977లో జరిగిన ఎన్నికల్లో దేశం కోసం ఇందిరాగాంధీ గారి ఓడించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని తమ పార్టీని సైతం రద్దు చేసుకుని జనతా పార్టీతో విలీనమయి మొరార్జీ దేశాయ్ నేతృత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కానీ ఆ ప్రభుత్వం ఎంతో కాలం నిలవడక కూలిపోయిన తదనంతరం జన సంఘ్ ఏర్పాటుచేసిన ప్రముఖులు అటల్ బిహారీ వాజ్పేయి, ఎల్ కె అద్వానీ వంటి ప్రముఖులు భారతీయ జనతా పార్టీని ఏప్రిల్ 6 1980లో ప్రారంభించారు. భారతీయ జనతా పార్టీ సిద్ధాంతం "ఏకాత్మ మానవ దర్శనం" దీన్ని ప్రవచించింది మా పార్టీ వ్యవస్థాపకులు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ. భారతదేశం తన పూర్వ వైభవాన్ని సంతరించుకోవాలంటే ఉత్తమమైన సమాజ నిర్మాణం చేయక తప్పదు. ఆ లక్ష్యాన్ని సాధించాలంటే ఉత్తమ వ్యక్తుల నిర్మాణం తప్పదు. ఉత్తమ వ్యక్తుల నిర్మాణం జరిగితే తద్వారా ఉత్తమ కుటుంబాల నిర్మాణం జరిగితే తద్వారా ఉత్తమ సమాజం నిర్మాణం తద్వారా ఉత్తమ దేశ నిర్మాణం జరుగుతుంది. ఉత్తమ వ్యక్తి నిర్మాణం అంటే మనిషిని ఒక వస్తువుగా కాక ధర్మార్థ కామ మోక్షాలను జయించే పరిపూర్ణుడిగా వ్యక్తిగా తీర్చిదిద్దాలి. మనిషికి భౌతిక అవసరాలే కాదు ఆధ్యాత్మిక అవసరాలు తీరినప్పుడే అతను పరిపూర్ణమైన సంతోషకరమైన వ్యక్తిగా కాగలడు అప్పుడే తన ద్వారా కుటుంబం సమాజం దేశం పరిపూర్ణత సాధిస్తుంది అన్నది బిజెపి ఏకాత్మ మానవ దర్శనం యొక్క ముఖ్య ఉద్దేశం. భారతదేశం తన పునర్ వైభవాన్ని సాధించటానికి మరో ముఖ్య మార్గం "అంత్యోదయ" అని పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రవచించారు. ప్రభుత్వం యొక్క పథకాలు ఆలోచన ఎప్పుడూ సమాజంలో అట్టడుగున ఉన్న పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అభివృద్ధి కోసం రూపొందించి వారికి గౌరవంగా అన్ని అవకాశాలు కల్పించి వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచి వారిని ప్రజాస్వామ్య ప్రక్రియలు భాగం చేయటం ప్రజాస్వామ్య ఫలాలని వారికి అందించటం అన్నదే అంత్యోదయ విధానం.బిజెపి సిద్ధాంతాలను ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో గడిచిన 12 సంవత్సరాలుగా అనేక పథకాలు,ప్రణాళికలు, కార్యక్రమాల రూపంలో తూచా తప్పకుండా అమలు చేస్తూ పేదల్ని బలోపేతం చేస్తూ పేదరికాన్ని తగ్గిస్తూ ముందుకు సాగటం మనం చూస్తున్నాం.ఈ దేశాన్ని 60 సంవత్సరాలు పైచిలుకు పరిపాలించిన పార్టీ అనేక పథకాలు ప్రకటించినప్పటికీ అవి ప్రకటనలు మాత్రమే పరిమితం అయ్యాయి కానీ ఆచరణలో అంతంత మాత్రమే అని చెప్పక తప్పదు. ఢిల్లీ నుండి 100 రూపాయలు పంపితే అది క్షేత్రస్థాయిలో పది రూపాయలు కూడా చేరటం లేదని ఆ నేతలు అంటే ప్రధాని మోడీ నేతృత్వంలో వందకి వంద ప్రజలకి చేరటం నాయకుడి పరిపాలన దక్షితకి సిద్ధాంతాల పునాదికి ప్రతీక.2014 మునుపు దేశంలో కోట్లాదిమంది బ్యాంక్ వ్యవస్థలకి దూరంగా ఉండేవారు, బ్యాంకు ఖాతా తెరవాలి అంటే అదొక యుద్ధ ప్రయాస. అలాంటిది ప్రధాని మోడీ జీరో బ్యాలెన్స్ "జన్ ధన్" ఖాతాలు ఉచితంగా తెరిపించి పేదలని బ్యాంకింగ్ రంగానికి దగ్గర చేస్తే నేడు 55 కోట్ల పైచిలుకు జన్ ధన్ ఖాతాలు ఉంటే దానిలో పేదలు లక్షల కోట్లు డబ్బులు దాచుకున్నారు. వారికి ముద్ర రుణాలు ఎటువంటి పూచీకత్తు లేకుండా వారి చిన్నచిన్న వ్యాపారాలకి సహకరిస్తూ ప్రోత్సహిస్తున్నారు. పేదల జీవిత భద్రత కోసం ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా పథకాలు, తోపుడు బళ్ళు వ్యాపారస్తులకు స్వనిధి పథకం ద్వారా ఏ పూచీకత్తు లేని రుణాలు, ప్రపంచంలో అతిపెద్ద ఉచిత ఆరోగ్య భద్రత పథకం ఆయుష్మాన్ భారత్, పేదల ఇళ్ల నిర్మాణం కోసం ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ప్రతి ఇంటికి ఉచితంగా కులాయి కనెక్షన్ ఇచ్చే జల్ జీవన్ మిషన్, ఉచిత గ్యాస్ కనెక్షన్ పథకం ఉజ్వల పథకం, తక్కువ ధరకి ఎల్ఈడి బల్బులు అందించే ఉజాలా పథకం, కరెంటు లేని మూడు కోట్ల ఇళ్ళకి ఉచితంగా కరెంట్ కనెక్షన్ ఇచ్చే సౌభాగ్య యోజన పథకం, రోడ్లు లేని గ్రామాలకు ప్రధాని మంత్రి గ్రామ సడక్ యోజన పథకం ద్వారా రోడ్లు, మహిళా సాధికారిక కోసం డ్వాక్రా సంఘాలు వాటికి రుణాలు, యువత శిక్షణ కోసం కౌశల్ వికాస్ యోజన పథకం, సన్న చిన్న కారు రైతుల సంక్షేమం కోసం వారికి నేరుగా సంవత్సరానికి 6000 రూపాయలు ఆర్థిక సహాయం అందించే పీఎం కిసాన్ పథకం, రైతులకి భారత్ ఎరువుల ద్వారా తక్కువ ధరకే ఎరువులు అందించడం, కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా రైతులకు తక్కువ వడ్డీకే రుణాలు అందించడం ఇలా అనేక పథకాలు పేదల అభ్యున్నతి కోసం కుల మత ప్రాంత వివక్ష లేకుండా ప్రతి పేదవాడికి అందించిన ఘనత ప్రధాని మోడీ ది అందుకే గడచిన 12 ఏళ్ల కృషి కారణంగా ఇప్పటికీ 25 కోట్ల మంది ప్రజలు కటిక పేదరికం నుంచి బయటపడ్డారని అనేక అంతర్జాతీయ సర్వేలు కూడా వెల్లడిస్తున్నాయి. 2014లో భారతదేశం ప్రపంచంలో ఐదు బలహీనమైనటువంటి ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉండేది అలాంటిది ఈరోజు భారతదేశం ప్రపంచంలో నాలుగవ పరిపుష్టమైన ఆర్థిక వ్యవస్థగా అవతరించింది అంటే ప్రధాని మోడీ గత 12 ఏళ్లుగా అమలు చేస్తున్న పథకాలు బలవంతంగా ప్రజలకి చేరుతున్నాయి అని చెప్పవలసిన ఆవశ్యకత ఉంది అలాగే బిజెపి సిద్ధాంతం అంత్యోదయని మెచ్చుకోవలసిన అవసరం ఉంది.చాలా రాజకీయ పార్టీలకి ప్రభుత్వం ఏర్పాటు అంటే ఒక అధికారం కోసం అవినీతి సొమ్ము కోసం ఆదిపత్య ఊరు కోసం కానీ భారతీయ జనతా పార్టీకి మాత్రం ప్రభుత్వ ఏర్పాటు అంటే ప్రజల సేవ కోసం, వారి అభివృద్ధి కోసం, దేశ నిర్మాణం కోసం. 2047 కల్లా భారతదేశాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలని వికసిత్ భారత సంకల్ప యాత్రతో లక్ష్యంతో మనమంతా ప్రధాని మోడీ నేతృత్వంలో సాగాలని భారతదేశ పునర్నిర్మాణ ఈ మహా యాత్రలో అందరూ భాగం కావాలని బిజెపితో కలిసి రావాలని నేడు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను అన్నారు.

# పంట నష్టం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**రైతులు మల్లు వెంకట్ రెడ్డి, మల్లు సైదిరెడ్డి,మల్లు ఏసు రెడ్డి**



**కోదాడ, ఏప్రిల్ 5 నేటి మన దేశమ్ ప్రతినిధి )**కోదాడ పట్టణము లోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన రైతులు మల్లు వెంకట్ రెడ్డి, మల్లు సైదిరెడ్డి మల్లు ఏసు రెడ్డి గల రైతులు వారి కుటుంబ సభ్యులతో పురుగుల మందు డబ్బాలతో శనివారం తమ పొలంలోకి ఆందోళనకు దిగారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరంగాపురం గ్రామ శివారులో తాము సాగు చేసుకుంటున్న మూడు ఎకరాల పొలంలో చేతికి వచ్చిన పంటను అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు టాక్టర్లతో దున్నించి పంటను చేతి కొచ్చిన పంటను ధ్వంసం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ ఘటన వెనక భీష్మా రెడ్డి అనే వ్యక్తి ఉన్నట్లు ఆరోపిస్తూ, కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా పంటను నాశనం చేశారని బాధిత రైతులు వాపోయారు. ఆరుగాలం శ్రమించి పండించిన మరి కొన్ని రోజుల్లో చేతికి వచ్చే పంటను ధ్వంసం చేసిన వ్యక్తిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రైతులు పురుగుమందు డబ్బాలతో నిరసన వ్యక్తపరిచారు. చేతికొచ్చిన పంటను ఏ విధంగా అయితే ధ్వంసం చేశారో అదే విధంగా ఎవరూ లేని సమయాన్ని చూసి మాపై కూడా దాడికి దిగుతారనే భయంతో మేము ఆందోళన వ్యక్తపరుస్తున్నట్టు తెలిపారు. తక్షణమే పోలీస్ అధికారులు ఇటువంటి చర్యల పట్ల స్పందించి పంట పొలాన్ని ధ్వంసం చేసినటువంటి వ్యక్తులపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# జాతీయ భద్రత , దేశహితం, భరతమాత సేవ కోసం పనిచేసే ఏకైక పార్టీ బిజెపి

**బిజెపి కుటుంబ సభ్యులందరికీ పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు...**

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర**



**కరీంనగర్, ఏప్రిల్ 05: నేటి మన దేశమ్ ప్రతినిధి** జాతీయ భద్రత , దేశ హితం, భరతమాత సేవ కోసం దేశంలో పనిచేసే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. ఏప్రిల్ 6 న 47వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ పార్టీ పిలుపు మేరకు ముందస్తు వేడుకల్లో భాగంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర అలుగునూర్ (శ్రీ వెంకటేశ్వర కాలనీ)లోని తన స్వగృహంపై పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6 న అటల్ బిహారీ వాజ్ పాయ్ నేతృత్వంలో స్థాపించబడిన భారతీయ జనతా పార్టీ నేడు ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన పార్టీగా ఆవిర్భవించిందన్నారు. వరల్డ్ లార్జెస్ట్ పార్టీ గా బిజెపి అవతరించడానికి ప్రధాన కారణం పార్టీ సిద్ధాంతమేనన్నారు. నేషన్ ఫస్ట్, పార్టీ నెక్స్ట్, సెల్ఫ్ లాస్ట్ నినాదమే బీజేపీ నీ తిరుగులేని శక్తిగా మార్చిందన్నారు. ఇద్దరు ఎంపీలతో ప్రారంభమైన బిజెపి ప్రస్థానం నేడు దేశాన్ని ఏలే స్థితికి వచ్చి, వరుసగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడుసార్లు అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రజలు బిజెపి పట్ల దేశ ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని విశ్వాసాన్ని వమ్ము చేయకుండా ముందు కొనసాగుతుందన్నారు. బిజెపి బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న పార్టీ శ్రేణుల శ్రమ కూడా మరువలేనిదన్నారు. ముఖ్యంగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం జాతీయ భద్రతకు , దేశ అభివృద్ధి కోసం పెద్ద పీట వేసి ముందు కొనసాగుతుందన్నారు. ప్రధానంగా దేశ సమస్యలను గుర్తించడం భవిష్యత్ లో వాటి తీవ్రతను తగ్గించే ప్రయత్నాలు చేస్తుందన్నారు. ప్రపంచంలోని అనేక దేశాలు పరస్పర యుద్ధాలతో విచ్ఛిన్నమవుతున్నాయని, భారతదేశం మాత్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తూ విశ్వ గురువు దిశలో ముందుకు దూసుకుపోతుందన్నారు. మేకిన్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భరభారత్ బలోపేతమే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రధానంగామోడీ 2014లో వచ్చాక దేశంలో ప్రతీ రంగంలోనూ శాశ్వత పరిష్కారం కోసం ప్రణాళికా బద్ధంగా ముందుకు కొనసాగుతున్నారని తెలిపారు. దేశానికి , రాష్ట్రాలకుబిజెపి ప్రభుత్వాలే శ్రీరామరక్ష అని ఆయన ఈ సందర్భంగా అన్నారు.

# విద్యారంగ అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు

## జిల్లా కలెక్టర్ కె.హరిత



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 05 (నేటి మనదేశమ్ ప్రతినిధి)** :::విద్యారంగా అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. ఆదివారం జిల్లాలోని కాగజ్ నగర్ మండల కేంద్రంలో కేంద్రీయ విద్యాలయం స్థాపన కోసం ప్రతిపాదించిన స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యా రంగ అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, అన్ని ప్రభుత్వ పాఠశాలలోనూ అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తుందని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలో కేంద్రీయ విద్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించడం జరిగిందని, ఇందులో భాగంగా స్థలాన్ని పరిశీలించడం జరిగిందని, విద్యాలయం ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమాజ సవరణ కార్యక్రమంలో భాగంగా పోలింగ్ కేంద్రం నం.62 ను సందర్శించి బూత్ స్థాయి అధికారితో పనుల నిర్వహణపై సమీక్షించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం పకడ్బందీగా చేపట్టాలని, నూతన ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల కొరకు ఫారం 6, 7, 8 ల ద్వారా అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్పష్టమైన ఓటరు జాబితా తయారీలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల తరపున నియమించబడిన బూత్ స్థాయి ఏజెంట్ల సహకారం తీసుకోవాలని తెలిపారు. అనంతరం రహదారులు భవనాల శాఖ అతిథి గృహాన్ని సందర్శించి ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు కొరకు ప్రతిపాదించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ ఎస్ ఐ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రి వార్డులు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది ఆసుపత్రిలో లేకపోవడంతో తగు చర్యల నిమిత్తం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ మండల తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

### క్యాతనపల్లి మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన సిపిఐ వైస్ ఛైర్పర్సన్ మిట్టపెల్లి సరిత. ఎన్నికైన కౌన్సిలర్లను ఘనంగా సన్మానించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్




**మందమర్రి ఏప్రిల్ 3 నేటి మన దేశమ్ ప్రతినిధి )**ప్రజల విశ్వాసంతో విజయం సాధించిన ప్రజా ప్రతినిధులు ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ అభివృద్ధి, పారదర్శక పరిపాలన, పేదల సంక్షేమం, మౌలిక వసతుల మెరుగుదల కోసం కృషి చేయాలని సూచించారు. సిపిఐ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడే పార్టీగా ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.ఈ సన్మాన కార్యక్రమంలో సిపిఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్. సిపిఐ.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల దాసు ఇప్ప కాయల లింగయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు జిల్లా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**జూబ్లీహిల్స్ ఏప్రిల్ 05 (నేటి మనదేశమ్ ప్రతినిధి)** దళిత జాతిలో పుట్టిన ఆణిముత్యం బాబు జగ్జీవన్ రామ్ అని జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం రహమత్ నగర్ కూడలిలో బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాలకు జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి, వెంగళరావు నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ దేదీప్య విజయ్ తో కలసి హాజరయ్యారు. జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం అయన మాట్లాడుతూ.. దళిత జాతిలో పుట్టిన ఆణిముత్యం బాబు జగ్జీవన్ రామ్ అని ఆయన ఆశయాలను క్షేత్రస్థాయిలోకి తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. బాబు జగ్జీవన్ రామ్ కులమతాలకు పరిమితం కాకుండా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం తన జీవితాన్ని అంకితం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్ కుమార్ మాదిగ, లియాఖత్ అలీ, శ్యామ్ రావు, బస్వారాజ్, రాకేష్ క్రిస్టఫర్, రమేష్ ముదిరాజ్, దుర్గ దేవి, కమల, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

### డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు అనన్యసామాన్యమైనవి : సిఎన్ రెడ్డి



**జూబ్లీహిల్స్ ఏప్రిల్ 05 (నేటి మనదేశమ్ ప్రతినిధి)** మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు అనన్యసామాన్యమైనవి అని రహమత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం జగ్గీవాన్ రామ్ 119 వ జయంతి సందర్భంగా ఎస్పిఆర్ రెండు బొమ్మల కూడలి లో బాబు జగ్గీవాన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించు కున్నారు. ఈ సందర్భంగా సిఎన్ రెడ్డి మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్ రామ్ దేశ నిర్మాణంలో చేసిన సేవలు విశిష్టమైనవని, సామాజిక సమానత్వానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్మించి బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి తీవ్రమైన కృషి చేశారని ఆయన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బస్తి నాయకులూ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### (బుద్ధ పౌర్ణిమ) రాష్ట్ర ప్రభుత్వము సెలవు ఇచ్చి అధికారికంగా నిర్వహించాలి.

**అదిలాబాద్ ఏప్రిల్ 05 (నేటి మన దేశమ్ ప్రతినిధి.** ఆదివారం



రోజున కలెక్టరేట్ క్యాంపు కార్యాలయంలో జిల్లా రాజర్షి షా ను భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మెమోరండం ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నాజాడే ప్రజ్ఞా కుమార్,జిల్లా అధ్యక్షులు విట్టల్ బుక్టే మాట్లాడుతూ వచ్చే నెల మే 1వ తేదీన ప్రపంచానికే శాంతి సందేశాశీ ఇచ్చినటువంటి తాతగత్ గౌతమ బుద్ధుని యుక్క 2570వ బుద్ధ జయంతి (వైశాక్ పూర్ణిమ) రోజున తెలంగాణ ప్రభుత్వము జనరల్ పబ్లిక్ సెలవు దినముగా అలాగే ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు.భారతదేశము లోని 15 రాష్ట్రాలలో బుద్ధ జయంతి బుద్ధ పూర్ణిమ రోజు సెలవు ఉన్నందున మన తెలంగాణ రాష్ట్రం కూడా సెలవు ఇచ్చి అధికారికంగా బౌద్ధ పూర్ణిమను ఘనంగా నిర్వహించు కోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దయానంద్ పొటఫోడే, మాజీ జిల్లా అధ్యక్షులు దయానంద్ కంబ్లె తో పాటు రాహుల్ జండాడే తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మైనంపల్లి హనుమంతరావు



**మల్కాజిగిరి, ఏప్రిల్ 5 నేటి మన దేశమ్ (ప్రతినిధి )**గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని యాదవ్ నగర్ వినాయక దేవాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులతో కలిసి స్వామివారిని దర్శించుకున్న ఆయన ప్రాంత ప్రజల శ్రేయస్సు, సుభిక్షం కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక ఉత్సవాలు సమాజంలో భక్తి, ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రజలు సంప్రదాయాలను కాపాడుతూ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్, లక్ష్మీకాంత్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, బీకే శ్రీనివాస్, గుండా నిరంజన్, జీఎన్వీ సతీష్ కుమార్, ఎస్.ఆర్. ప్రసాద్, వైనాల ప్రవీణ్, రామచందర్, రాందాస్ సంతోష్ ముదిరాజ్, శ్రీరామ్ యాదవ్, పీవీ సత్యనారాయణ, పరమేశ్, ఇస్త్రారీ, శంకర్, బాల్‌రాజ్ యాదవ్, ఆశా, పిట్టల నాగరాజు, శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా బ్రహ్మయ్య నియామకం



**మల్కాజిగిరి, ఏప్రిల్ 5 నేటి మన దేశమ్ (ప్రతినిధి )**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్‌కు చెందిన బ్రహ్మయ్యను నియమించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వై. ప్రేమ్ కుమార్, లక్ష్మీకాంత్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బి.కే. శ్రీనివాస్, గుండా నిరంజన్, సతీష్ కుమార్, ఎస్.ఆర్. ప్రసాద్, సత్యనారాయణ, వైనాల ప్రవీణ్, రామచందర్, రాందాస్, సంతోష్ ముదిరాజ్, శ్రీరామ్ యాదవ్, పి.వి. సత్యనారాయణ, పరమేశ్, ఇస్త్రారీ, శంకర్, బాల్‌రాజ్ యాదవ్, ఆశా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈస్టర్ వేడుకలు..



**నిర్మల్, ఏప్రిల్ 05 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఈస్టర్ పండుగను పురస్కరించుకుని ఆదివారం తెల్లవారు జాము నుండి ఈస్టర్ వేడుకలు నిర్మల్ పట్టణంలోని గొల్లపేట్ కాలనీలో ది లివింగ్ క్రైస్ట్ చర్చ్ (ఫౌండర్ మామిడి బెన్నిపాల్ )లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వాసులు పాటలు మరియు ప్రార్థనలతో దేవున్ని ఆరాధించారు. సంఘ పెద్దలు ఆనంద్, ప్రసాద్, దినకర్ మరియు విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**నివాళులర్పించిన మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు**



**కోదాడ ఏప్రిల్ 5 నేటి మన దేశమ్ ప్రతినిధి )**అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ అనీ స్వాతంత్ర్య సమరయోధుడు ,సంఘసంస్కర్త జగ్జీవన్ రామ్ ఆశయాలు సాధించాలి అనీ మున్సిపల్ చైర్ పర్సన్, ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు అన్నారు. జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూస్వాతంత్ర్య సమరయోధుడు సంఘసంస్కర్త జగ్జీవన్ రామ్ జయంతి నిర్వహించి మాట్లాడారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా భారత దేశ ఉప ప్రధానిగా జగ్జీవన్ రామ్ చేసిన సేవలను స్మరించారు. జగ్జీవన్ రామ్ ఆశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట 34 వ వార్డు కౌన్సిలర్ గంధం బాలేంద్ర పాండు తది తరులు ఉన్నారు.

## న్యూ బస్ స్టాండ్‌లో హత్య చేసి పరారీలో ఉన్న నిందితుడి అరెస్ట్ మరియు రిమాండ్ కు తరలింపు

**సెల్ ఫోన్, నగదు కోసం దాడి - నిందితుడి నుండి ఫోన్ స్వాధీనం**

**కేసును ఛేదించిన కామారెడ్డి పోలీస్ అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ**

**వివరాలు వెల్లడించిన కామారెడ్డి ఏఎస్పి బి చైతన్య రెడ్డి ఐపిఎస్**




**కామారెడ్డి,ఏప్రిల్ 05.(నేటి మనదేశమ్ ప్రతినిధి)**కామారెడ్డి పట్టణంలోని న్యూ బస్ స్టాండ్‌లో గత ఫిబ్రవరిలో సంచలనం సృష్టించిన హత్య కేసును పోలీసులు ఛేదించారు. కేవలం మొబైల్ ఫోన్, నగదు కోసం తోటి కూలీని అత్యంత కిరాతకంగా హతమార్చిన నిందితుడిని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు కామారెడ్డి ఏఎస్పి బి. చైతన్య రెడ్డి వివరాలను వెల్లడించారు. గత ఫిబ్రవరి 12వ తేదీ రాత్రి సుమారు 8:55 గంటల సమయంలో, కామారెడ్డి బస్ స్టాండ్ ఎంక్వయిరీ కౌంటర్ వద్ద ఇద్దరు వ్యక్తుల మధ్య మొబైల్ ఫోన్ విషయమై ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో నిందితుడు బాధితుడైన శ్రీనివాస్ (కూలీ) పై ముఖం మరియు ఛాతిపై విచక్షణారహితంగా దాడి చేసి, కిందపడేసి చంపాడు. అనంతరం బాధితుడి వద్ద ఉన్న మొబైల్ ఫోన్ మరియు రూ. 300 నగదును దోచుకుని అక్కడి నుండి పరారయ్యాడు. ఇట్టి విషయం పై బస్ స్టాండ్ కంట్రోలర్ షెర్ల సత్య గౌడ్ ఫిర్యాదు మేరకు కామారెడ్డి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించడం జరిగినది

**ఘటన వివరాల్లోకి వెళ్తే:**గత ఫిబ్రవరి 12వ తేదీ రాత్రి సుమారు 8:55 గంటల సమయంలో, బస్టాండ్ ఎంక్వయిరీ కౌంటర్ వద్ద నిందితుడు ఆకాష్ నాగురావ్ కోవె, మరో కూలీ అయిన శ్రీనివాస్‌తో మొబైల్ ఫోన్ విషయమై గొడవకు దిగాడు. ఈ క్రమంలో నిందితుడు శ్రీనివాస్‌పై ముఖం మరియు ఛాతిపై తీవ్రంగా దాడి చేయడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం బాధితుడి వద్ద ఉన్న ఒప్పో మొబైల్ ఫోన్ మరియు రూ. 300 నగదును దోచుకుని నిందితుడు పరారయ్యాడు. బస్టాండ్ కంట్రోలర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, దర్యాప్తులో భాగంగా నిందితుడు మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాల్లో తల దాచుకున్నట్లు గుర్తించారు. ఈరోజు కామారెడ్డి రైల్వే స్టేషన్ పరిసరాల్లో అనుమానాస్పదంగా తిరుగుతుండగా పోలీసులు నిందితుడిని పట్టుకుని విచారించగా, అతను తన నేరాన్ని అంగీకరించాడు. నిందితుడి వద్ద నుండి చోరీకి గురైన మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని, అతడిని రిమాండ్‌కు తరలించారు. నిండుతుని వివరాలు:ఆకాష్ నాగురావ్ కోవె తండ్రి నాగురావ్ కోవె, వయస్సు: 28 సం , ఊరు పంగిడి గ్రామం, అర్ని తలోక్ యవత్మాల్ జిల్లా మహారాష్ట్ర రాష్ట్రం. రికవరీ సొత్తు: నిందితుడి వద్ద నుండి మరణించిన వ్యక్తికి సంబదించిన ఒక కంపెనీ సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొనైనది. ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించిన కామారెడ్డి పట్టణ ఇన్స్పెక్టర్ బి. నరహరి, ఏఎస్ఐ రంగా రావు, కానిస్టేబుళ్లు కమలాకర్, రాజు, సంపత్ లను జిల్లా ఎస్పీ మరియు ఏఎస్పి ప్రత్యేకంగా అభినందించారు. అలాగే, నిందితుడి ఆచూకీకి సంబంధించిన సమాచారం అందించిన షేక్ సద్దాంను ఎస్పీ అభినందించి ప్రశంసించారు.

## బాబు జగ్జీవన్ రామ్ సేవలు అభినందనీయం...

**జిల్లా కలెక్టర్ కె .హరిత**





**ఆసిఫాబాద్, ఏప్రిల్ 05 (నేటి మనదేశమ్ ప్రతినిధి)** :::కుమ్రం భీం ఆసిఫాబాద్( విజయక్రాంతి):- బాబు జగ్జీవన్ రామ్ సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదివారం ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాలకు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో లోకేశ్వరరావు లతో కలసి హాజరయ్యారు. జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ కులమతాలకు పరిమితం కాకుండా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం తన జీవితాన్ని అంకితం చేశారని గుర్తు చేశారు. తప్పు చేసిన వారి తప్పులను గుర్తించేలా కృషిచేసి వారిని మార్చిన మహా వ్యక్తి అని కొనియాడారు. ఆయన పదవులను సమర్థవంతంగా నిర్వర్తించిన గొప్ప నాయకుడని గుర్తు చేశారు. వారి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ నడవాలని సూచించారు. సామాన్య ప్రజల కంటే అధికారంలో పదవులు, అధికారులు ఎక్కువగా సేవలు అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దళిత జాతిలో పుట్టిన ఆణిముత్యం బాబు జగ్జీవన్ రామ్ అని ఆయన ఆశయాలను క్షేత్రస్థాయిలోకి తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. మహనీయుల సేవలను గుర్తించడంతో పాటు మనలోనూ మార్పు రావాల్సి ఉందన్నారు. వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని సూచించారు. భావితరాలకు మానీయుడు అందించిన సేవలను తెలిసేలా చేయడం ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు. బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలంటే విద్యతోనే సాధ్యమవుతుందని గుర్తు చేశారు. జిల్లా కేంద్రంలో అన్ని కుల సంఘాలకు స్థలం కేటాయించాలని అధికారులను కోరారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 1908లో జన్మించిన బాబు జగ్జీవన్ రామ్ తండ్రి బ్రిటిష్ సైన్యంలో పనిచేస్తున్న ఆయన వివక్ష గురై రాజీనామా చేశారని ఇది గుర్తించిన 14 ఏళ్ల బాబు జగ్జీవన్ రామ్ అసమాన తలపై పోరాటం చేసిన వ్యక్తిని అని కొనియాడారు. ఓటమి ఎరుగని నాయకుడిగా 32 సంవత్సరాలు వివిధ శాఖలలో కేంద్రమంత్రిగా వ్యవహరించారని గుర్తు చేశారు. విద్య అనేది అన్ని రకాల అభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి అశోక్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల్లా మంగ, మున్సిపల్ చైర్మన్ ఆకాష్, వైస్ చైర్మన్ అహ్మద్, కౌన్సిలర్లు బాలకృష్ణ, సాలాం ,లక్ష్మి, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు రేగుంట కేశవరావు, రాష్ట్ర నాయకుడు పొన్నాల నారాయణ, గిరిజన సంఘం జాతీయ నాయకుడు అర్జు మాస్టర్, పర్ధాన్ సంఘం జిల్లా అధ్యక్షుడు కుర్సింగా ప్రేమ్ కుమార్, మాలి సంఘం రాష్ట్ర నాయకుడు శంకర్, అఖిల గాండ్ల తేలికుల సంఘం జిల్లా అధ్యక్షుడు సందీప్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మారుతి తదితరులు పాల్గొన్నారు.

## టెండర్ పేరుతో కార్మికుల కుటుంబాలను రోడ్డుపాలు చేస్తామంటే సహించేది లేదు.



**మంద మర్రి ఏప్రిల్ 3 నేటి మన దేశమ్ (ప్రతినిధి )**కొత్త టెండర్ పిలిచి, కార్మికులకు డ్యూటీలను కల్పించాలని ఆందోళన పోరాటాలకు. ఎస్సీకేఎస్. సిఐటియు. పిలుపుదూలం శ్రీనివాస్‌సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు.మందమర్రి డివిజన్ పరిధిలో పనిచేస్తున్న ఎస్ ౘ పీసీ ప్రైవేటు సెక్యూరిటీ గార్డులకు సంబంధించిన టెండర్ గడువు ముగిసి నెల రోజులు గడిచిపోతున్న, నేటికీ కొత్త టెండర్ పిలవకపోవడంతో దాని పైనే ఆధారపడిన దాదాపు 220 కుటుంబాలు ఒక్కసారిగా రోడ్డున పడ్డాయి. దీనిపై అధికారులను పలుమార్లు కలిసిన రేపు, మాపు అంటూ కాలయాపన చేస్తూ కార్మికులను ఆశ పెట్టడమే తప్ప, కార్మికులకు న్యాయం చేసే పద్ధతిలో అధికారులు వ్యవహరించడం లేదు. ఇంత పెద్ద మొత్తంలో ఉపాధి పొందే కార్మికుల విషయంలో నిర్లక్ష్యమే ప్రధాన కారణమా? లేకుంటే వారిని తొలగించేందుకే ఈ జాప్యం చేస్తున్నారా అనేది కార్మికుల్లో భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి. గత నెల రోజులుగా ఉపాధి లేక కార్మికులు ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఏరియా జిఎం దీనిపై స్పందించి, కొత్త టెండర్ పిలిచి, కార్మికులందరినీ వెంటనే వీధిలోకి తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియుగా కోరుకుంటున్నాం. కొత్త టెండర్ పిలిచి, కార్మికులందరిని వీధిలోకి తీసుకోవాలని ఆరవ తేదీ సోమవారం నుండి నిరసన, ఆందోళనలకు సైతం పిలుపునివ్వడం జరిగింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించకుంటే రాబోయే రోజుల్లో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసుల ఆధ్వర్యంలో నాకాబందీ.

**జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా నాకాబందీ కార్యక్రమం ద్వారా ప్రత్యేక తనిఖీలు: - ఎస్పీ రోహిత్ రాజు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 05,( నేటి మనదేశమ్ ),** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏకకాలంలో నాకాబంది కార్యక్రమాన్ని పోలీసులు చేపట్టారు. శనివారం రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు ఈ నాకాబందీ కార్యక్రమం ద్వారా ప్రత్యేక తనిఖీలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అసాంఘిక కార్యకలాపాల కు తావు లేకుండా ప్రతిష్టమైన ప్రణాళికతో వాహన తనిఖీలు,డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు, పాత నేరస్తులను కనుగొనడానికి ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా తనిఖీలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు. గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టడం,రోడ్డు ప్రమాదాలను నివారించడంలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను చేపట్టడం,పాత నేరస్తులను కనిపెట్టే విధంగా ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా ప్రతి ఒక్కరి వేలిముద్రలను తనిఖీలు చేయడం జరిగిందని అన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కోరారు.

## కెరమెరిలో ఉచిత మెగా వైద్య శిబిరం...

**ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి: ఎస్పీ నితికా పంత్**

**పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారు**



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 05 (నేటి మనదేశమ్ ప్రతినిధి)** :::"పోలీసులు మీకోసం" కార్యక్రమంలో భాగంగా కెరమెరి పోలీసుల ఆధ్వర్యంలో, మెడిలైఫ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, సన్ షైన్ హాస్పిటల్ మంచిర్యాల వారి సహకారంతో కెరమెరి పోలీస్ స్టేషన్ సమీపంలోని స్టార్ గార్డెన్స్‌లో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ నితికా పంత్ ఐపీఎస్ హాజరై మెగా మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ఈ మెడికల్ క్యాంపులో సుమారు 900 మంది ప్రజలు పాల్గొని ఈసీజీ, 2డీ ఇకో, షుగర్ పరీక్షలు, బీపీ చెక్‌అప్, కంటి పరీక్షలు వంటి వివిధ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. జనరల్ మెడిసిన్, పల్మనాలజీ,ఆర్థోపెడిక్, గైనకాలజీ,రేడియోలజీ, జనరల్ సర్జరీ, న్యూరో ఫిజీషియన్, డెంటల్, ఇ.ఎన్.టి వైద్యులు చికిత్సలు నిర్వహించారు. కంటి అద్దాలు అవసరమైన 50 మందికి అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ నితికా పంత్ మాట్లాడుతూ ప్రజలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ముందస్తు పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి నివారించవచ్చని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం కోసం ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. అలాగే ప్రజలకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, ఏ సమస్య వచ్చినా సమీప పోలీస్ స్టేషన్‌ను లేదా డయల్ 100ను సంప్రదించాలని సూచించారు. పోలీసు శాఖ ప్రజల భద్రతతో పాటు వారి ఆరోగ్య సంక్షేమం పట్ల కూడా బాధ్యతతో పనిచేస్తుందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాంకిడి సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, కెరమేరి సబ్ ఇన్స్పెక్టర్ మధుకర్, వాంకిడి సబ్ ఇన్స్పెక్టర్ మహేందర్, వైద్య బృందం, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by K.S. Rangasayi and published from # 5-5-426, M.J. Road, Hyderabad and
Printed at SKYLINE PRESS, # D.No. 5-5-426, M.J. Road, Hyderabad - 500 001 . Ph: 24734846, 9701891645, E-mail: netimanadesam96@gmail.com